# భవిష్యత్ ప్రజాపాలన

మా వార్త రేపటి భవిష్యత్‌కు నిదర్శనం

తెలుగు దినపత్రిక

bhavishyatprajapalana.in / epaper.bhavishyatprajapalana.in

ASN NEWS

ఎడిటర్ : చిట్ల విజయ్‌కుమార్ రెడ్డి తెలంగాణ - రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 24 సోమవారం , ఫిబ్రవరి 23 , 2026 , పేజీలు - 8 + 8 వెల : 1 /-


## ఛాంపియన్ భారత్




మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టి20 టోర్నమెంట్‌లో భారత్ విజేతగా నిలిచింది. ఆదివారం బ్యాంకాక్‌లో జరిగిన ఫైనల్లో ఇండియాఎ టీమ్ 46 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌ఎ టీమ్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 134 పరుగులు సాధించింది. ఒక దశలో 44 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో చిక్కుకున్న టీమండియాను తేజాల్ హసబ్‌నీస్ ఆదుకుంది. బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న తేజాల్ 34 బంతుల్లో 3 ఫోర్లు, రెండు సిక్సర్లతో 51 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచింది. మిగతా వారిలో ఓపెనర్ వృందా దినేశ్ (19), కెప్టెన్ రాధా యాదవ్ (36) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. ప్రత్యర్థి జట్టు బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా ఖాతున్ 4 వికెట్లను పడగొట్టింది. తర్వాత లక్షఛేదనకు దిగిన బంగ్లాదేశ్ టీమ్ 19.1 ఓవర్లలో 88 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్లు అద్భుత బౌలింగ్‌తో స్వల్ప లక్ష్యాన్ని సయితం నిలబెట్టుకుని భారత్‌కు ట్రోఫీ సాధించి పెట్టారు. ప్రేమ రావత్ 4 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి మూడు వికెట్లను తీసింది. సోనియా, తనుజాకు రెండేసి వికెట్లు దక్కాయి. బంగ్లా బ్యాటర్లలో షమీమా సుల్తానా (20), సమ్రీన్ సుల్తానా (18), కెప్టెన్ ఫాతిమా (14), సాదియా అక్తర్ (10) మాత్రమే కాస్త రాణించారు. ఇతర బ్యాటర్లు విఫలం కావడంతో బంగ్లాదేశ్‌కు ఓటమి తప్పలేదు.

# మీరట్ మెట్రో.. దేశంలోనే వేగవంతం




## - నమో భారత్ ఆర్‌ఆర్‌టీఎస్ ప్రారంభించిన ప్రధాని మోదీ

**ఉత్తరప్రదేశ్, ఫిబ్రవరి 22:** దేశంలోనే తొలిసారిగా రూపొందిన నమో భారత్ రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్‌ఆర్‌టీఎస్)ను ప్రధాని మోదీ ఆదివారం ప్రారంభించారు. ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ఇది అందుబాటులోకి వచ్చింది. ఈ కారిడార్ మొత్తం పొడవు 82 కిలోమీటర్లు. అంటే 82 కి.మీ. దూరాన్ని 45 నిమిషాల్లో చేరుకోవచ్చు. ఇది దేశ రాజధాని ఢిల్లీని, సమీపంలోని ఇతర ప్రధాన నగరాలను కలుపుతుంది. ఈ రైలు మార్గం ద్వారా ఘజియాబాద్, సహిబాబాద్, మోదీనగర్, మీరట్‌ను అత్యంత వేగంగా చేరుకోవచ్చు.దీని ద్వారా ఆయా మార్గాల్లో కాలుష్య రహిత, ట్రాఫిక్ రహిత రవాణా సౌకర్యం కలగనుంది. ఢిల్లీ–మీరట్‌లోని ఈ రైలు మార్గం నిర్మాణానికి రూ.30,274 కోట్లు ఖర్చైంది. ఇది దేశంలోని తొలి ఆర్‌ఆర్‌టీఎస్ మార్గం. ఈ రైలు మార్గంలో 180 కిలోమీటర్ల వేగంతో రైలు మిగతా2లో...

## చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి



**ములుగు , ఫిబ్రవరి 22:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబుకు తాము సహరిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చౌకబారు విమర్శలు చేయొద్దని హితవు పలికారు. అక్కడ సెటిల్ అయిన వారికి తామెందుకు సహకరిస్తామని ప్రశ్నించారు. ఇవాళ(ఆదివారం) ములుగు జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. తుపాకులగూడెం దేవాదుల ప్రాజెక్టుని సందర్శించారు. దేవాదుల పనుల పురోగతిపై అధికారులతో సీఎం రేవంత్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. పక్క రాష్ట్రాల వారితో చర్చించి తెలంగాణ నీటి హక్కులు కాపాడుకుంటామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నేతలు విలువైన సూచనలిస్తే స్వీకరిస్తామని చెప్పుకొచ్చారు. మిగతా2లో...



## మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ సరెండర్

**హైదరాబాద్ ఫిబ్రవరి 22:** మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్ జీ లొంగిపోయారు. ఆదివారం తెలంగాణ ఎస్ ఐ బీ ముందు దేవ్ జీ తో పాటు 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు. అదే విధంగా కేంద్ర కమిటీ సభ్యుడు మిగతా2లో...

## రేవంత్ రెడ్డి తెలంగాణను ఎఐసిసికి ఎటిఎంలా మార్చారు: కెటిఆర్




**హైదరాబాద్: ఫిబ్రవరి 22:** సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను ఎఐసిసికి ఎటిఎంలా మార్చారని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపించారు. గత రెండేళ్లుగా తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీకి ఎటిఎంలా మారిందని తాము గతంలో అనేకమార్లు హెచ్చరించిన విషయాన్ని నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే స్వయంగా నిస్సిగ్గుగా ఒప్పుకున్నారని ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్ర సంపదను కాంగ్రెస్ అధిష్టానానికి ధారపోస్తూ, తెలంగా ణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ వీధుల్లో తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. రైతన్నలకు, మహిళలకు, యువతకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇచ్చిన 420 హామీల అమలు విషయానికి వస్తే ప్రభుత్వం వద్ద రూపాయి నిధులు లేవని సాకులు చెబుతు న్నారని విమర్శించారు. అభివృద్ధికి నిధులు లేవంటున్న సర్కారు, కేవలం రెండేళ్ల కాలంలోనే మూడు లక్షల కోట్ల రూపాయల భారీ అప్పులు తెచ్చిందని అన్నారు.

## తపాలాశాఖ సేవలను మరువలేం: సీఎం చంద్రబాబు

**- టెక్నాలజీ ఎంత వచ్చినా.. ఏఐ వినియోగం పెరిగినా.. గ్రామీణ డాక్ సేవల ప్రయోజనాలు అత్యంత కీలకం**



**గుంటూరు, ఫిబ్రవరి 22:** గ్రామీణ డాక్ సేవక్‌కు 150 సంవత్సరాల చరిత్ర ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానిం చారు. టెక్నాలజీ ఎంత వచ్చినా.. ఏఐ వినియోగం పెరిగినా.. గ్రామీణ డాక్ సేవల ప్రయోజనాలు అత్యంత కీలకమని తెలిపారు. ఒకప్పుడు తపాలాశాఖ ద్వారానే ఆర్థిక లావాదేవీలు, దరఖాస్తులు తదితర కార్యకలాపాలు జరిగేవని పేర్కొన్నారు. ఇవాళ(ఆదివారం) సత్యసాయి ఆధ్యాత్మిక సిటీలో 'గ్రామీణ డాక్ సేవక్' సమ్మేళనం జరిగింది. మిగతా2లో...

## ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతున్న అమెరికా..

**- మిడిల్ ఈస్ట్ వైపు యుద్ధ విమానాలు..**



**అమెరికా, ఫిబ్రవరి 22:** అమెరికా, ఇరాన్‌ల మధ్య గత కొంత కాలం నుంచి యుద్ధ వాతావరణం నెలకొన్న సంగతి తెలిసిందే. ఇరాన్‌పై అమెరికా యుద్ధం చేయబోతోందన్న ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. రెండు దేశాల మధ్య గొడవలకు చెక్ పెట్టడానికి న్యూక్లియర్ డీల్‌ను తెరపైకి తెచ్చినా లాభం లేకుండా పోయింది. రెండు దేశాల మధ్య అణు ఒప్పందం కోసం జరిగిన చర్చలు విఫలమైనట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఇరాన్‌పై యుద్ధం చేయడానికి అమెరికా సన్నాహాలు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. మిడిల్ ఈస్ట్ ప్రాంతంలో అమెరికా యుద్ధానికి అన్ని రకాలుగా సిద్ధం అవుతున్నట్లు మిగతా2లో...

## జమ్మూ-కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్...

**- ఇద్దరు ఉగ్రవాదులు హతం**



**హైదరాబాద్ ఫిబ్రవరి 22:** జమ్మూ-కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. తీవ్రవాదుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. జమ్మూ-కాశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లా ప్రాంతంలో ఇద్దరు ఉగ్రవాదులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ నుంచి సమాచారం అందింది. దీంతో 'ఆపరేషన్ ట్రాష్-ఐ' పేరుతో భారత భద్రతా బలగాలు వేట మొదలుపెట్టాయి.దీనిలో భాగంగా ఇక్కడి చాత్రూ ప్రాంతంలో దాక్కున్న ఉగ్రవాదుల కోసం జమ్మూ-కాశ్మీర్ పోలీసులు, సీఆర్పీ ఎఫ్, ఐబీ దళాలు కలిసి సంయుక్తంగా మిగతా2లో...



## కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్సే: బండి

**హైదరాబాద్ ఫిబ్రవరి 22:** తెలంగాణలో రౌడీ రాజ్యం నడుస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ప్రశ్నిస్తే కాంగ్రెస్ నేతలు దాడులు చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ లో ఎమర్జెన్సీ రోజులు ప్రారంభమయ్యాయని, ఎమ్ఐఎమ్, కాంగ్రెస్ కలిసి అరచకాలు సృష్టిస్తున్నాయని విమర్శించారు. ఎమ్ఎల్ ఎ వెంకటరమణా రెడ్డి ఇంటిపై దాడి చేయడం అమానుషం అని.. ఆత్మ రక్షణకు అడ్డుకుంటే దాడి చేశారని చెప్పడం సిగ్గుచేటు అని బండి సంజయ్ మండిపడ్డారు. ఎమ్ఐఎమ్ ను కాపాడడానికి కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, కామారెడ్డిలో అగ్నికి ఆజ్యం పోసింది కాంగ్రెస్సే అని ధ్వజమెత్తారు.

## నేడు వడగండ్ల వానలు వాతావరణ శాఖ



**హైదరాబాద్ ఫిబ్రవరి 22:** బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం అల్పపీడనంగా బలపడి పశ్చిమ వాయవ్య దిశగా కదులుతూ దక్షిణ రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ అల్పపీడన ప్రభావంతో ఆదివారం మ ధ్యాహ్నం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో భారీ వర్షం కురిసింది. వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు వర్షం పడింది.సోమవారం హనుమకొండ, వరంగల్, జనగామ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, పెద్దపల్లి, కరీంనగర్, రాజన్నసిరిసిల్ల జిల్లాలో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నది. హైదరాబాద్‌లో మిగతా2లో...

# చంద్రబాబుకు మేమెందుకు సహకరిస్తాం: సీఎం రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఓటేయకపోవడం ప్రజలదే తప్పు అన్నట్లుగా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. గోదావరి నది జలాలపై అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో చర్చిద్దామన్నారు. ప్రాజెక్టులు పూర్తి చేద్దామంటే నిధుల కొరత వచ్చిందని ప్రస్తావించారు. రాబోయే రెండేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు. కాళేశ్వరం మహా అద్భుతం అన్నారు. త్వరలోనే అన్ని నిధులనూ విడుదల చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దేవాదుల ప్రాజెక్టు 2001లో రూ.6వేల అంచనాతో మొదలై.. రూ.18,500 కోట్లకు అంచనాలు పెరిగాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం మహా అద్భుతం అన్నారని.. తాము వచ్చినప్పటి నుంచి ఒక్క చుక్క ఎత్తిపోయలేదని చెప్పుకొచ్చారు. అయినా దేశంలోనే అత్యధిక వరి ఉత్పత్తి జరిగిందని అన్నారు. ప్రాజెక్టులు, నీళ్లపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని తెలిపారు. బీఆర్ఎస్ నేతలంతా జ్ఞానవంతులమని తాము చెప్పడం లేదని.. మీరు సూచనలు చేస్తే తీసుకుంటామని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును వదిలేయకుండా ఉపయోగంలోకి తెస్తామని స్పష్టం చేశారు. ఒక్క కాళేశ్వరం పైనే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ప్రాజెక్టులను గాలికొదిలేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికే తమపై ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు. **కృష్ణా జలాలపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం..** గోదావరి జలాల వివాదం రాజకీయరంగు పులుముకుందని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కృష్ణా జలాల తరలింపు అంశంపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పడినప్పుడు నీళు ,, నిధులు బాగానే ఉన్నాయని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే.. వివాదాలే ఉండేవి కావని చెప్పుకొచ్చారు. 960 టీఎంసీలకు సరిపడా ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే సమస్యే ఉండేది కాదని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తిచేసి తెలంగాణను సస్యశ్యామలం చేస్తామని స్పష్టం చేశారు. రూ.6 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన దేవాదుల.. ఇవాళ రూ.18 వేల కోట్ల వ్యయానికి చేరిందన్నారు. ప్రాజెక్టుల కోసం భూసేకరణకు నిధుల కొరత ఉందన్నారు. భూ సేకరణ కోసం నిధులు వెతుక్కునే పరిస్థితి వచ్చిందని తెలిపారు. రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసేలా కృషి చేస్తామని అన్నారు. భూసేకరణ కోసం రూ.600 కోట్లు మంజూరు చేస్తాం.. జూన్ 2వ తేదీ లోపల భూసేకరణ కోసం రూ.600 కోట్లు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బడ్జెట్‌లో పై అన్ని అంచనాలనూ ప్రభుత్వం ముందు ఉంచి ఆమోదం తీసుకోవాలని తెలిపారు. మార్చిలో మంత్రివర్గ సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంచనాలకు ఆమోదిస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో ఎమ్మెల్యేలు, అధికారులతో దేవాదులపై కమిటీ హాల్లో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తామని చెప్పుకొచ్చారు. అన్ని ప్రాజెక్టుల భూ సేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తామని వివరించారు. రామప్ప చెరువు నుంచి జంపన్న వాగుకు నీరు అందించే ప్రణాళికపై నివేదిక ఇవ్వాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. పరిహారం గ్రీన్ ఛానల్‌లో నిధులు మంజూరు చేస్తామని.. భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్టుల పనులు ఆగడానికి వీలు లేదని పేర్కొన్నారు.

# తపాలాశాఖ సేవలను మరువలేం: సీఎం చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు జ్యోతిరాదిత్య సింధియా, పెమ్మసాని చంద్రశేఖర్ హాజరయ్యారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో పోస్టల్ సదస్సు జరిగింది. **మాధవరావు సింధియాతో ప్రత్యేక అనుబంధం..** త్తమ గ్రామీణ డాక్ సేవక్‌లకు అతిథులు అవార్డుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు. తమ చిన్నప్పుడు అన్నింటికీ పోస్ట్‌మ్యాన్‌పైనే ఆధారపడే వాళ్లమని చెప్పుకొచ్చారు. తాము చదువుకునేటప్పుడు తపాలాశాఖ అందించిన సేవలు మరిచిపోలేమని అన్నారు. దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహార్ వాజ్‌పేయి హయాంలో గ్వాలియర్ రాజమాతతో కలిసి పనిచేశామని ప్రస్తావించారు. మాధవరావు సింధియాతో తనకు ప్రత్యేక అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. టెక్నాలజీని ప్రమోట్ చేస్తా.. గాజువాకలో ఒక ప్రాంతానికి సింధియా పేరు ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆనాడు వేసిన పునాది వల్లే హైదరాబాద్ గొప్ప నగరంగా మారిందని ఉద్ఘాటించారు. తానెప్పుడూ టెక్నాలజీని ప్రమోట్ చేస్తానని స్పష్టం చేశారు. దేశంలోనే అత్యధిక తలసరి ఆదాయ రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా మార్చేందుకు ఎంతో కృషి చేశామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. **తపాలా వ్యవస్థపై ఇంకా విశ్వాసం ఉంది: జ్యోతిరాదిత్య** తపాలా వ్యవస్థపై గ్రామ ప్రజలకు ఇంకా విశ్వాసం ఉందని కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య తెలిపారు. గ్రామపెద్ద, డాక్ సేవక్‌ను గ్రామీణులు ఎప్పటికీ మరిచిపోలేరని అన్నారు.

ఎంపీ, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో గ్రామీణ డాక్ సేవక్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. గ్రామీణ డాక్ సేవక్‌లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గ్రామీణ డాక్ సేవక్‌ల సేవలు మరిచిపోలేమని జ్యోతిరాదిత్య పేర్కొన్నారు. ఎంత కష్టపడితే అంత సంపాదించుకునే అవకాశం జీడీఎస్‌లో ఉందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. మార్పును అందిపుచ్చుకోలేని ఏ సంస్థ మనుగడ సాధించలేదని చెప్పుకొచ్చారు. పార్సిల్, ఈ కామర్స్ విభాగంలో తపాలాశాఖ పోటీపడాలని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

# క్యాతన్‌పల్లిలో ఆగని పోలీసు ఆగడాలు

- బాల్క సుమన్ ఇంట్లోకి చొరబడిన ఎస్సై, కానిస్టేబుళ్లు
- సిబ్బందితో తాళం తీయించి ఇల్లంతా సోదాలు
- బాల్క కార్యాలయ సిబ్బంది ఫోన్లు లాక్కెళ్లిన వైనం
- ఏ-11 దినేశ్‌ను అరెస్టు చేసి తీసుకెళ్లిన పోలీసులు



**మంచిర్యాల, ఫిబ్రవరి 22:** మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో పోలీసుల ఆగడాలు కొనసాగుతు న్నాయి. బాల్క సుమన్‌ను అరెస్టు చేసినా అధికార పార్టీకి కడుపు మంట చల్లారడంలేదు. జైలులో ఉన్న బాల్క సుమన్‌ను వేధింపులకు గురిచేస్తూనే.. ఆయన అనుచరులు, బీఆర్ఎస్ నాయకులపై కత్తిగట్టి కేసులు నమోదు చేయిస్తున్నది. సుమన్ కేసు విచారణ అధికారి రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్, కానిస్టేబుల్ జంగుతోపాటు మరో ఇద్దరు కానిస్టేబుళ్లు ఆదివారం రాత్రి క్యాతన్‌పల్లిలోని బాల్క సుమన్ ఇంటికి వచ్చారు. సుమన్ కార్యాలయ సిబ్బందితో ఇంటి తాళాలు ఓపెన్ చేయించారు. ఇల్లంతా తిరుగుతూ బాత్‌రూమ్‌లు, కప్‌బోర్డులు కూడా వదలకుండా తనిఖీచేశారు. ఆ సమయంలో ఇంట్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రేవెల్లి ఓదెలు, సుమన్ కార్యాలయంలో పని చేసే శ్రీను ఫోన్లను లాక్కున్నారు. రాళ్లదాడి కేసులో ఏ-11గా ఉన్న దినేశ్ కేసు నమోదయ్యాక అప్‌స్కాండ్‌లో ఉన్నారు. దినేశ్‌పై నిఘా పెట్టిన పోలీసులు గద్దెరాగడికి వచ్చాడని తెలుసుకొని, బాల్క సుమన్ ఇంటికి వచ్చే దాకా ఎదురుచూశారు. అతను ఇంట్లోకి ప్రవేశించాక అరెస్టు చేశారు. ఎలాగైనా సుమన్‌ను పోలీస్ కస్టడీలోకి తీసుకునేందుకే ఇలా చేశారంటూ బీఆర్ఎస్ నాయకులు మండిపడుతు న్నారు. దీనిపై రామకృష్ణాపూర్ పోలీసులను వివరణ కోరగా.. నిందితులు బాల్క సుమన్ ఇంట్లో దాక్కున్నారని సమాచారం రావడంతో వెళ్లి రైడ్ చేశామని చెప్పారు. కేసులో ఏ-11గా ఉన్న దినేశ్‌ను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. సుమన్ ఇంట్లో ఉన్న సిబ్బంది ఫోన్లు స్టేషన్‌కు తీసుకువచ్చిన మాట వాస్తవమేనని, వాళ్లకు దీనితో సంబంధం లేదని



# సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు

**అమరావతి, ఫిబ్రవరి 22:** సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను ఏపీ ప్రభుత్వం పొడిగించింది. ఆలిండియా సర్వీసెస్ రూల్స్ 1969 లోని రూల్ 3(3) ప్రకారం, ఆయనపై ఉన్న అభియోగాలు తీవ్రమైనవి కావడంతో సర్వీసులో కొనసాగించడం సముచితం కాదని ప్రభుత్వం భావించింది. ఈ నేపథ్యంలోనే ఆయన సస్పెన్షన్‌ను పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణలో ఏది ముందైతే అప్పటి వరకు ఈ సస్పెన్షన్ కొనసాగనుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. సునీల్ కుమార్ ఏపీ కేడర్‌కు చెందిన 1993వ బ్యాచ్ ఐపీఎస్ అధికారి. వైసీపీ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుపై జరిగిన కస్టోడియల్ టార్చర్ ఆరోపణలతో రెండేళ్ల క్రితం గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ క్రైమ్ నంబర్ 187/2024 కేసు దర్యాప్తు దశలో ఉంది. ఈ కేసు ఆయన సర్వీస్ హోదాతో నేరుగా సంబంధం కలిగి ఉన్నందున, ఆయన్ను సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాధారాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# యువత వ్యవసాయరంగంపై ఆసక్తి చూపాలి : తుమ్మల

**హైదరాబాద్, ఫిబ్రవరి 22:** యువత వ్యవసాయరంగంపై ఆసక్తి చూ పాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో మూ డ్రోజుల పాటు నిర్వహించిన రైతుబడి అగ్రిషో ఆ దివారం విజయవంతంగా ముగిసింది. ఈ కా ర్యక్రమానికి ప్రభుత్వ మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. వ్యవసాయరంగంలో వస్తున్న మార్పులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న రైతుబడి యూట్యూబర్ జూలకంటి రాజేందర్‌రెడ్డి కృషి అభినందనీయమని పేర్కొన్నారు. యువతకు వ్యవసాయంపై అవగాహన కల్పించేందుకు మరిన్ని యూట్యూబ్‌లు ముందుకు రావాలని ఆకాక్షించారు. సాగురంగంలో వచ్చిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పరికరాలు, యంత్రాలు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని రాజేందర్‌రెడ్డి తెలిపారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 3 నుంచి 6 వరకు రామోజీ ఫిలిం సిటీ పరిసరాల్లో మరింత విస్తృస్థాయిలో ఈ అగ్రి షోను నిర్వహించనున్నట్టు వెల్లడించారు.




# మీరట్ మెట్రో.. దేశంలోనే వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణిస్తుంది. ఆర్ఆర్‌టీఎస్‌తోపాటు మీరట్ మెట్రో రైలును కూడా ప్రధాని ప్రారంభించారు. ఇది దక్షిణ మీరట్ నుంచి మోదీపురం మధ్య నడుస్తుంది. ఇది కూడా అత్యం వేగవంతమైన రైలు. గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. సౌత్ మీరట్ స్టేషన్ నుంచి మోదీపురం స్టేషన్ వరకు 23 కిలోమీటర్ల దూరాన్ని 30 నిమిషాల్లోపే చేరుకుంటుంది. ఈ రైలు సేవలు నేటి సాయంత్రం ఆరు గంటల నుంచి అందుబాటులోకి వస్తాయి. నమో భారత్, మీరట్ మెట్రో ఒకే స్టేషన్ సంబంధిత సేవల్ని వాడుకుంటాయి. మెట్రోను ప్రారంభించిన అనంతరం ప్రధాని మోదీ.. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మీరట్ సౌత్ స్టేషన్ వరకు మెట్రోలో ప్రయాణించారు. ఢిల్లీ-మీరట్ మెట్రో సేవలు పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ప్రతి 10 నిమిషాలకో ట్రైన్ నడుస్తుంది. ప్రస్తుతం మాత్రం ప్రతి 15 నిమిషాలకు ఒక ట్రైన్ నడుస్తుంది. ఇక.. నమో భారత్, మెట్రో రైలుతోపాటు రూ.12,390 కోట్ల విలువైన ప్రాజెక్టుల్ని ప్రధాని మోదీ ప్రారంభించారు.

# మావోయిస్టు పార్టీ అగ్రనేత దేవ్‌జీ సరెండర్

(మొదటి పేజీ తరువాయి)

మల్లా రాజి రెడ్డి కూడా లొంగిపోవడం గమనార్హం. ఆదివారం జరిగిన లొంగుబుకు సంబంధించిన వివరాలను తెలంగాణ పోలీసులు అధికారిక ప్రకటన చేయనున్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిష్టు అగ్రనేతలను ఎన్ కౌంటర్ పేరుతో అణచివేస్తోంది. అనేక మంది మావోయిష్టు అగ్రనాయకులు ఆపరేషన్ కగార్ లో అమరులైయ్యారు. మరికొంతమంది పోలీసుల ముందు లొంగిపోతున్నారు.

# ఇరాన్‌పై దాడులకు సిద్ధమవుతున్న అమెరికా..

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం. ఈ మేరకు ఫ్లైట్ రాడార్ ఓ వీడియోను విడుదల చేసింది. ఆ వీడియోలో అమెరికా నుంచి ఫైటర్ జెట్స్, రీఫ్యూయలింగ్ ట్యాంకర్స్, ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు మిడిల్ ఈస్ట్‌కు వెళ్లి వస్తున్నాయి. మిడిల్ ఈస్ట్‌లో పెద్ద సంఖ్యలో ఫైటర్ జెట్లు మోహరించబడ్డాయి. జర్మనీలోని స్పాంగ్‌డహ్లేమ్ ఎయిర్ బేస్.. ఇటలీలోని ఏవియానో ఎయిర్‌బేస్.. సౌత్ కరోలినాలోని మెక్ ఎంటైర్ జాయింట్ నేషనల్ గార్డ్ బేస్ నుంచి ఎఫ్-16 ఫైటింగ్ ఫాల్కన్స్ మిడిల్ ఈస్ట్ వైపు వెళ్లాయని ఎయిర్ అండ్ స్పేస్ ఫోర్స్ తెలిపింది. యూకేలోని ఆర్ఏఎఫ్ లేకెన్‌హీత్ నుంచి ఎఫ్ -15 ఈ స్ట్రైకర్ ఈగల్స్.. వర్జీనియాలోని జాయింట్ బేస్ లాంగ్లీ-యుస్టిస్ నుంచి ఎఫ్-22 రాప్టార్స్ కూడా మిడిల్ ఈస్ట్‌కు చేరుకున్నాయని వెల్లడించింది. ఎఫ్-22 రాఫ్టార్స్‌ను గతంలో ఇరాన్ న్యూక్లియర్ సైట్లపై దాడులు చేయడానికి అమెరికా ఉపయోగించింది. గత సంవత్సరం 'మిడ్ నైట్ హ్యామర్' ఆపరేషన్‌లోనూ అమెరికా వీటిని వాడింది. కాగా, ఇరాన్ న్యూక్లియర్ బాంబు తయారీ కోసం యురేనియాన్ని సమకూర్చుకోవడాన్ని వెంటనే ఆపేయాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేశారు. రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నప్పటికీ ఒప్పందం మాత్రం జరగటం లేదు. ఇలాంటి సమయంలో అమెరికా దాడులకు సిద్ధమైంది. ఇరాన్ భద్రతా స్థావరాలను లేదా నాయకులను టార్గెట్ చేసే అవకాశం ఉందని అమెరికా అధికారులు అంటున్నారు. తమపై దాడులు చేస్తే ప్రతి దాడులు చేస్తామని ఇరాన్ హెచ్చరిస్తోంది.

# జమ్మూ-కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్..

(మొదటి పేజీ తరువాయి)


ఆపరేషన్ ప్రారంభించాయి. మంచుతో నిండిన ఈ అటవీ ప్రాంతాన్ని బలగాలు చుట్టుముట్టాయి. పర్వత ప్రాంతంలోని ఒక మట్టి ఇంటిలో దాక్కున్న ఉగ్రవాదుల్ని ఉదయం 11 గంటల సమయంలో గుర్తించారు. ఈ క్రమంలో ఉగ్రవాదులు.. మన బలగాలపై కాల్పులు జరిపారు. దీంతో మన బలగాలు ఎదురు కాల్పులు ప్రారంభించాయి. కొంతసేపటి తర్వాత కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదుల స్థావరం నుంచి రెండు ఏకే-47 తుపాకులు, అలాగే కొంత యుద్ధ సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ప్రాంతంలో ఇంకా సోదాలు కొనసాగుతున్నాయి. ఇక.. చాత్రూ ప్రాంతంలో ఇటీవల ఉగ్రవాదుల కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. గత నెలలో ఆరుకుపైగా ఎన్‌కౌంటర్లు జరిగాయి. లష్కరే తొయిబా దేశంలో దాడులకు కుట్ర పన్నిందన్న సమాచారం నేపథ్యంలో భారత భద్రతా దళాలు మరింత అప్రమత్తమయ్యాయి. ఈ నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేసి, తనిఖీలు నిర్వహిస్తున్నారు.

# నేడు వడగండ్ల వానలు : వాతావరణ శాఖ

(మొదటి పేజీ తరువాయి)

ఆకాశం మేఘావృత్తమై ఉంటుందని, ఉదయం, రాత్రి వే ళలలో పొగ మంచు కురిసే అవకాశం ఉన్నదని తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో గరిష్ఠంగా 35డిగ్రీలు, కనిష్ఠంగా 20 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని పేర్కొన్నది. వచ్చే 24గంటల్లో ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉన్నదని, రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

# మూసీ సుందరీకరణపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క పాలసీ లేదు: హరీష్ రావు



**హైదరాబాద్‌ఫిబ్రవరి 22:** భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటోందని బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ కు రియల్ ఎస్టేట్ వ్యాపారమే తెలుసు అని అన్నారు. మూసీ నది రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు బాధితుల కుటుంబాలతో హరీష్ రావు సమావేశమయ్యారు. ఇళ్లు కోల్పోయిన బాధిత కుటుంబాల సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ హిల్ట్ పాలసీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని విమర్శించారు. హైదరాబాద్ లో ఒక్క ఇళ్లు కట్టినరా? అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మూసీలోకి మురుగు నీరు రాకుండా రూ.3,800 కోట్లతో 38 ఎస్ టిపిలు నిర్మించామని, కాళేశ్వరం ప్రాజెక్టు నుండి గోదావరి నీళ్లను మూసీలో కలిపేందుకు ప్రణాళికలు తయారు చేసామని హరీష్ రావు పేర్కొన్నారు. మీరు దాన్ని కొనసాగించకుండా, మూసీ అభివృద్ధి పేరిట ఇండ్లు కూల్చడం దేనికి? అని ప్రశ్నించారు. నువ్వు కట్టే బాపూ ఘాట్‌ను ఆరాధించే వాళ్ళు ఉండాలి తప్పా.. బాపూ ఘాట్ నిర్మాణం పేరిట బాధితులు ఉండకూడదని సూచించారు.

## తిరుమలలో డాక్టర్ కావ్య కమల్ నృత్యాభిషేకం




**తిరుమల, ఫిబ్రవరి 22:** డాక్టర్ కావ్య కమల్ మన్యపు.. ఆమెకు ఊహ తెలిసినప్పటి నుంచే భరతనాట్యమంటే ఎంతో ఇష్టం. ఇంటర్ పూర్తైన తర్వాత భారత్‌ను వదిలిపెట్టి అమెరికాకు వెళ్లినా.. చిన్నతనంలో నేర్చుకున్న నాట్యాన్ని మాత్రం ఆమె మరువలేదు. ఓవైపు నృత్యం నేర్చుకుంటునే కెరీర్‌పై దృష్టి సారించారు. తన లక్ష్యమైన నాసా స్పేస్ సైంటిస్ట్‌గా బాధ్యతలు చేపట్టారు కావ్య కమల్. మరోవైపు భరతనాట్యంలోనూ డిప్లొమా పూర్తిచేసి అనేక ప్రదర్శనలతో పేరు ప్రఖ్యాతలు పొందారీ హైదరాబాదీ వాసి. మంజుల రామస్వామి, వీఎస్ రామమూర్తి వద్ద ఆమె నృత్యం నేర్చుకున్నారు. 1999లోనే నాటి భారత రాష్ట్రపతి కేఆర్.నారాయణన్ చేతులు మీదుగా 'బాలశ్రీ' పురస్కారాన్ని అందుకున్నారు డాక్టర్ కావ్య కమల్ మన్యపు. అమెరికాలోనూ డాక్టర్ రత్నకుమార్ వద్ద శిక్షణ పొంది తన నాట్యానికి మరింత మెరుగులు దిద్దుకున్నారామె. సుమారు 19 ఏళ్లుగా కీలకమైన ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే తనకెంతో ఇష్టమైన నృత్యాన్నీ ఆమె కొనసాగిస్తున్నారు. కాగా శ్రీవారిపై ఎంతో భక్తి కలిగిన ఆమె డాక్టర్ సృష్టి భూదూరి, సింధు రామచంద్రన్‌తో కలిసి తిరుమలలోని నాద నీరాజనం వేదికపై ప్రదర్శన ఇచ్చి భక్తులను ఆకట్టుకున్నారు కావ్య కమల్. త్రిదేవస్తుతి, బ్రహ్మ కడిగిన పాదం, దశావతారం, రాజీవ నేత్రాయా, విశ్వమా కరణ, నన్ను బ్రోవ, భూపాలం తిల్లాన తదితర కీర్తనలకు వివిధ రకాల నృత్య రీతులతో పాటు అద్భుత హావభావాలతో ప్రేక్షకుల మనసును దోచుకున్నారు డాక్టర్ కావ్య కమల్ మన్యపు.

## శ్రీశైలంలో భక్తులకు తృటిలో తప్పిన ప్రమాదం




**నంద్యాల, ఫిబ్రవరి 22:** శ్రీశైలంలో కొలువుదీరిన శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. స్థానిక వీఐపీ కాటేజీలో ఆదివారం ఉదయం ఏసీలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో భక్తులు భయంతో బయటకు పరుగులు తీశారు. అనంతరం స్థానిక పోలీసులకు భక్తులు సమాచారం అందించారు. పోలీసులతోపాటు అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వీఐపీ కాటేజీ వద్దకు చేరుకుని.. మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే మంటలు చెలరేగాయని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో.. అంతా ఊపిరి పీల్చుకున్నారు. మరోవైపు ఆదివారం కావడంతో భక్తులు భారీగా శ్రీశైలానికి తరలివచ్చారు. స్థానికంగా అన్ని రూమ్‌లు భక్తులతో నిండిపోయాయి. దేవాలయంలోని క్యూ లైన్‌లు అన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. భక్తుల తాకిడితో స్వామి, అమ్మవార్ల దర్శనానికి సమయం పడుతోంది. భక్తుల రద్దీ నేపథ్యంలో శ్రీశైలం ఘాట్ రోడ్ల వద్ద పోలీసులు ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంటు డైరెక్టర్ రాజీనామా



**విశాఖపట్నం:** విశాఖపట్నం స్టీల్ ప్లాంటులో డైరెక్టర్ ఒకరు తన పదవికి రాజీనామా చేసినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఆయన వేరే కేంద్ర ప్రభుత్వ సంస్థ నుంచి ఇక్కడికి వచ్చారు. విధుల్లో భాగంగా పలు వ్యవహారాలను పరిశీలించినప్పుడు నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడి యాజమాన్యం కొన్ని ఏకపక్ష నిర్ణయాలను అమలు చేస్తున్నట్టు గుర్తించారు. ఈ విషయాన్ని సంస్థలో ముఖ్య అధికారి దృష్టికి తీసుకువెళ్లగా, పూర్తిస్థాయి సీఎండీ వచ్చాక అన్ని నిర్ణయాలు తీసుకుంటారని, అంతవరకు యథావిధిగా నడిపించాలని సూచించినట్టు సమాచారం. మరో మూడు నెలల వరకూ కొత్త సీఎండీ వచ్చే అవకాశం లేదని, భవిష్యత్తులో ఉద్యోగ సంఘాలకు అనుకూలంగా కోర్టు ఏ తీర్పు ఇచ్చినా దాని పర్యవసానాలు అనుభవించాల్సి ఉంటుందని ఆలోచించిన ఆ డైరెక్టర్.. తన రాజీనామాను ఉన్నతాధికారులకు పంపినట్టు తెలిసింది. ఆ ఫైల్ విజిలెన్స్ విభాగం విచారణకు కూడా వెళ్లినట్టు ప్లాంటులో ప్రచారం జరుగుతోంది. ఆర్ఐఎన్ఎల్ వెబ్‌సైట్‌లో అందరి డైరెక్టర్ల ఫొటోలు, పేర్లు ఉండగా, ఆ ఒక్క డైరెక్టర్ వివరాలు లేకపోవడం అనుమానాలకు బలం చేకూరుస్తోంది. అయితే ప్లాంటు అధికార వర్గాలు అలాంటిదేమీ లేదని చెబుతున్నాయి.

## సీఐడీ మాజీ చీఫ్ పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్ పొడిగింపు



**అమరావతి:** సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సస్పెన్షన్‌ను ఏపీ ప్రభుత్వం పొడిగించింది. ఆలిండి యా సర్వీసెస్ రూల్స్ 1969 లోని రూల్ 3(3) ప్రకారం, ఆయనపై ఉన్న అభియోగాలు తీవ్రమైనవి కావడంతో సర్వీసులో కొనసాగి ంచడం సముచితం కాదని ప్రభుత్వ ం భావించింది. ఈ నేపథ్యంలోనే ఆయన సస్పెన్షన్‌ను పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. క్రిమినల్ కేసు పూర్తి లేదా పదవీ విరమణలో ఏది ముందైతే అప్పటి వరకు ఈ సస్పెన్షన్ కొనసాగనుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. సునీల్ కుమార్ ఏపీ కేడర్‌కు చెందిన 1993వ బ్యాచ్ ఐపీఎస్ అధికారి. వైసీపీ హయాంలో సీఐడీ చీఫ్‌గా పనిచేశారు. ఆ సమయంలో నరసాపురం ఎంపీ రఘురామ కృష్ణరాజుపై జరిగిన కస్టోడియల్ టార్చర్ ఆరోపణలతో రెండేళ్ల క్రితం గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ క్రైమ్ నంబర్ 187/2024 కేసు దర్యాప్తు దశలో ఉంది. ఈ కేసు ఆయన సర్వీస్ హోదాతో నేరుగా సంబంధం కలిగి ఉన్నందున, ఆయన్ను సర్వీసులోకి తీసుకుంటే సాక్ష్యాధారాలు ప్రభావితమయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో ఆయన్ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

# జగన్‌కు హిందూమతంపై గౌరవం లేదు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 22:** వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగన్‌కు, వైసీపీ నేతలకు హిందూమతం పట్ల, హిందువుల పట్ల ఏమాత్రం గౌరవం లేదని వ్యాఖ్యానించారు. వైసీపీ అధినేత నీచ బుద్ధితో వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. నాడు రాక్షసులు.. దేవాలయాలను, దేవుళ్లను నాశనం చేశారని.. కలియుగంలో జగన్, వైసీపీ నేతలు కూడా అదే తరహాలో ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. 'యుగాల్లో రాక్షసులు.. దేవాలయాలు, దేవుళ్లను నాశనం చేశారు. కలియుగంలో జగన్‌మోహన్ రెడ్డి సహా వైసీపీ నేతలూ అలాగే తయారయ్యారు. జగన్ రెడ్డికి హిందువులన్నా, హిందూమతం అన్నా విశ్వాసం లేదు. ఆయనకు కలియుగ దైవం పట్ల గౌరవం లేదు కాబట్టే భార్యతో వెళ్లలేదు. శ్రీవారి మాడవీధుల్లోనూ చెప్పులేసుకునే తిరిగారు. పరకామణిలో చోరీ జరిగితే చిన్న కేసులా సెటిల్ చేశాడు. హిందూమతంపై గౌరవం లేదని హిందువులను చులకనగా చూడటం దారుణం. ఆయన హయాంలో సుమారు 300 ఆలయాలపై దాడులు జరిగాయి. ఒక్కసారి కూడా వాటిని ఖండించలేదు. లడ్డూ కల్తీ విషయాన్ని కప్పిపుచ్చడానికి జోళ్లు వేసుకుని అపచారాలు చేస్తున్నారు. వేంకటేశ్వర స్వామి డబ్బులు పక్కదారి పట్టించేందుకు యత్నించారు. టీటీడీ వీఐపీ, సేవా టికెట్లను వైసీపీ నేతలు అడ్డగోలుగా అమ్ముకున్నారు. అన్యమత ప్రచారాలు చేశారు. వీటన్నిటికీ బాధ్యత వహిస్తూ.. జగన్ రెడ్డి తప్పు ఒప్పుకోవాలి. శ్రీవారికి, హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలి' అని పల్లా శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుపై, ఓ ఎన్సీపీ నేత చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని పల్లా పేర్కొన్నారు. ఎర్రన్నాయుడు కుటుంబం నైతిక విలువలతో కూడిన కుటుంబమని.. వారేమిటో ప్రజలందరికీ తెలుసని ఆయన చెప్పారు. బాక్సైట్ విషయంలో ప్రజాభిప్రాయానికి అనుగుణంగానే ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యాన్ని, ప్రజల మనోభావాలను అర్థం చేసుకునే వ్యక్తి చంద్రబాబు అని ముఖ్యమంత్రిని ఉద్దేశించి అన్నారు.

# శ్రీవారి లడ్డూలో నెయ్యికి బదులు రసాయనాలు కలిపారు జగన్‌పై మంత్రి నిమ్మల ధ్వజం




**పశ్చిమగోదావరి జిల్లా, ఫిబ్రవరి 22 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కలియుగ దైవం వేంకటేశ్వరస్వామి లడ్డూను కల్తీ చేసిన జగన్‌కి తిరుపతి పేరు ఎత్తే అర్హత లేదని ధ్వజమెత్తారు. లడ్డూలో కలిసింది రసాయనాల మిశ్రమాలు తప్ప.. నెయ్యి లేదని సీబీఐ తన ఛార్జిషీట్‌లో ప్రస్తావించినా.. ఏ మొహం పెట్టుకొని ఆయన ఇంకా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మహిళల ఆర్థిక అభివృద్ధి కోరుకుంటూ స్వర్గీయ ఎన్టీఆర్ వారిని ఎంతో ప్రోత్సహించారని తెలిపారు. దివ్యాంగులపై కనికరం చూపలేదదివ్యాంగులపై సైతం వైసీపీ ప్రభుత్వం కనికరం చూపలేదని మంత్రి నిమ్మల రామానాయుడు ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో అర్హులందరికీ పింఛన్లని అందిస్తోందని వివరించారు. ఇవాళ (ఆదివారం) పశ్చిమగోదావరి జిల్లాలోని యలమంచిలి మండలం కొంతేరు గ్రామంలో రూ. 58 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమ కోసం నిరంతరం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలన్నారు. రాజధాని నిర్మాణంతో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. రూ. 240 కోట్ల కుంభకోణం..తిరుపతి లడ్డూ తయారీలో రూ. 240 కోట్ల కుంభకోణం జరిగిందని సీబీఐ తన చార్జిషీట్‌లో ప్రస్తావించిందని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తిరుమలకు ఇండో కోర్ కంపెనీ నుంచి కేవలం పన్నీరు మాత్రమే కొనుగోలు చేస్తున్నారని స్పష్టం చేశారు. తిరుపతిలో డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టం లేకే జగన్ తిరుమల వెళ్లడం మానేశారని ఆరోపించారు. అసలు నెయ్యే లేకుండా కేవలం రసాయనాలు కలిపి వైసీపీ ప్రభుత్వం తిరుపతి లడ్డూను అపవిత్రం చేసిందని దుయ్యబట్టారు. ఆ నిబంధన ఉంది..హెరిటేజ్ కంపెనీ నుంచి దేవాలయాలకు, ప్రభుత్వానికి ఎలాంటి ప్రొడక్ట్స్ సరఫరా చేయకూడదనే నిబంధన ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పన్నీర్‌కి, నెయ్యికి తేడా తెలీని జగన్.. తాను చేసిన తప్పులను ఇతరులపై నెట్టాలని చూస్తున్నారని ఫైర్ అయ్యారు. అసలు నెయ్యి లేకుండా రసాయన మిశ్రమం కలిపి లడ్డూను అపవిత్రం చేసిన జగన్ హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి నిమ్మల రామానాయుడు డిమాండ్ చేశారు

# మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం.. వాసుదేవరెడ్డి అరెస్ట్, జైలుకు తరలింపు




**అమరావతి:** ఏపీ లిక్కర్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ, ఏ2గా ఉన్న వాసుదేవరెడ్డిని సిట్ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. ఏపీ బెవరేజెస్ కార్పొరేషన్ ఎండీగా పనిచేశారు వాసుదేవరెడ్డి. ఈ సమయంలోనే అక్రమాలు జరిగాయంటూ ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే కేసు విచారణలో భాగంగా సిట్ అధికారులు వాసుదేవరెడ్డిని అరెస్ట్ చేశారు. వాసుదేవరెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏసీబీ కోర్టు ఇప్పటికే నిరాకరించింది. ఈ పరిణామాల నేపథ్యంలో వాసుదేవరెడ్డిని సిట్ అధికారులు శనివారం అరెస్ట్ చేశారు. అనంతరం విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపరచగా.. న్యాయస్థానం వాసుదేవరెడ్డికి ఫిబ్రవరి 27వ తేదీ వరకూ రిమాండ్ విధించింది. దీంతో అధికారులు వాసుదేవరెడ్డిని గుంటూరు జైలుకు తరలించారు. మరోవైపు విజయవాడ ఏసీబీ కోర్టులో విచారణ సందర్భంగా వాసుదేవరెడ్డి తరుఫు న్యాయవాది కోర్టుకు కీలక వివరాలు వెల్లడించారు. ఈ కేసులో సిట్ విచారణకు వాసుదేవరెడ్డి పూర్తి స్థాయిలో సహకరించారని.. ఆయన అప్రూవర్‌గా మారినట్లు ఏసీబీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే వాసుదేవరెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉందని అన్నారు. ప్రాసిక్యూషన్ ఏజెన్సీకి వాసుదేవరెడ్డి సహకరిస్తున్నారని తెలిపారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం.. వాసుదేవరెడ్డికి రిమాండ్ విధించింది. దీంతో గుంటూరు జైలుకు వాసుదేవ రెడ్డిని తరలించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో వాసదేవరెడ్డి ఎక్సైజ్ శాఖ.. ఎండీగా పనిచేశారు. ఈ సమయంలో ఆంధ్రప్రదేశ్ లిక్కర్ పాలసీ రూపకల్పన, కంపెనీల ఎంపికలో వాసుదేవరెడ్డి చాలా కీలకంగా వ్యవహరించినట్లు సిట్ అధికారులు నిర్ధారించారు. ఈ నేపథ్యంలోనే ఏపీ లిక్కర్ కేసులో వాసుదేవరెడ్డిని ఏ2గా చేర్చారు. రూల్స్‌కు వ్యతిరేకంగా వాసుదేవరెడ్డి కొన్ని మద్యం కంపెనీలకు ప్రయోజనం చేకూర్చారనే ఆరోపణలు ఉన్నాయి. మరోవైపు వాసుదేవరెడ్డి అప్రూవర్‌గా మారారంటూ అతని తరుపు న్యాయవాది చెప్తున్న నేపథ్యంలో.. కేసు కీలక మలుపు తిరిగే అవకాశం ఉంది. అలాగే వాసుదేవరెడ్డి అరెస్ట్ తర్వాత మరికొంతమందికి కూడా నోటీసులు ఇవ్వొచ్చని వార్తలు వస్తున్నాయి. దీనిపై సిట్ అధికారులు ఎలా వ్యవహరిస్తారనేదీ ఇప్పుడు ప్రాధాన్యం సంతరించుకుంది.

# జగన్ హిందూ వ్యతిరేకి మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు



**అమరావతి:** వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై రాష్ట్ర మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆదివా రం జరిగిన ప్రెస్‌మీట్‌లో పాల్గొన్న ఆయన.. జగన్ తీరును తప్పుబడుతూ సంచలన వ్యాఖ్యలు చేశారు. హిందూ ధర్మంపై గౌరవంలేని వ్యక్తికి ప్రజాస్వామ్య విలువలపై నమ్మకం ఉంటుందా అని ఎద్దేవా చేశారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రజల సొమ్ము జీతాలుగా తీసుకుంటున్న వైసీపీకి.. కూటమిని విమర్శించే అర్హత లేదు. శాసనమండలిలో వైసీపీ నేతలు వ్యవహరించిన తీరు రాష్ట్ర ప్రజలంతా గమనించారు. మండలిలోకి భగవంతుడి ఫొటోను తీసుకొచ్చేటప్పుడు చెప్పులు వేసుకుని మహాపరాధనకు పాల్పడ్డారు. ప్రజా సమస్యలపై చర్చించాల్సిన కౌన్సిల్లో రాజకీయ ఉనికి కాపాడుకోవడానికి వేంకటేశ్వర స్వామిని తీసుకొచ్చారు. చేసిన తప్పు కళ్ల ముందు కనపడుతున్నా, అన్ని ఛానళ్లలో టెలికాస్ట్ అవుతున్నా.. ఏ తప్పూ చేయలేదంటూ వారు బుకాయిస్తున్నారు' అని అన్నారు. 'జగన్ అండ్ కో వ్యవహారం దేశంలోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులంతా వైసీపీ వ్యవహార శైలిని గమనిస్తున్నారు. వైసీపీ తీరును అన్ని మతాలు, వర్గాలు వారు తప్పుపడుతున్నారు. వైసీపీ నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారా? ఏ లోకంలో ఉండి మాట్లాడు తున్నారో అర్థం కావడం లేదు. లడ్డూలో జంతు కొవ్వు కలిసిం దని సాక్షాత్తు వైవీ.సుబ్బారెడ్డే ఒప్పుకున్నారు. జంతు కొవ్వే కాదు, రసాయనాలూ కలిశాయని నివేదికలో తేలింది. జగన్‌మోహన్ రెడ్డికి దేవుడంటే భక్తి లేదు. ఏ రోజు హిందూ సంప్రదాయాలను పాటించిన పాపాన పోలేదు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే తిరుమల శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు కూడా ఆయన ఏనాడూ సతీమణితో కలిసి వెళ్లింది లేదు. తిరుమలలో అన్యమతస్థులు ఇచ్చే డిక్లరేషన్‌పైనా జగన్‌మోహన్ రెడ్డి సంతకం చేయలేదు. అనుభవం ఉన్న మాజీ మంత్రి బొత్స కూడా జగన్‌మోహన్ రెడ్డికి చెప్పాల్సిందిపోయి బుకాయిస్తున్న పరిస్థితి తలెత్తింది. నీ అహంకారం తగ్గించేందుకే 151లో 5 పీకేసి.. ఆ భగవంతుడు 11 సీట్లకు పరిమితం చేశాడు. గతంలో టీటీడీ నిధులను కూడా దారి మళ్లించారు. కరుణాకర్ రెడ్డి గురించి పూర్తిగా తెలిసినప్పటికీ ఆయనకు టీటీడీ ఛైర్మన్ పదవి కట్టబెట్టారు. ప్రజాధనం జీతంగా తీసుకుంటున్న జగన్‌మోహన్ రెడ్డి, అసెంబ్లీకి రా.. బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసురుతున్నాం' అని జనార్ధన్ రెడ్డి చెప్పారు.

## కర్నూలు జిల్లాలో దారుణం.. గురుకుల పాఠశాలలో విద్యార్థిపై సీనియర్ల అరాచకం



**కర్నూలు జిల్లా:** కర్నూలు జిల్లాలో సభ్య సమాజం తలదించుకునే ఒక అత్యంత దారుణమైన ఘటన వెలుగులోకి వచ్చింది. క్రమశిక్షణకు, నాణ్యమైన విద్యకు మారుపేరుగా నిలవాల్సిన ఒక ప్రభుత్వ గురుకుల పాఠశాలలో తోటి విద్యార్థులే మృగాళ్లలా ప్రవర్తించారు. ఆలూరు మండలం అరికేరాలోని గురుకుల పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న ఒక చిన్నారిపై సీనియర్ విద్యార్థులు కొద్దిరోజులుగా లైంగిక దాడికి పాల్పడటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. పాఠశాల ఆవరణలోనే జరుగుతున్న ఈ అఘాయిత్యాన్ని భరించలేక, బాధిత విద్యార్థి తనపై జరుగుతున్న వేధింపుల గురించి పాఠశాల యాజమాన్యానికి ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. పైగా, శుక్రవారం రాత్రి సీనియర్ విద్యార్థులు మరోసారి ఆ బాలుడిపై అమానుషంగా ప్రవర్తించడంతో చిన్నారి తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. ఈ క్రమంలో బాలుడి ఆరోగ్యం క్షీణించడాన్ని గమనించిన పాఠశాల సిబ్బంది, విషయాన్ని బయటకు పొక్కనివ్వకుండా అత్యంత గోప్యంగా ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే, ఈ విషయం కాస్తా బయటకు రావడంతో పోలీసులు రంగంలోకి దిగారు. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన పాఠశాలలో ఇటువంటి పైశాచిక చర్యలు చోటు చేసుకోవడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వల్లే ఈ ఘటన జరిగిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి, లోతైన దర్యాప్తు జరుపుతున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.


# డిజిటల్ మోసాల బారిన పడొద్దు- బ్యాంకు ఖాతాల పాస్‌వర్డ్స్ తరుచుగా మార్చండి

బ్యాంకు ఖాతాల పాస్‌వర్డ్‌లను తరుచుగా మారుస్తుండాలని దేశ ప్రజలకు ప్రధాని మోదీ సూచించారు. నో యువర్ కస్టమర్ (కేవైసీ)ని అప్‌డేట్ చేయమని, రీ-కేవైసీని చేయమని బ్యాంకు నుంచి వచ్చే రిక్వెస్టులను చూసి అస్సలు చిరాకు పడొద్దని ప్రజలను ఆయన కోరారు.సొంత డబ్బును కాపాడుకునేందుకే ఈ పనిని చేస్తున్నామనే విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలన్నారు. ఆదివారం రోజు 131వ మన్ కీ బాత్ కార్యక్రమంలో మోదీ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. ఇప్పటికే బ్యాంకు ఖాతా కేవైసీని చేశాం కదా, దీన్ని మళ్లీమళ్లీ ఎందుకు చేయాలనే ప్రశ్న చాలామంది మదిలో ఉదయిస్తుంటుందని ప్రధాని అన్నారు. మళ్లీమళ్లీ కేవైసీ ఎందుకంటే, బ్యాంకు ఖాతా భద్రత కోసమే అని అందరూ గ్రహించాలని ఆయన పిలుపునిచ్చారు. డిజిటల్ అరెస్ట్ లాంటి ఆన్‌లైన్ ఆర్థిక మోసాల బారినపడకుండా అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు సూచించారు. ఈ కాలంలో పెన్షన్, రాయితీలు, బీమా, యూపీఐ సహా అన్నీ బ్యాంకు ఖాతాతోనే లింకై ఉన్నాయని మోదీ గుర్తు చేశారు. అందుకే ఖాతాలకు మెరుగైన భద్రతను కల్పించేందుకు రీ కేవైసీని బ్యాంకులు చేయిస్తాయన్నారు.కేవైసీ పేరుతో ఫేక్ కాల్స్, మెసేజ్‌లు రావొచ్చు"అయితే కేవైసీ, రీ కేవైసీ పేరుతో కొంతమంది నేరగాళ్ల నుంచి ఫేక్ కాల్స్ వచ్చే ప్రమాదం ఉంది. వాళ్లు ఎస్ఎంఎస్‌లు, వెబ్ సైట్ లింక్స్ పంపే ముప్పు కూడా ఉంది. అందుకే కేవైసీ, రీ కేవైసీని నేరుగా బ్యాంకు బ్రాంచీలో చేయించండి. లేదంటే బ్యాంకు అధికారిక యాప్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేయండి. ఎవరికీ మీ ఓటీపీని, ఆధార్ నంబరును, బ్యాంకు




ఖాతా వివరాలను చెప్పకండి. మీ బ్యాంకు ఖాతా పాస్‌వర్డ్‌లను తరుచుగా మారుస్తుండండి. ఇలాంటి అంశాలపై దేశ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఇటీవలే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) ఆర్థిక అక్షరాస్యతా వారోత్సవాలను నిర్వహించింది. ఈ ఏడాది పొడవునా ఈ వారోత్సవాలు కొనసాగనున్నాయి. ఆర్‌బీఐ సూచనలను పాటించండి. మీ కేవైసీని అప్‌డేట్ చేసుకోండి" అని ప్రధాని మోదీ తెలిపారు.3 మేడిన్ ఇండియా ఏఐ మోడల్స్‌ను ఆవిష్కరించాందిల్లీలో జరిగిన ఏఐ సదస్సు ద్వారా ఏఐ విభాగంలో భారత్ అద్భుత సామర్థ్యాలేంటో ప్రపంచానికి తెలిసొచ్చాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ సదస్సు వేళ మూడు మేడిన్ ఇండియా ఏఐ మోడల్స్‌ను భారత్ ఆవిష్కరించిందని ఆయన తెలిపారు.ఈ జాబితాలో సర్వం ఏఐకు చెందిన లార్జ్ ల్యాంగ్వేజ్ మోడల్, జ్ఞాని.ఏఐకు చెందిన వచన టెక్ట్స్ టు స్పీచ్ మోడల్, భారత్ జెన్స్‌కు చెందిన పరం2 17బీ బహుభాషా ఫౌండేషనల్ మోడల్ ఉన్నాయని చెప్పారు. వివిధ ప్రపంచ దేశాల నేతలు, పరిశ్రమ నిపుణులు, ఆవిష్కర్తలు, స్టార్టప్‌ల ప్రతినిధులను ఏఐ సదస్సు వేదికపైకి తేవడంలో భారత్ సక్సెస్ అయిందని ప్రధాని అన్నారు. ఆ సదస్సు సందర్భంగా పలువురు ప్రపంచ దేశాల నేతలు, టెక్ దిగ్గజ కంపెనీల సీఈఓలతో తాను కూడా భేటీ అయ్యానని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఏఐ శక్తిని ప్రపంచం ఎలా వినియోగిస్తుందనే దిశగా జరుగుతున్న కసరత్తులో ఈ ఏఐ సదస్సు ఒక టర్నింగ్ పాయింట్ లాంటిదన్నారు.ఆ రెండు ఆవిష్కరణలు ప్రపంచ నేతలకు నచ్చాయ్"భారత్ నిర్వహించిన ఏఐ సదస్సుకు చాలామంది ప్రపంచదేశాల నేతలు వచ్చారు. ఈ సదస్సు సందర్భంగా ప్రదర్శించిన భారతీయ ఏఐ ఆవిష్కరణలను నేను వాళ్లకు చూపించాను. ప్రపంచ దేశాల నేతలకు ప్రత్యేకించి రెండు ఆవిష్కరణలు బాగా నచ్చాయి. వీటిలో మొదటిది అమూల్ బూత్. ఇందులో పశువుల నిర్వహణతో ముడిపడిన ఏఐ యాప్‌లను ప్రదర్శించారు. సకాలంలో పశువులకు చికిత్సను అందించేందుకు ఏఐ టెక్నాలజీని ఎలా వినియోగించాలి అనేది అమూల్ బూత్‌లో వివరించారు. పాల డైరీ కార్యకలాపాలను, పశువులను ఎప్పటికప్పుడు సమర్థంగా ట్రాక్ చేసేందుకు పాడి రైతులకు ఏఐ వ్యవస్థలు ఎలా ఉపయోగపడతాయి అనే సమాచారాన్ని ఆ బూత్‌లో తెలియజేశారు" అని ప్రధాని మోదీ వివరించారు.

# శరద్ పవార్‌కు మళ్లీ అస్వస్థత ఆసుపత్రికి తరలింపు



**పుణె:** నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎస్‌పీ) అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు శరద్ పవార్ (85) మరోసారి అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయనను పుణెలోని రుబీ హాల్ ఆసుపత్రికి ఆదివారంనాడు తరలించారు. డీహైడ్రేషన్‌తో ఆయన బాధపడుతున్నట్టు వైద్యులు తెలిపారు.'మైల్డ్ డీహైడ్రేషన్‌తో రుబీ హాల్ క్లినిక్‌లో శరద్ పవార్ చేరారు. ఇంట్రావీనస్ ఫ్యూయిడ్‌లు అందిస్తున్నాం. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. మరో రెండురోజులు ఆసుపత్రిలోనే ఉండాల్సి వస్తుంది. ఆ తర్వాతే డిశ్చార్చి చేస్తాం' అని ఆసుపత్రి చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ పర్వెజ్ గ్రాంట్ తెలిపారు. ఆయనతో పాటు కన్సెల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ అభిజిత్ లోధా పర్యవేక్షణలో పవార్ చికిత్స పొందుతున్నారు. తీవ్రమైన దగ్గు, గొంత ఇన్‌ఫెక్షన్‌తో ఇదే ఆసుపత్రిలో ఫిబ్రవరి 9న పవార్ చేరారు. ఫిబ్రవరి 14న ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు.

# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్.. ఇద్దరు ఉగ్రవాదుల హతం



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్‌లోని కిష్త్వార్ జిల్లాలో ఆదివారంనాడు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. జమ్మూకశ్మీర్ పోలీసులు, ఇంటెలిజెన్స్ బ్యూరో వర్గాల విశ్వసనీయ సమాచారంతో ఆపరేషన్ ట్రాషి-ఐ కింద చేపట్టిన సంయుక్త ఆపరేషన్‌లో ఉగ్రవాదులు హతమైనట్టు 'వైట్ నైట్ కార్ప్స్' ఒక ప్రకటనలో తెలిపింది. కిష్త్వార్ జిల్లా ఛాత్రూ ఏరియాలోని పసెర్‌కూట్ ప్రాంతంలో ఉదయం 10.30 గంటలకు ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. ఆర్మీ, పోలీస్, సీఆర్‌పీఎఫ్ బలగాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టాయి. నిషేధిత జైషే మహమ్మద్ ఉగ్రవాద సంస్థకు చెందిన ఇద్దరు పాక్ టెర్రరిస్టులు ఈ ప్రాంతంలో ఉన్నట్టు సమాచారం అందింది. కొండపాదాల వద్ద నిర్మించిన మట్టి ఇంట్లో ఉగ్రవాదులు దాక్కున్నట్టు సమాచారం రావడంతో బలగాలు అక్కడకు చేరుకున్నాయి. ఉగ్రవాదులు కాల్పులకు దిగడంతో బలగాలు ఎదురుకాల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమైనట్టు వైట్ నైట్ కార్ప్స్ ధ్రువీకరించింది. ఘటనా స్థలి నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.ఛాత్రూ అటవీ ప్రాంతంలో గత నెలలో ఆరుసార్లు ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక సైనికుడు, ఒక ఉగ్రవాది మృతిచెందారు.

# 19ఏళ్ల యువతిపై ప్రియుడు అమానుషం ప్రైవేటు భాగాలపై శానిటైజర్ పోసి నిప్పు!

**హరియాణా** :హరియాణాలో దారుణం జరిగింది. 19 ఏళ్ల యువతిపై సహజీవనం చేస్తున్న యువకుడు దారుణంగా దాడి చేశాడు. ఆమె ప్రైవేటు భాగాలపై శానిటైజర్ పోసి నిప్పంటించాడు. అంతేకాకండా కాళ్లపై కత్తితో దాడి కూడా చేశాడు. దీని గురించి ఆ యువతి తన తల్లిదండ్రులకు చెప్పడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, త్రిపురకు చెందిన 19 ఏళ్ల యువతి గురుగ్రామ్?లోని ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయంలో బీఎస్సీ బయోటెక్నాలజీ చేస్తోంది. సెక్టార్ 69లో పీజీలో ఉంటుంది. 2025 సెప్టెంబర్?లో ఓ ఆన్?లైన్ యాప్? ద్వారా దిల్లీలోని నరేలా నివాసి శివమ్?తో పరియం ఏర్పడింది. తర్వాత వారు తరచుగా కలుసుకోవడం ప్రారంభించారు. కిద్ది కాలానికే వారి మధ్య ప్రేమ మొదలైంది. పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకుని కలిసి నివసించడం ప్రారంభించారు. ఆ తర్వాత కొద్ది రోజులకే శివమ్, తనపై అనుమానాలు పెంచుకుని, శారీరక--మానసిక హింసకు పాల్ప డినట్లు ఆమె వాంగ్మూలంలో పేర్కొంది.పెళ్లి విషయంపై వాగ్వాదం- శానిటైజర్ పోసి అయితే ఫిబ్రవరి 16న రాత్రి సమ యంలో పెళ్లి గురించి ఇద్దరి మధ్య వాగ్వాదం



జరిగిందని యువ తి తన వాంగ్మూలంలో తెలిపింది. ఆ తర్వాత శివమ్ లోహపు సీసాతో దాడి చేసి, గోడలకు, ఫర్నిచర్‌కు తలను కొట్టాడని వెల్ల డించింది. మట్టి కుండతోనూ దాడి చేశాడని బాధితురాలు తెలిపి ంది. అంతేకాకుండా శానిటైజర్?ను ప్రైవేటు భాగాలపై పోసి నిప్పంటించడానికి ప్రయత్నించాడని వాపోయింది. ఆ తర్వాత కత్తితో కాళ్లపై గాయపరిచాడని జీవితాంతం నడవలేని విధంగా చేస్తానని బెదిరించాడని ఆమె ఆరోపించింది. తన నగ్న వీడియోలు చిత్రీకరించి బ్లాక్‌మెయిల్ చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది.దాడి జరిగిన రెండు రోజుల తర్వాత ఫిబ్రవరి 18 రాత్రి ఆ యువతి శివమ్ నిద్రపోయిన తర్వాత అతని ఫోన్? నుంచి తన తల్లికి మెసెజ్? పంపింది. 'మీరు నన్ను సజీవంగా చూడాలనుకుంటే వచ్చి కాపాడండి' అని మెసేజ్ వివరించింది. వెంటనే బాధితురాలి తల్లి అత్యవసర హెల్ప్‌లైన్ 112 కు కాల్ చేయగా, గురుగ్రామ్ పోలీసులు అక్కడికి చేరుకుని బాధితురాలిని రక్షించారు. అనం తరం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి మరింత విషమి ంచడంతో మెరుగైన చికిత్స కోసం దిల్లీ ఆస్పత్రికి తరిలి ంచారు. ఆమె కొంచెం కోలుకున్న తర్వాత పూర్తి వాంగ్మూలాన్ని పోలీసులు నమోదు చేశారు.పలు సెక్షన్ల కింద కేసు నమోదుఫిబ్రవరి 19న పోలీసులు దీనిపై ఎఫ్?ఐఆర్?ను నమోదు చేశారు. నిందితుడిపై పోలీసులు తప్పుగా నిర్బంధం, గాయపరచడం, మోసపూరితంగా శారీరక సంబంధం, నేరపూరిత బెదిరింపులు వంటి సెక్షన్ల కింద శివమ్?పై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందని గురుగ్రామ్ గురుగ్రామ్ పోలీస్ ప్రతినిధి సందీప్ కుమార్ తెలిపారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇరాన్ బోటును అడ్డుకున్న భారత కోస్ట్ గార్డ్.. రూ.5 కోట్ల విలువైన సిగరెట్లు స్వాధీనం



**అహ్మదాబాద్:** ఇరాన్ బోటును భారత కోస్ట్ గార్డ్ అడ్డుకున్నది. రూ.5 కోట్ల విలువైన విదేశీ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నది. ఆ బోటులో ఉన్న నలుగురు ఇరాన్ పౌరులను అదుపులోకి తీసుకున్నది. గుజరాత్ తీరంలోని అరేబియా సముద్రంలో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 21న ద్వారకాకు పశ్చిమాన సుమారు 115 నాటికల్ మైళ్ల దూరంలో అనుమానాస్పద విదేశీ పడవను భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది గుర్తించారు. షిప్‌లో ఆ బోటు వద్దకు చేరుకున్నారు.కాగా, భారత సముద్ర జలాల్లో ఉన్న ఆ బోటు ఇరాన్‌కు చెందినట్లు భారత కోస్ట్ గార్డ్ సిబ్బంది తెలుసుకున్నారు. ఆ బోటులో 200 కార్టన్ల విదేశీ బ్రాండ్ సిగరెట్లు ఉన్నట్లు గుర్తించారు. రూ.5 కోట్ల విలువైన సుమారు లక్ష ప్యాకెట్ల విదేశీ బ్రాండ్ సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఆ బోటులో ఉన్న నలుగురు ఇరానియన్ సిబ్బందిని అదుపులోకి తీసుకున్నట్లు భారత కోస్ట్ గార్డ్ తెలిపింది. అల్ ముఖ్తార్‌గా గుర్తించిన ఇరాన్ పడవ, అందులో ఉన్న నలుగురు సిబ్బందిని గుజరాత్‌లోని పోర్‌బందర్‌కు తరలించినట్లు వెల్లడించింది. రూ.5 కోట్ల విలువైన విదేశీ బ్రాండ్ సిగరెట్ల అక్రమ రవాణాపై దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొంది.

# తొమ్మిది రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ జాబితా - 1.70కోట్ల మంది ఓటర్ల తొలగింపు

**గుజరాత్** :ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం తొమ్మిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 1.70 కోట్లకుపైగా ఓటర్లను ఈసీ తొలగించింది. గతేడాది అక్టోబరులో ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభానికి మునుపు ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 21.45 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అనంతరం ప్రచురించిన తుది ఓటరు జాబితాలో ఓటర్ల సంఖ్య 19.75 కోట్లకు తగ్గింది. అంటే ఓటర్ల సంఖ్యలో 7.93శాతం తగ్గుదల నమోదైంది.గుజరాత్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, గోవా, కేరళ, పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్ అండ్ నికోబార్ ఐలాండ్స్‌కు చెందిన తుది ఓటరు జాబితాలను ఈసీ గతవారం విడుదలు చేసింది. వాటిని విశ్లేషించగా ఈ గణాంకాలు బయటపడ్డాయి. ఓటరు జాబితాల నుంచి అనర్హులను తొలగించాలన్న లక్ష్యంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు ఈసీ శ్రీకారం చుట్టింది. తొలుత బిహార్‌లో ఈ ప్రక్రియను చేపట్టింది. ప్రస్తుతం 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ కొనసాగుతోంది.గుజరాత్? లో అత్యధికం- కేరళలో అత్యల్పంఇక అత్యధిక తగ్గుదల గుజరాత్? రాష్ట్రంలో ఉంది. ఓటర్ల జాబితాలో నుంచి 68.12 లక్షల పేర్లు తొలగించారు. దీంతో అక్కడ ఓటర్ల సంఖ్య 5.08 కోట్ల నుంచి 4.40 కోట్లకు చేరుకుంది. అంటే 13.4 శాతం తగ్గింది.మధ్యప్రదేశ్?లో ఓటర్ల జాబితా నుంచి 34.35 లక్షల పేర్లు తొలగించారు. ఆ రాష్ట్రంలో




ఓటర్ల సంఖ్య 5.74 కోట్ల నుంచి 5.39 కోట్లకు చేరింది. అంటే 5.96శాతం తగ్గుదల నమోదైంది.రాజస్థాన్?లో 31.36 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 5.46 కోట్ల నుంచి 5.15 కోట్లకు చేరింది. అంటే 5.74శాతం తగ్గుదల నమోదైంది.ఛత్తీస్‌గఢ్?లో ఓటర్ల జాబితా నుంచి 24.99 లక్షల పేర్లను తొలగించారు. ఓటర్ల సంఖ్య 2.12 కోట్ల నుంచి 1.87 కోట్లకు చేరుకుంది. 11.77 శాతం తగ్గుదల నమోదైంది.కేరలో అత్యల్పంగా పేర్లను తొలగించారు. ఓటర్ల జాబితా నుంచి 8.97 లక్షల పేర్లు తొలగించారు. 3.22 శాతం తగ్గుదల నమోదై ఓటర్ల సంఖ్య 2.78 కోట్ల నుంచి 2.69 కోట్లకు చేరింది.గోవాలో 1.27 లక్షల ఓటర్ల పేర్లను తొలగించారు. అంటే 10.7శాతం తగ్గుదల నమోదైంది.కేంద్రపాలిత ప్రాంతాలుఅండమాన్ అండ్ నికోబార్‌లో అత్యధిక శాతం తగ్గుదల నమోదైంది. 52,364 పేర్లు తొలగించారు. దీంతో ఓటర్ల సంఖ్య 3.10 లక్షల నుంచి 2.58 లక్షలకు చేరుకుంది. అంటే 16.87 శాతం ఓటర్లు తగ్గారు.పుదుచ్చేరిలో 77,367 ఓటర్ల పేర్లను తొలగించారు. దీంతో 7.5శాతం ఓటర్లు తగ్గారు.లక్షద్వీప్?లో కేవలం 206 పేర్లను మాత్రమే తొలగించారు. అంటే 0.36శాతం ఓటర్లు తగ్గారు.ఇప్పటి వరకు 2.16 కోట్ల ఓటర్లు తొలగింపుఅసెంబ్లీ ఎన్నికలకు ముందు బిహార్?లో ఎస్?ఐఆర్? ప్రక్రియ తర్వాత విడుదల చేసిన గణాంకాలను కూడా కలుపుకుంటే మొత్తం తొలగింపుల సంఖ్య 2.16 కోట్లకు చేరాయి. అంటే 7.37 శాతం మంది ఓటర్ల పేర్లు తొలగించారు. బిహార్?లో 2025 జూన్?లో 7.89 కోట్ల ఓటర్లు ఉన్నారు. సెప్టెంబర్ 2025లో 7.43 కోట్లకు తగ్గుదలఇంకా విడుదల కావాల్సిన రాష్ట్రాలుతమిళనాడు, బంగాల్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ఓటర్ల జాబితా ఇంకా పూర్తిగా విడుదల కాలేదు. తమిళనాడు తుది జాబితా సోమవారం విడుదల కానుంది. బంగాల్ లో దశలవారీగా విడుదల అవుతుంది. ఉత్తరప్రదేశ్ ఏప్రిల్ 6న తన జాబితాను విడుదల చేస్తారు.ఎస్ఐఆర్ బదులుగా స్పెషల్ రివిజన్?ను చేపట్టారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 10న పూర్తి అయ్యింది. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో 2.45 కోట్ల ఓటర్లు ఉన్నారు. ముసాయిదా జాబితాలో 2.52 కోట్లు కాగా, తుది జాబితాలో 2.49 కోట్ల ఓటర్లు ఉన్నారు


# ఐఐటీ బాంబే హాస్టల్ రూమ్‌లో 5 బుల్లెట్లు.. పోలీసుల అదుపులో బీహార్ వ్యక్తి



**ముంబై:** మహారాష్ట్ర రాజధాని ముంబైలోని ప్రతిష్టాత్మక ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) బాంబే హాస్టల్ రూమ్‌లో ఐదు బుల్లెట్లను సెక్యూరిటీ సిబ్బంది గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో బీహార్‌కు చెందిన ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఫిబ్రవరి 19న తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో హాస్టల్ నంబర్ 1 గ్రౌండ్ ఫ్లోర్‌లో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులైన సూరజ్ దూబే, అమన్ మధ్య ఆర్థిక లావాదేవీపై గొడవ జరిగింది.కాగా, హాస్టల్ భద్రతా సిబ్బంది జోక్యం చేసుకుని విద్యార్థులను శాంతింపజేశారు. అయితే విద్యార్థి సూరజ్ దూబే, అతడి స్నేహితుడు అపూర్వ్ మిశ్రా నుంచి మద్యం వాసన రావడాన్ని గమనించారు. క్యాంపస్‌లోని హాస్టల్ ఆవరణలో మద్యాన్ని నిషేధించిన నేపథ్యంలో సూరజ్ దూబే రూమ్‌ను తనిఖీ చేశారు. అతడి గదిలో ఉన్న నల్లటి బ్యాగ్‌లో ఐదు లైవ్ 7.65 ఎంఎం కాట్రిడ్జ్‌లను సెక్యూరిటీ సిబ్బంది గుర్తించారు.మరోవైపు లైవ్ బుల్లెట్ల గురించి సూరజ్‌ను భద్రతా సిబ్బంది ప్రశ్నించగా ఆ బ్యాగ్ స్నేహితుడు అపూర్వ్‌కు చెందినదని తెలిపాడు. అపూర్వ్‌ను ఆరా తీయగా బీహార్‌లోని సమస్తిపూర్‌కు చెందిన పరిచయస్తుడైన 23 ఏళ్ల సర్వోత్తమ్ ఆనంద్ సతీశ్చంద్ర చౌదరి ఆ బుల్లెట్లు తెచ్చినట్లు చెప్పాడు. ఫిబ్రవరి 12న ఐఐటీ బాంబై క్యాంపస్‌ను అతడు సందర్శించిన సమయంలో తన బ్యాగ్ లోపల లైవ్ కాట్రిడ్జ్‌లను ఉంచినట్లు వెల్లడించాడు. దీంతో పోలీసులకు సమాచారం ఇవ్వగా ఆ బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు.ఈ నేపథ్యంలో పోలీసులు అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. బుల్లెట్ల గురించి ప్రశ్నించగా బీహార్‌లోని ముంగేర్‌లో వాటిని కొనుగోలు చేసినట్లు అతడు చెప్పాడు. దీంతో అక్రమంగా మందుగుండు సామగ్రి కలిగి ఉండటం, సర్వోత్తమ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఐఐటీ బాంబే క్యాంపస్‌లోకి లైవ్ కాట్రిడ్జ్‌లను తీసుకురావడం వెనుక ఏదైనా నేరపూరిత కుట్ర ఉన్నదా? అన్నది దర్యాప్తు చేస్తున్నారు. ఈ సంఘటన నేపథ్యంలో ఐఐటీ క్యాంపస్‌లో భద్రతను మరింత కట్టుదిట్టడం చేశారు.

# మైనర్‌కు కారు ఇచ్చిన తండ్రికి మూడేళ్ల జైలు- రూ.25,000 ఫైన్

మైనర్ బాలుడికి వాహనాన్ని డ్రైవింగ్ చేసే అవకాశాన్ని ఇచ్చినందుకు ఓ తండ్రికి మూడేళ్ల జైలుశిక్ష పడింది. ఈ ఘటన జమ్మూకశ్మీరులోని బడ్గాం జిల్లాలో చోటుచేసుకుంది. ఎస్‌ఎంహెచ్ రజ్వీ అనే వ్యక్తి తన వాహనాన్ని కుమారుడికి చేతికి ఇచ్చాడు. అతడు వాహనాన్ని డ్రైవింగ్ చేస్తూ ట్రాఫిక్ పోలీసులకు దొరికిపోయాడు. మోటారు వాహన చట్టం - 1988లోని సెక్షన్ 199-ఏ ప్రకారం ఆ బాలుడి తండ్రి ఎస్‌ఎంహెచ్ రజ్వీకి పోలీసులు చలాన్‌ను జారీ చేశారు. చివరకు ఈ వ్యవహారం శ్రీనగర్‌లో ఉన్న ట్రాఫిక్ కోర్టుకు చేరింది.మోటారు వాహన చట్టంలోని సెక్షన్ 199-ఏశ్రీనగర్‌లోని ట్రాఫిక్ కోర్టు న్యాయమూర్తి, స్పెషల్ మొబైల్ మెజిస్ట్రేట్ జస్టిస్ షాబిర్ అహ్మద్ మాలిక్ తాజాగా సంచలన తీర్పును వెలువరించారు. వాహనాన్ని డ్రైవింగ్ చేసిన వ్యక్తి మైనర్ అయినప్పుడు, దానికి బాధ్యత వహించాల్సింది తండ్రి లేదా సంరక్షకుడే అని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి వ్యవహారాలకు మోటారు వాహన చట్టం - 1988లోని సెక్షన్ 199-ఏ వర్తిస్తుందని తేల్చి చెప్పారు.



ఈనేపథ్యంలో బాలుడి తండ్రి ఎస్‌ఎంహెచ్ రజ్వీకి మూడేళ్ల సాధారణ జైలుశిక్షను విధిస్తున్నట్లు న్యాయమూర్తి వెల్లడించారు. రూ.25వేల జరిమానాను కూడా చెల్లించాలని ఆదేశించారు. బాలుడి నడిపిన వాహనం రిజిస్ట్రేషన్‌ను 12 నెలల పాటు క్యాన్సల్ చేయాలని మోటారు వాహన శాఖకు జడ్జి నిర్దేశించారు. వాహనాన్ని నడిపిన మైనర్ బాలుడికి 25 ఏళ్ల వయసు వచ్చే వరకు లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్సును ఇవ్వొద్దన్నారు. అయితే ఆ వాహనం డాక్యుమెంట్లను బాలుడి తండ్రికి ఇచ్చేయాలని ట్రాఫిక్ పోలీసులకు ఆయన సూచించారు.రూ.2 లక్షల బాండ్‌తో బాలుడి తండ్రికి ఊరటబాలుడి తండ్రి నేరాన్ని ఒప్పుకున్నాడు. నైతికంగా అతడు వ్యక్తిగతంగా ఎలాంటి తప్పునూ చేయలేదు. గతంలోనూ ఆయన ఎలాంటి నేరారోపణలను ఎదుర్కోలేదు. ఈనేపథ్యంలో బాలుడి తండ్రి రజ్వీకి న్యాయమూర్తి ప్రొబేషన్‌ను మంజూరు చేశారు. ప్రొబేషన్ ఆఫ్ అఫెండర్స్ యాక్ట్ ద్వారా బాలుడి తండ్రి షాబిర్ అహ్మద్ మాలిక్ లబ్ధిని పొందొచ్చని తెలిపారు. ఇందుకుగానూ రెండేళ్ల పాటు చెల్లుబాటు అయ్యే రూ.2 లక్షల బాండ్‌ను కోర్టుకు సమర్పించాలని బాలుడి తండ్రిని జడ్జి ఆదేశించారు. ఈ రెండేళ్ల పాటు శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా, మంచి ప్రవర్తనతో మెలగాలని హితవు పలికారు. ఒకవేళ ఈ వ్యవధిలో ఏవైనా చట్ట వ్యతిరేక పనులను చేస్తే బాండ్‌లోని రూ.2 లక్షలను ప్రభుత్వానికి జప్తుచేసి, జైలుకు పంపుతామని న్యాయమూర్తి హెచ్చరించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
సోమవారం, ఫిబ్రవరి 23, 2026



# బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసులో సంచలన విషయాలు

**ఖమ్మం జిల్లా, ఫిబ్రవరి 22 :** ప్రముఖ రచయిత, సాహిత్య పరిశోధకుడు, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్(48)ని ఈనెల 14వ తేదీన ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని పాలేరు రిజర్వాయర్‌లో కారుతో సహా పడేశారు. ఈ విషయంపై అనుమానం వచ్చిన పోలీసులు దర్యాప్తు జరిపారు. పోలీసుల విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇవాళ (ఆదివారం) నిర్వహించిన మీడియా సమావేశంలో ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి ఈ కేసుకు సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. మొదట ఈ ఘటనను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం జరిగినప్పటికీ, పోలీసుల సమగ్ర దర్యాప్తులో ఇది పథకం ప్రకారం జరిగిన హత్యగా వెలుగులోకి వచ్చింది. ఏపీలోని నంద్యాల జిల్లా నందికొట్కూరు మండలంలోని అల్లూరుకు చెందిన బొగ్గుల శ్రీనివాస్.. 20 ఏళ్లుగా హైదరాబాద్‌లో నివసిస్తున్నారు. జీఎస్టీకి సంబంధించిన ఆర్థిక లావాదేవీలు ఈ హత్యకు ప్రధాన కారణమని ఏసీపీ తిరుపతిరెడ్డి వెల్లడించారు. మొదట ప్రమాదంలా కనిపించిన ఈ ఘటన వెనుక కుట్ర ఉందనే అనుమానం వచ్చిందన్నారు. మృతదేహంపై గాయాలు, కారులో రక్తపు మరకలు, సంఘటనా స్థలంలో లభించిన ఇతర ఆధారాలు కేసును ఛేదించేందుకు సహకరించాయని చెప్పారు. ఆర్థిక వ్యవహారాలపై వివాదాలు. బొగ్గుల శ్రీనివాస్‌కు వ్యాపార, ఆర్థిక వ్యవహారాలపై వివాదాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా జీఎస్టీ లావాదేవీల్లో పెండింగ్‌లో ఉన్న డబ్బుల విషయమై కొందరు వ్యక్తులతో ఆయనకు విభేదాలు ఉన్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఇదే అంశాన్ని ఆధారంగా చేసుకుని నిందితులు హత్యకు పథకం రచించారు. ఈ కేసులో మొత్తం నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసులో ఏ1గా మేకల వేణుమాధవరెడ్డి పేరు వెలుగులోకి వచ్చింది. బొగ్గుల శ్రీనివాస్‌కు సన్నిహితుడిగా ఉన్న అతడు రూ.5 లక్షల సుపారీ ఇచ్చి ముగ్గురు వ్యక్తులతో ఈ హత్య చేయించినట్లు పోలీసులు వెల్లడించారు. పథకం ప్రకారం హత్య. పోలీసుల కథనం మేరకు.. పెండింగ్‌లో ఉన్న డబ్బులు ఇస్తామని నమ్మబలికి శ్రీనివాస్‌ను కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారు. ముందుగా సిద్ధం చేసుకున్న ప్రదేశంలో కత్తులు, ఐరన్ రాడ్లతో దాడి చేసి హత్య చేశారు. పోలీసుల దర్యాప్తులో జీఎస్టీకి సంబంధించిన ఆర్థిక వివాదాలే హత్యకు దారి తీసినట్లు తేలింది. పెండింగ్‌లో ఉన్న డబ్బుల వ్యవహారం, వ్యాపార ఒత్తిడి, పరస్పర అనుమానాలు.. చివరకు ఈ దారుణానికి దారి తీసినట్లు పేర్కొన్నారు. నిందితులు ముందుగానే హత్యకు ప్రణాళిక రచించి, శ్రీనివాస్‌ను ఒంటరిగా కారులో తీసుకెళ్లి దారుణంగా హత్య చేసినట్లు వెల్లడించారు. కుటుంబ సభ్యులకు అనుమానాలు.. ఈ ఘటన ఈ నెల 14వ తేదీ తెల్లవారుజామున నకిరేకల్ సమీపంలో జరిగినట్లు తెలిపారు. హత్య అనంతరం మృతదేహాన్ని కారుతో పాటు పాలేరు రిజర్వాయర్‌లో పడేసి ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించారు. కారును నీటిలోకి తోసేసి, అది ప్రమాదవశాత్తు జరిగినట్లుగా నమ్మించే ప్రయత్నం చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. అయితే, మృతదేహంపై గాయాలు ఉండటంతో కుటుంబ సభ్యులు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగి దర్యాప్తు జరిపారు. కాల్ డేటా, ఆర్థిక లావాదేవీలు, సీసీటీవీ ఫుటేజ్ వంటి ఆధారాలను పరిశీలించారు. పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకుని విచారణ జరిపినప్పుడు హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు వెలుగులోకి వచ్చాయి. రిమాండ్‌కు నిందితులు.. పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్‌కు తరలించారు. మరిన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోందని, అవసరమైతే అదనపు వివరాలు వెల్లడిస్తామని అధికారులు తెలిపారు. జీఎస్టీ లావాదేవీలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ఆర్థిక వివాదాల నేపథ్యాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు చెప్పారు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో కలకలం రేపింది. ఆర్థిక లావాదేవీలలో పారదర్శకత లేకపోవడం, వ్యక్తిగత విభేదాలు తీవ్రరూపం దాల్చితే ఎలాంటి దారుణాలకు దారి తీస్తాయో ఈ ఘటన స్పష్టం చేసింది.



# ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్ట్

**మెదక్, ఫిబ్రవరి 22:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అరెస్టయ్యారు. ఆదివారం నాడు బాన్సువాడ వెళ్తున్న ఆయన్ని పెద్దశంకరంపేట వద్ద పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు రాజాసింగ్‌ను తరలించారు. బాన్సువాడ, కామారెడ్డిలలో ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో ఆయనను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇప్పటికే తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావును తార్నాకలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేశారు. కామారెడ్డికి వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కామారెడ్డి, బాన్సువాడలో హైటెన్షన్ ఎందుకంటే..? తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం కామారెడ్డి చైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కామారెడ్డి ఎమ్మెల్యే మహేశ్వరరెడ్డితోపాటు ఆయన తండ్రిపై ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆరోపణలు చేశారు. దీంతో అక్కడే ఉన్న ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దీనిపై కాంగ్రెస్, బీజేపీకి చెందిన కింద స్థాయి నేతలు సైతం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకున్నారు. ఈ వివాదం తీవ్రస్థాయికి చేరుకుంది. అదే సమయంలో కాంగ్రెస్ నేత.. బీజేపీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి కారులో వెళ్లేందుకు ప్రయత్నించారు. అందుకు బీజేపీ కార్యకర్తలు వ్యతిరేకించారు. స్థానికంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాంగ్రెస్ నేత కారును బీజేపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. పోలీసులు రంగ ప్రవేశం చేసి.. ఇరు వర్గాలను చెదరగొట్టారు. మరోవైపు ఇదే జిల్లా బాన్సువాడలోని ఒక సూపర్ మార్కెట్‌లో ఒక మతానికి చెందిన పాట పెట్టడంపై మరో మతానికి చెందిన వ్యక్తి అభ్యంతరం వ్యక్తం చేశాడు. దాంతో వివాదం చెలరేగింది. ఈ వాగ్వాదం పెద్దది కావడంతో.. ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వారిపై ఒక వర్గం వారు రాళ్లు రువ్వారు. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేయక తప్పలేదు.



# లొంగిపోయిన మావోయిస్టు అగ్రనేతలు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 22:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. మావోయిస్టు పార్టీ అగ్రనేతలు దేవ్ జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డితోపాటు 16 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఆదివారం ఆసిఫాబాద్ అడవుల్లో తెలంగాణ ఎస్ఐబీ ఎదుట వీరంతా లొంగిపోయారు. దేవ్ జీ ప్రస్తుతం మావోయిస్టు పార్టీ కేంద్ర కేంద్ర కమిటీ సభ్యుడు, సెక్రెటరీ జనరల్‌గా కొనసాగుతున్నారు. గతేడాది జరిగిన ఎన్‌కౌంటర్‌లో నంబాల కేశవరావు మరణించారు. ఆ తర్వాత మావోయిస్టు పార్టీకి దేవీజీ సారథ్యం వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం 'ఆపరేషన్ కగార్' పేరిట ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ సందర్భంగా జన జీవన స్రవంతిలో కలిసి.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలంటూ మావోయిస్టులకు కేంద్రం పిలుపునిచ్చింది. దాంతో పలువురు మావోయిస్టులు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. మరికొంత మంది ఎన్‌కౌంటర్‌లో మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. మరికొంత మంది ప్రభుత్వం ఎదుట లొంగిపోలేదు. మరో వైపు ఆపరేషన్ కగార్ కోసం నిర్దేశించుకున్న సమయం మరికొద్ది రోజుల్లో ముగియను ంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కోసం వారి ప్రభావిత రాష్ట్రాల్లో భద్రత బలగాలు.. జల్లెడ పడుతున్నాయి. దీంతో మధ్యప్రదేశ్ నుంచి తెలం గాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలోకి మావోయిస్టుల అగ్రనేతలు దేవ్ జీతోపాటు పలు వురి నేతలు ప్రవేశించారంటూ నిఘా వర్గాల నుంచి కేంద్ర భద్రతా బలగాలకు సమాచారం అందింది. దాంతో కర్రెగుట్టలో ఇటీవల జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మరణించారు. వీరిలో అగ్రనేతలు ఉన్నారంటూ చర్చ జరిగింది. దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల్లో కూబింగ్ నిర్వహి ంచారంటూ ఈ ఎన్‌కౌంటర్ సమయంలో ప్రచారం జరిగింది.



# అంకెల గారడీతో ప్రజలను ఇంకెంత కాలం మోసం చేస్తారు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 :** రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ పరిస్థితులకు విరుద్ధంగా ఆదాయ లక్ష్యా లను నిర్ణయించి, అధిక అప్పులతో రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభం దిశగా నెడుతోందని బీఆర్ఎస్ శ్రీమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ఆరోపి ంచారు. కాగ్ నివేదికలో వెల్లడైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై విశ్లేషణాత్మక నివేదికలో తీవ్ర విమర్శలు గుప్పించారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం ?2.29 లక్షల కోట్లకు పైగా ఆదాయ లక్ష్యాన్ని నిర్దేశించినప్పటికీ, రూ.1.38 లక్షల కోట్లు మాత్రమే వసూలు చేసిందని దాసోజు శ్రవణ్ తెలిపారు. జనవరి 2026 నాటికి సుమారు 60 శాతం మాత్రమే వసూలు చేయగలిగిందని పేర్కొన్నారు. ఆర్థిక సంవత్సరానికి ఇంకా రెండు నెలలు మాత్రమే మిగిలి ఉండగా భారీ లోటు కనిపించడం బడ్జెట్ సూచిస్తోందన్నారు. ప్రజలకు కాగితాలపై అభివృద్ధి చూపిస్తూ వాస్తవ ఖజానా ఖాళీ అవుతోందని విమర్శిం చారు. టార్గెట్ 100 శాతమైతే.. సాధించింది కేవలం 60 శాతం మాత్రమేనని.. ఇది కేవలం కాంగ్రెస్ మార్క్ కాగితపు సిరి అని వ్యాఖ్యానించారు. రియల్ ఎస్టేట్ రంగానికి రివర్స్ గేర్ పడుతోందని దాసోజు శ్రవణ్ విమర్శించారు. స్టాంపులు, రిజిస్ట్రే షన్ శాఖ ఆదాయంలో కూడా గణనీయమైన తగ్గుదల నమోద ందని తెలిపారు. 19,087 కోట్ల లక్ష్యానికి వ్యతిరేకంగా సుమారు 12,345 కోట్ల వరకే వసూళ్లు నమోదయ్యాయని పేర్కొన్నారు. ఒకప్పుడు రాష్ట్ర ఆర్థిక వృద్ధికి ప్రధాన ఆధారంగా నిలిచిన రియల్ ఎస్టేట్ రంగం ప్రస్తుతం మందగమనంలో ఉందని, పెట్టుబ డిదారుల విశ్వాసం తగ్గడం ఇందుకు కారణమని ఆరోపిం చారు. ఎక్సైజ్ ఆదాయ లక్ష్యాలు కూడా వాస్తవ మార్కెట్ పరిస్థితు లను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయించబడ్డాయని దాసోజు శ్రవణ్ తెలిపారు. ?27,623 కోట్ల లక్ష్యానికి జనవరి నాటికి సుమారు 19,083 కోట్లు మాత్రమే వసూలైనట్లు తెలిపారు. గత ఏడాదితో పోల్చితే ఆదాయ సాధన శాతం తగ్గిందని, ఇది ఆర్థిక ప్రణాళికల వైఫల్యాన్ని చూపిస్తోందన్నా రు. ఢిల్లీ యాత్రలు కేవలం ఫొటోషూట్లకే పరిమితమయ్యాయని దాసోజు శ్రవణ్ విమరి ్శంచారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు కూడా ఆశించిన స్థాయిలో అందలేదని నివేదికలో పేర్కొన్నారు. ?22,782 కోట్ల గ్రాంట్లు అంచనా వేయగా జనవరి నాటికి సుమారు ?4,213 కోట్లు మాత్రమే వచ్చినట్లు తెలిపారు. అలాగే నాన్‌ట్యాక్స్ ఆదాయం లక్ష్యానికి కూడా చాలా తక్కువ వసూళ్లు నమోద య్యాయని పేర్కొన్నారు. కేంద్రంతో సమన్వయం లోపించడం వల్లే రాష్ట్రానికి రావాల్సిన నిధులు తగ్గాయని విమర్శించారు.



# ఢిల్లీకి కప్పం కట్టడానికి రైతుబంధు ఎగ్గొట్టారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 :** సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో రాక్షస పాలన సాగిస్తున్నారని ధ్వజమెత్తారు. శనివారం నుంచి రాష్ట్రంలోని బీజేపీ నేతలందరినీ ఎందుకు హౌస్ అరెస్ట్ చేస్తున్నారని ప్రశ్నించారు. తనను కూడా నిన్నటి నుంచి గృహ నిర్బంధం చేశారని ఫైర్ అయ్యారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణా రెడ్డిపై దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నా న్నారు. రాష్ట్రాన్ని పాలించడం సీఎం రేవంత్‌కు చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. కామారెడ్డి ఘటనపై విచారణ లేదని.. దాడికి పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలేదని ఆగ్రహించారు. బీజేపీ నేతలపై అరాచకాలు చేస్తున్నారని ఏలేటి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తరహాలోనే కాంగ్రెస్ పాలనా నడుస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చలేక రేవంత్ రెడ్డి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలిచారని సీఎం విర్రవీగుతున్నారని ఆగ్రహించారు. ఆయనకు దమ్ము, ధైర్యం ఉంటే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని.. అప్పుడు ఎవరి సత్తా ఏంటో తెలుస్తుందన్నారు. గతంలో కేసీఆర్ హయాంలో ఫామ్‌హౌస్‌లో నడిచే క్యాబినెట్ మీటింగ్‌లు.. ఇప్పుడు కాంగ్రెస్ సర్కార్‌లో ఢిల్లీలో జరుగుతున్నాయని సెటైర్లు వేశారు. త్వరలో జరిగే ఎన్నికల కోసం ఢిల్లీకి కప్పం కట్టేందుకు.. సీఎం రేవంత్ రైతు డబ్బులు ఎందుకు కట్టడం లేదని ఏలేటి ప్రశ్నించారు. ఈనెల 10న రిజర్వ్ బ్యాంక్ నుంచి తెచ్చిన రూ.9 వేల కోట్లను ఏం చేశారని నిలదీశారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి ఢిల్లీకి కప్పం కట్టడం లేదా.? అని ప్రశ్నల వర్షం కురిపించారు. ఖీ=దీవీ పరిధి దాటి మరీ అప్పులు కూడా రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదన్నారు. కుంభ కోణాల కోసం ఈ రాష్ట్రం నడుస్తోందని షాకింగ్ కామెంట్స్ చేశారు.



## ఎవరూ అధైర్యపడొద్దు.. బీఆర్ఎస్ అండగా ఉంటుంది.. మూసీ బాధితులకు సబితా ఇంద్రారెడ్డి భరోసా

గాంధీ సరోవర్ పేరిట మధు పార్క్ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌పై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు ఆదివారం నాడు పరామర్శించారు. ఈ సందర్భంగా మూసీ బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని మూసీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టుతో వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు. మూసీ డెవలప్‌మెంట్ చేసుకోండి కానీ.. మా ఇండ్లను మాత్రం లాక్కోకండని సూచించారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. మూసీ ప్రాజెక్టులో గాంధీ విగ్రహం అవసరమే లేదని తెలిపారు. ఈ ప్రభుత్వానికి మానవత్వం లేదని మండిపడ్డారు. ఒక్క ఇళ్లును కూడా టచ్ చేయకుండా రేవంత్ రెడ్డి అరాచకాన్ని మేం అడ్డుకుంటామని తెలిపారు. ఎవరూ అధైర్య పడొద్దని.. బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఒక్క ఇళ్లను కూడా టచ్ చేయకుండా మూసీ డెవలప్‌మెంట్ చేయాలని కేసీఆర్ సూచించారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. మూసీ బాధితుల ఆవేదన చాలా బాధగా అనిపిస్తోందని అన్నారు. మూసీ అని చెప్పి ప్రజల ఇల్లు కూల్చడం సరికాదని హితవు పలికారు.



## టైం దాటినా మొదలుకాని గురుకుల ప్రవేశ పరీక్ష.. ర్యాలంపాడు పరీక్షా కేంద్రం వద్ద తల్లిదండ్రుల ఆందోళన



**జోగులాంబ గద్వాల జిల్లా :** ధరూర్ మండలం ర్యాలంపాడు గురుకుల పాఠశాలలో ఆదివారం జరగాల్సిన గురుకుల (ఎంట్రెన్స్ ఎగ్జామ్)ప్రవేశ పరీక్ష నిర్వహణలో తీవ్ర గందరగోళం నెలకొంది. షెడ్యూల్ ప్రకారం ప్రవేశ పరీక్ష ఉదయం 11 గంటలకే ప్రారంభం కావాల్సి ఉండగా.. సమమం దాటిపోయి గంటలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవేశ పరీక్ష కోసం దూర ప్రాంతాల నుంచి తమ పిల్లలను తీసుకొచ్చిన తల్లిదండ్రులు, అధికారుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ స్కూల్ గేట్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. పరీక్ష నిర్వహణా లోపంపై విద్యార్థులు, తల్లిదండ్రులు ఎండలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నా నిర్వాహకులు సరైన సమాధానం రాకపోవడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. పోలీసులు పరిస్థితులు పరిస్థితులను అదుపులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

## వేలల్లో ఉన్న భక్తుల సంఖ్య లక్షలకు చేరింది కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో తలసాని శ్రీనివాస్ యాదవ్



**కొమురవెల్లి :** మధ్యాహ్నం 12.00 గంటలకు మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తలసాని శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సభ్యులతో కలిసి కొమురవెల్లి మల్లన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కొమురవెల్లి ఆలయ అభివృద్ధి జరిగిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధితో కొమురవెల్లిలో వేలల్లో ఉన్న భక్తుల సంఖ్య లక్షలకు చేరిందని..నాటి మంత్రి హరీష్ రావు పర్యవేక్షణలో భక్తుల సౌకర్యార్థం అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. భక్తుల వసతి కోసం 50 కాటేజీల నిర్మాణం చేపట్టామన్నారు. ఏడాదికి ఆలయ వార్షిక ఆదాయం 50 లక్షలు ఉంటే ఇప్పుడు 20 కోట్లకు పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఎలాంటి అభివృద్ధి లేదు. రైల్వే స్టేషన్ ప్రారంభమైనా రైళ్లు ఆగడం లేదు.. రైళ్లు ఆపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆలయానికి భక్తుల ద్వారా వచ్చే ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికే ఖర్చు చేయాలన్నారు.

## జూబ్లీహిల్స్‌లో ఫెరారీ కారు బీభత్సం.. మూడు కార్లు ధ్వంసం

**హైదరాబాద్:** హైదరాబాద్‌లోని అత్యంత రద్దీగా ఉండే జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 45లో ఆదివారం ఒక భారీ ప్రమాదం జరిగింది. అతి వేగంతో దూసుకొచ్చిన ఒక ఖరీదైన ఫెరారీ కారు ఒక్కసారిగా నియంత్రణ కోల్పోయింది. రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొట్టి, అదుపు తప్పి అవతలి వైపు నుంచి వస్తున్న మరో కారుపైకి దూసుకెళ్లింది. ఈ వేగానికి ఆ కారును వెనుక నుంచి వస్తున్న ఇంకో కారు కూడా ఢీకొనడంతో వరుసగా మూడు వాహనాలు దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, కోట్లు విలువ చేసే ఫెరారీ కారు ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. అయితే, అదృష్టవశాత్తూ కార్లలో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి ప్రాణాపాయం కలగలేదు. అందరూ సురక్షితంగా బయటపడటంతో అక్కడి వారు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటన జరిగిన వెంటనే రోడ్డుపై వాహనాలు నిలిచిపోయి భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. దెబ్బతిన్న వాహనాలను రోడ్డుపై నుంచి తొలగించి రాకపోకలను పునరుద్ధరించారు. అతి వేగమే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, అసలు ప్రమాదం ఎలా జరిగిందనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



# సప్త శనివార వ్రత మహాత్యం- ఇలా పూజ చేస్తే మీ కష్టాలన్నీ మటుమాయం!



కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు భక్తులను ఆపదల నుంచి రక్షించే ఆపద్బాంధవుడు, అనాథ రక్షకుడు. అయితే మనం గత జన్మల కర్మల ప్రభావంతో జీవితంలో ఎన్నో కష్టాలు అనుభవిస్తుంటాం. వీటికి కర్మ ఫల దాత అయిన శనీశ్వరుని ప్రభావమే కారణం. కానీ శనీశ్వరుని ప్రభావం మనల్ని బాధించకుండా ఉండాలంటే శ్రీ వేంకటేశ్వరస్వామి ఆశ్రయించాలని స్కంద పురాణంలోని వేంకటాచల మహత్యంలోని వైష్ణవ ఖండంలో వివరించి ఉంది. అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడి కృప మనపై ఉంటే శని దోషాల ప్రభావం తొలగిపోతుంది. కాబట్టి శ్రీ వేంకటేశ్వరుని కృపతో పాటు శనిదేవుని దోషం పోవాలంటే ఆచరించాల్సిన వ్రతం గురించి ఈ కథనంలో తెలుసుకుందాం.

సప్త శనివార వ్రతాన్ని ఏడు శనివారాల వ్రతమని కూడా అంటారు. శ్రీనివాసుని అనుగ్రహం పొందడానికి ఈ సప్త శనివార వ్రతం ఎంతో విశిష్టమైనది. ఈ వ్రతం గురించిన ప్రస్తావన వేంకటాచల మహత్యంలో ఉంది. ఈ సప్త శనివార వ్రతం ఎలా ఆచరించాలి? ఎప్పుడు ఆచరించాలి? అనే విషయాలు తెలుసుకుందాం.ఏడు శనివారాల వ్రతం ఎప్పుడు ప్రారంభించాలి?ఏడు శనివారాల వ్రతాన్ని శనివారం రోజు ప్రారంభించాలి. శనివారం ఏకాదశి, త్రయోదశి, పూర్ణిమ, మాస శివరాత్రి కానీ కలిసి వచ్చిన రోజుల్లో ఈ వ్రతాన్ని ప్రారంభించడం అత్యంత శుభకరం. అలాగే వ్రతాన్ని ఆరంభించే రోజు శనివారంతో పాటు పుష్యమి, అనురాధ, ఉత్తరాభాద్ర నక్షత్రాలు ఉంటే మంచిది. ఇక శ్రీనివాసుని జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రం, శనివారం కలిసి వస్తే ఈ వ్రతాన్ని ఆరంభించడానికి అంతకంటే మంచిరోజు మరొకటి ఉండదు.

ఏడు శనివారాల వ్రతం ఎవరు ఆచరించాలిజ్యోతిష్య శాస్త్రంలో వివరించిన ప్రకారం వ్యక్తిగత జాతకం ప్రకారం ఏలినాటి శని, అర్ధాష్టమ శని, అష్టమ శని జరుగుతున్నవారు ఈ వ్రతాన్ని ఆచరించడం ఉత్తమం. అలాగే శని మహర్దశ జరుగుతున్న వారు, శని అంతర్దశ జరుగుతున్న వారు ఈ వ్రతాన్ని ఆచరించడం మంచిది. వయో లింగ భేదం లేకుండా ఏ వయసు వారైనా ఈ వ్రతాన్ని ఆచరించవచ్చు. స్త్రీలు ఇబ్బంది ఉన్న వారాలు విడిచి పెట్టి మిగిలిన వారాల్లో ఆచరించవచ్చు. పురుషులు వ్రతం ఆచరించే ఏడు శనివారాలు క్షవరం చేసుకోకూడదు.


వ్రతవిధానం వ్రతాన్ని ఆచరించే మొదటి శనివారం తెల్లవారక ముందే తల స్నానం చేయాలి. పూజా మందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. శనివారం ఉదయం 6 గంటల నుంచి 7 గంటల లోపు ఉదయం పూజ ప్రారంభించాలి. అలాగే సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటలలోపు సాయంత్ర వ్రతం ప్రారంభించాలి. పూజ రెండుపూటలా చేయాల్సి ఉంటుంది. ఉదయం పూజకు స్వామివారికి నువ్వులు, బెల్లంతో తయారు చేసిన చిమ్మిలి ఉండలు నైవేద్యంగా సమర్పించాలి. సాయంత్రం వేళ స్వామివారికి శనగ పిండితో చేసిన 7 లడ్డూలు నైవేద్యంగా సమర్పించాలి. సప్త శనివార వ్రత పూజ విధానంఇంటిలో తూర్పు వైపు ఈశాన్య దిశలో పీట వేసి పసుపు రాసి ముగ్గులు వేసి పసుపు రంగు కండువా పరచి దాని మీద బియ్యం పోయాలి. బియ్యంపై రాగిచెంబు ఉంచి కొబ్బరి కాయను పెట్టి దానికి పసుపు రంగు రవిక గుడ్డను కిరీటంలా పెట్టి కలశ స్థాపన చేయాలి. శ్రీ వేంకటేశ్వర స్వామి, లక్ష్మీదేవి విగ్రహాలను కానీ చిత్రపటాలను కానీ ప్రతిష్ఠించుకోవాలి. కలశమునకు రెండూ వైపుల 2 దీపాలు 7 వత్తులతో చేయాలి. ఆ తర్వాత అగరవత్తులు వెలిగించి సాంబ్రాణి ధూపంగా వేయాలి. స్వామి సమక్షంలో మీ కోరికను సంకల్పం చేసుకుని ఒక పసుపు రంగుల వస్త్రంలో 11 రూపాయలు ముడుపు కట్టుకోవాలి. ఈ ముడుపును స్వామి పాదాల వద్ద ఉంచి పూజించాలి.

ఈ స్తోత్రాలు పఠించాలి

ముందుగా శ్రీ వేంకటేశ్వర స్వామి సుప్రభాతం, అష్టోత్తర శతనామావళి, గోవిందనామాలు వంటి వాటిని పఠించాలి. బ్రహ్మాండ పురాణం లోని శ్రీ వేంకటేశ్వర స్తోత్రాన్ని పఠించాలి. చివరగా శ్రీనివాస మంగళాశాసనం చదువుతూ దీపారాధన హారతి ఇవ్వాలి. పూజ పూర్తయ్యాక నువ్వుల ఉండలు, బూందీ లడ్డులు నైవేద్యంగా సమర్పించాలి. ఆ తర్వాత శని ధ్యాన శ్లోకము 19 సార్లు, శని స్తోత్రము ఒకసారి, శని సప్త నామావళి 7 సార్లు పారాయణం చేయాలి.

పూజ అనంతరం 7 శనివారాలు ఒక్కో వారం ఒక్కో అతిథి చొప్పున ఏడు మంది అతిథులను స్వామి వారి సప్త గిరులైన అంజనాద్రి, వృషభాద్రి, శేషాద్రి, నారాయణాద్రి, గరుడాద్రి, నీలాద్రి, వేంకటాద్రిగా భావించి భోజనానికి ఆహ్వానించాలి. ఇలా 7 శనివారాలు పూర్తయిన తర్వాత తిరుమలకు వెళ్లి శ్రీనివాసుని దర్శించి పూజ ఆరంభ సమయంలో కట్టిన ముడుపును హుండీలో వేయాలి. మగవారు అయితే స్వామికి తలనీలాలు సమర్పించడం శుభప్రదం.పూజ సమయంలో ఈ నియమాలు తప్పనిసరి7 శనివారాల వ్రతం చేస్తున్న సమయంలో తులసి మాల ధరించాలి. పగలు నిద్ర పోవడం, మధ్యాహ్నం భోజనం చేయడం నిషిద్ధం. శ్రీవారి తిరునామం నుదుటి మీద తప్పక ఉండాలి. సాయంత్రం వ్రతం కాగానే ఒక అతిథిని పిలిచి అరటి ఆకులో భోజనం పెట్టాలి. ఏడు శనివారాలు ఇంట్లో వ్రతం చేసిన తర్వాత 7 వ్రత పుస్తకాలు ఏడు మంది స్త్రీలకు పసుపు కుంకుమ, దక్షిణ తాంబూలాలు సమర్పించాలి. భక్తిశ్రద్ధలతో ఈ ఏడు శనివారాలు వ్రతాన్ని ఆచరిస్తే శ్రీనివాసుని అనుగ్రహంతో కొండంత కష్టాలైనా దూది పింజల్లా తేలిపోతాయి. మనం కూడా ఈ ఏడు శనివారాలు వ్రతాన్ని ఆచరిద్దాం. శ్రీనివాసుని అనుగ్రహాన్ని పొందుదాం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# సుప్రీంకోర్టు మొట్టికాయల ఎఫెక్ట్ : భారత్‌పై అమెరికా సుంకం 10 శాతానికి డౌన్



ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా సుంకాలను బాదిన వ్యవహారంలో అమెరికా సుప్రీంకోర్టు శుక్రవారం మొట్టికాయలు వేయడంతో ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ దిద్దుబాటు చర్యలను మొదలుపెట్టారు. తాజాగా శనివారం ఆయన మరో కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేశారు. అమెరికా వాణిజ్య చట్టం-1974లోని సెక్షన్ 122 ప్రకారం ప్రపంచ దేశాలపై 10 శాతం సుంకాలను విధిస్తానని కొత్త ఆర్డర్‌లో ట్రంప్ వెల్లడించారు. దీంతో భారత్‌పై అమెరికా విధిస్తున్న 18 శాతం దిగుమతి సుంకం కాస్తా 10 శాతానికి తగ్గనుంది. ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను తగ్గించే కొత్త ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేసిన అనంతరం సోషల్ మీడియా వేదికగా ట్రంప్ ఒక పోస్ట్ పెట్టారు. సుంకాలను తగ్గించే తన ఆర్డర్ దాదాపుగా వెంటనే అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు.భారతే మాకు సుంకాలను చెల్లిస్తుంది మేం చెల్లించం : ట్రంప్

ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను తగ్గించమని అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్‌తో తమ వాణిజ్యం కొనసాగుతోందని చెప్పారు. భారత్‌తో ఖరారైన ట్రేడ్ డీల్‌పై సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం ఉంటుందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఎలాంటి మార్పులూ ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. భారతే తమకు సుంకాలను చెల్లిస్తుందని, తాము భారత్‌కు సుంకాలను కట్టేది లేదన్నారు. గతంలో జరిగిన దానికి రివర్స్‌లో ఇప్పుడు పరిస్థితులు ఉన్నాయని ట్రంప్ వ్యాఖ్యానించారు. అన్ని ప్రపంచ దేశాలతో అమెరికా కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలు అమల్లోనే ఉంటాయన్నారు. సుంకాలను తగ్గించమనే తీర్పును ఇచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులను చూస్తుంటే సిగ్గేస్తోందని ట్రంప్ తెలిపారు. అమెరికాకు అవసరమైన పనులను చేసే ధైర్యం ఆ జడ్జీలకు లేదన్నారు. అమెరికాను కాపాడుకునేందుకే తాను ప్రపంచ దేశాలపై సుంకాలను పెంచానని ఆయన చెప్పారు. తాను ఇప్పటివరకు పెంచిన సుంకాల కంటే ఇంకా ఎక్కువ సుంకాలను పెంచే అధికారం అమెరికా అధ్యక్షుడికి ఉంటుందని ట్రంప్ కామెంట్ చేశారు.ఫిబ్రవరి 24 నుంచి ఆర్డర్ అమల్లోకి

'ప్రపంచ దేశాలపై అమెరికా ప్రభుత్వం తగ్గించిన దిగుమతి సుంకాలు ఫిబ్రవరి 24వ తేదీ నుంచి 150 రోజుల పాటు అమల్లో ఉంటాయి. ఫార్మా ఉత్పత్తులు, అమెరికాకు అవసరమైన వస్తువులు, సరుకులకు ఈ సుంకాల నుంచి మినహాయింపులు కంటిన్యూ అవుతాయి. అమెరికా - మెక్సికో - కెనడా ఒప్పందంలో భాగంగా అమెరికాలోకి వచ్చే సరుకులకూ మినహాయింపులను కొనసాగిస్తాం' అని పేర్కొంటూ వైట్ హౌస్ ఒక ఫ్యాక్ట్ షీట్‌ను విడుదల చేసింది.10 శాతం సుంకం భారత్‌కూ వర్తిస్తుంది'భారత్ లాంటి వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే అమెరికాతో ట్రేడ్ డీల్స్‌ను ఖరారు చేసుకున్నాయి. 18 శాతం దిగుమతి సుంకాన్ని చెల్లించేందుకు గతంలో భారత్ సిద్ధపడినప్పటికీ, ట్రంప్ కొత్తగా ఇచ్చిన 10 శాతం సుంకాల ఆదేశం భారత్‌కూ వర్తిస్తుంది' అని వైట్ హౌస్ తెలిపింది.ట్రేడ్ డీల్‌లో ఖరారైన సుంకాల అమలుకు యోచన

ప్రపంచ దేశాలపై విధించిన సుంకాలను తగ్గించమని అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు భారత్‌తో మంచి సంబంధాలు ఉన్నాయని ఆయన అన్నారు. భారత్‌తో తమ వాణిజ్యం కొనసాగుతోందని చెప్పారు. భారత్‌తో ఖరారైన ట్రేడ్ డీల్‌పై సుప్రీంకోర్టు తీర్పు ప్రభావం ఉంటుందా అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా, ఎలాంటి మార్పులూ ఉండవని ట్రంప్ స్పష్టం చేశారు. భారతే తమకు సుంకాలను చెల్లిస్తుందని, తాము భారత్‌కు

గత ఏడాది వ్యవధిలో చాలా ప్రపంచ దేశాలతో అమెరికా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకుంది. ఇటీవలే భారత్‌తోనూ ట్రేడ్ డీల్‌ను ఖరారు చేసుకుంది. ట్రేడ్ డీల్స్ కుదుర్చుకున్న దేశాలపైనా దిగుమతి సుంకాలను అమెరికా భారీగా పెంచింది. ఫలితంగా భారత్‌పై విధించే దిగుమతి సుంకం 18 శాతానికి చేరింది. అమెరికాతో ట్రేడ్ డీల్ చర్చల వేళ 18 శాతం సుంకాన్ని చెల్లించేందుకు భారత్ అంగీకారం తెలిపింది. ఈ చర్చల సమయంలో ఖరారైన దిగుమతి సుంకాలనే అమలు చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను ట్రంప్ ప్రభుత్వం అన్వేషిస్తోందని వైట్ హౌస్ అధికారి ఒకరు తెలిపారు. ఈ దిశగా ప్రస్తుతం కసరత్తు జరుగుతోందని ఆయన చెప్పారు. దీంతో 10 శాతం సుంకాన్ని భారత్‌కు వర్తింపజేసే విషయంలో ట్రంప్ సర్కారు రాబోయే రోజుల్లో యూటర్న్ 150 రోజుల తర్వాత పరిస్థితి మళ్లీ మొదటికొస్తుందా ?ప్రపంచ దేశాలపై విధించే సుంకాన్ని 10 శాతం చేస్తూ ట్రంప్ ఇచ్చిన ఆదేశం 150 రోజుల పాటు అమల్లో ఉంటుంది. ఆ తర్వాత అమెరికా కాంగ్రెస్‌లో ట్రంప్ ఆదేశంపై ఓటింగ్ జరుగుతుంది. ప్రెసిడెంట్ ట్రంప్ కార్యనిర్వాహక ఆదేశం అమలు గడువును పొడిగించే తీర్మానాన్ని అమెరికా కాంగ్రెస్ ఆమోదించాల్సి ఉంటుంది. కాంగ్రెస్ ఆమోదం లభిస్తేనే, ఆ ఆదేశం అమలు కొనసాగుతుంది. లేదంటే, అమెరికా వాణిజ్య లోటును ఎదుర్కొంటోందనే అంశాన్ని బూచిగా చూపించి మళ్లీ ప్రపంచ దేశాలపై సుంకాల బాదుడును ట్రంప్ మొదలుపెట్టే అవకాశాలు ఉంటాయని వాణిజ్యరంగ పరిశీలకులు అంటున్నారు.

# సంతాన భాగ్యం ప్రసాదించే 'పుత్ర గణపతి వ్రతం' - దీనిని ఎప్పుడు, ఎలా చేయాలంటే



హిందూ సంప్రదాయంలో నోములు వ్రతాలు ఒక భాగం. ఈ వ్రతాలలో ముఖ్యంగా వివాహం, సంతానం, దారిద్ర్య నివారణ కోసమని పలు రకాలుగా ఉంటాయి. మానవాళి ఎదుర్కొనే అనేక సమస్యలకు పరిష్కారంగా మన పురాణాలు ఎన్నో నోములు, వ్రతాలు సూచించాయి. వాటిలో 'పుత్ర గణపతి' వ్రతం కూడా ఒకటి. ఈ వ్రతం పేరులోనే ఇది పుత్ర సంతానం భాగ్యాన్ని ప్రసాదించే వ్రతమని అర్థమవుతోంది. ఈ సందర్భంగా పూర్వం ఈ వ్రతాన్ని ఎవరు ఆచరించారు? పుత్ర గణపతి వ్రతం ఎప్పుడు ఆచరించాలి? ఈ వ్రత విధానం ఏమిటి? వ్రత ఫలం ఎలా ఉంటుంది అనే ఆసక్తికర విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.పుత్ర గణపతి వ్రతం ఎప్పుడు ఆచరించాలి?

ఫాల్గుణ శుద్ధ చతుర్థి రోజు ఈ పుత్ర గణపతి వ్రతాన్ని ఆచరించాల్సి ఉంటుంది. ఫిబ్రవరి 21, శనివారం ఫాల్గుణ శుద్ధ చతుర్థి కాబట్టి ఈ రోజునే పుత్ర గణపతి వ్రతాన్ని ఆచరించాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. వినాయక చవితి పండుగ జరుపుకునే భాద్రపద శుద్ధ చవితి వినాయకునికి ఎంత ప్రీతికరమో అలాగే ఫాల్గుణ శుద్ధ చవితి కూడా ప్రీతికరమని శాస్త్రాలు చెబుతున్నాయి. అందుకే ఈ రోజు పుత్ర గణపతి వ్రతం ఆచరిస్తే గణపతి అనుగ్రహంతో తప్పకుండా పుత్ర సంతానం పొందవచ్చునని పురాణాలు చెబుతున్నాయి.పుత్ర గణపతి వ్రతం విశిష్టతపూర్వం మన దేశంలో రాచరిక వ్యవస్థ బలంగా న్న రోజుల్లో రాజులు తమ తర్వాత రాజ్యాన్ని పాలించేందుకు వారసులు ఉండాలని భావించేవారు. ఎంతమంది సంతానం ఉన్న పుత్రుడు లేకపోవడం వెలితిగా ఉండేది. అందుకే రాజులు పుత్ర సంతానం కోసం పుత్రకామేష్టి యాగం వంటివి కూడా చేసేవారు. దశరథ మహారాజు కూడా పుత్రకామేష్టి యాగం చేయడం వల్లనే రామలక్ష్మణ, భరత శత్రుఘ్నులనే నలుగురు పుత్రులను పొందాడు. అయితే రాచరిక వ్యవస్థ నశించినప్పటికీ తల్లిదండ్రులు వృద్ధాప్యంలో తమ బాగోగులు చూసుకోవడానికి పుత్రుడు ఉండాలని భావించేవారు. అలా పుత్ర సంతానం కోరుకునే వారికి ఈ పుత్ర గణపతి వ్రతం కొంగు బంగారం వంటిదని శాస్త్ర వచనం.పురాణ ప్రాశస్త్యమహేశ్వరుడు గజాననుని శిరస్సు వినాయకునికి అమర్చినప్పుడు సకల దేవతలు ఆ లంబోదరుని ముక్తకంఠంతో స్తుతించారంట! అప్పుడు ఆ ఉమా దేవి 'ఈరోజు దేవతలు స్తుతించిన ఈ స్తోత్రంతో ఫాల్గుణ శుద్ధ చతుర్థి రోజు గౌరీ సమేత వినాయకుని పూజించడం సర్వ శ్రేష్ఠమని పేర్కొనింది. అంతేకాకుండా ఈ రోజు నువ్వులు, బెల్లం వినాయకునికి నివేదించి వాటిని ప్రసాదంగా స్వీకరించిన వారికి శక్తియుక్తులు, బుద్ధి బలం కలిగిన పుత్ర సంతానం కలుగుతుంది' అని పార్వతి వరం ఇచ్చినట్లుగా వరాహ పురాణంలో వివరించి ఉంది. పూర్వం దుండి అనే కాశీరాజు ఈ వ్రతాన్ని ఆచరించి సత్ఫలితాలు పొందాడని పురాణాల ద్వారా తెలుస్తోంది. ఇంతటి మహిమాన్వితమైన ఈ వ్రతాన్ని ఎలా ఆచరించాలో ఇప్పుడు చూద్దాం.పుత్ర గణపతి వ్రత విధానంఫాల్గుణ శుద్ధ చవితి రోజు సూర్యోదయం తోనే నిద్ర లేచి తలారా స్నానం చేసి శుచియై తెలుపు రంగు వస్త్రాలు ధరించాలి. ఇంటి గడపకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టాలి. ఇంటి ప్రధాన ద్వారానికి ఉన్న గుమ్మానికి మామిడి తోరణాలతో, పూలమాలలతో అలంకరించాలి. పూజామందిరంలో ఒక పీటపై ముందుగా కలశస్థాపన చేయాలి. అనంతరం గణపతి ప్రతిమను పారిజాత పూలతో, జిల్లేడు పూల మాలతో అలంకరించాలి. వినాయకుని పాదాల చెంత గరికెను ఉంచాలి. ముందుగా దీపారాధన చేసి వినాయకునికి షోడశోపచార పూజలు చేయాలి. అనంతరం అష్టోత్తర శత నామాలతో గణేశుని అర్చించాలి. కుడుములు, ఉండ్రాళ్లు, మోదకాలు, గారెలు, వడపప్పు, పానకం వంటి ప్రసాదాలు వినాయకునికి నివేదించాలి. అనంతరం గణేశుని మంగళహారతులు పాడుతూ కర్పూర నీరాజనం ఇవ్వాలి.వ్రత కథపూజ పూర్తయ్యాక భక్తిశ్రద్ధలతో పుత్ర గణపతి వ్రత కథను చదువుకుని పుత్ర సంతానం భాగ్యం కలిగించమని వినాయకుని ప్రార్థిస్తూ పూజాక్షితలను శిరస్సున ధరించాలి. ఈ రోజంతా ఉపవాసం ఉండాలి. సాయంత్రం తిరిగి స్నానం చేసి శుచిగా వినాయకుని పూజించి, చంద్ర దర్శనం తరువాత భోజనం చేసి ఉపవాసాన్ని విరమించాలి. ఈ విధంగా భక్తిశ్రద్ధలతో పుత్ర గణపతి వ్రతాన్ని ఆచరించిన వారు గణేశుని అనుగ్రహంతో సంవత్సరం తిరిగేలోపు పుత్ర సంతానాన్ని పొందుతారని శాస్త్రవచనం.ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# ట్రెండింగ్?లో "బిజినెస్ ఫ్రమ్ హోమ్" - మహిళలకు ఇంటి నుంచే చక్కటి ఆదాయం!





ప్రస్తుత రోజుల్లో చాలా మంది మహిళలు సొంతంగా డబ్బు సంపాదిస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడాలని కోరుకుంటుంటారు. ఈ క్రమంలోనే ఇంటి వద్దే ఉంటూ తక్కువ పెట్టుబడితో ఒక మంచి బిజినెస్ స్టార్ట్ చేసి డబ్బు సంపాదించాలని అనుకుంటారు. అలాంటి వారందరూ "బిజినెస్ ఫ్రమ్ హోమ్" గురించి తెలుసుకోవాల్సిందే. మహిళలకు తక్కువ పెట్టుబడితో మంచి ఆదాయం తెచ్చిపెడుతోంది! అసలేంటి ఈ బిజినెస్ ఫ్రమ్ హోమ్? ఇంటి నుంచే డబ్బు సంపాదించడం ఎలా? అన్నది ఇప్పుడు చూద్దాం.మనందరికి 'వర్క్ ఫ్రమ్ హోమ్' గురించి పరిచయమే. అలాంటిదే ఈ "బిజినెస్ ఫ్రమ్ హోమ్". ఇందులో భాగంగా ఇంటి నుంచే తక్కువ పెట్టుబడితో మంచి లాభాలను ఆర్జించవచ్చు. నేటి టెక్నాలజీ యుగంలో ఇది ఒక సరికొత్త ట్రెండ్?గా మారింది. ఈతరం జనాలను చాలా బాగా అట్రాక్ట్ చేస్తుంది. ముఖ్యంగా పెళ్లయిన మహిళలు, కాలేజీకి వెళ్లే అమ్మాయిలు, పిల్లల కోసం తమ కెరియర్?ను మధ్యలోనే ఆపేసిన వాళ్లకు "బిజినెస్ ఫ్రమ్ హోమ్"లో భాగంగా ఇప్పుడు చెప్పబోయే బిజినెస్ ఐడియాలు చాలా బాగా ఉపయోగపడతాయంటున్నారు నిపుణులు. మరి, కేవలం రూ.5వేల పెట్టుబడితో మంచి లాభాలను అందించే కొన్ని బెస్ట్ బిజినెస్ ఐడియాలను ఇప్పుడు ఓ లుక్కేద్దాం.నేటి ఉరుకుల పరుగుల జీవితంలో చాలా మందికి మార్నింగ్ టైమ్‌లో టిఫెన్స్ ప్రిపేర్ చేసుకోవడానికి తగిన టైమ్ ఉండకపోవచ్చు. అలాంటి టైమ్?లో ఎక్కువ మంది బయట హోటల్స్ కంటే హోమ్ ఫుడ్ సెంటర్స్‌కు ఎక్కువ ప్రియార్టీ ఇస్తుంటారు. ఎందుకంటే ఇంట్లో చేసినవి మంచి క్వాలిటీగా ఉంటాయని భావిస్తారు. ఈ బిజినెస్ కోసం మీరు రూ.5 వేల నుంచి 20 వేల రూపాయల పెట్టుబడి పెడితే సరిపోతుంది. ఇంట్లోనే ఫుడ్ ప్రిపేర్ చేసి ఈ బిజినెస్ రన్ చేయొచ్చు. అలాగే, మీరు చేసే వంటకాల ప్రత్యేకతను వివరిస్తూ సోషల్ మీడియాలో ప్రమోట్ కూడా చేసుకోవచ్చు. జొమాటో, స్విగ్గీ వంటి ఫుడ్ డెలివరీ యాప్?లతో టై అప్ అయ్యి ఆన్‌లైన్‌లో కూడా ఫుడ్ డెలివరీ చేయొచ్చు. ఫలితంగా తక్కువ ఖర్చుతో ఇంటి నుంచి మంచి ఆదాయాన్ని పొందవచ్చంటున్నారు నిపుణులు.ఈ బిజినెస్?ని కూడా కనీసం రూ.5 వేల నుంచి రూ.15 వేల ఇన్వెస్‌మెంట్‌తో స్టార్ట్ చేయొచ్చు. హ్యాండీ క్రాఫ్ట్స్, పాత వస్తువులతో డెకరేషన్ ఐటమ్స్ తయారు చేయడం అలవాటు ఉంటే దీన్ని మంచి కెరియర్ ఆప్షన్‌గా కూడా మార్చుకోవచ్చు. జ్యూవెలరీ, డెకరేషన్, సబ్బుల నుంచి పెయింటింగ్స్ వరకు అన్నింటికీ మార్కెట్?లో మంచి డిమాండ్ ఉంది. అలాగే, మీరు తయారు చేసిన ప్రొడక్ట్స్?ను ఇన్?స్టాగ్రామ్, ఫేస్?బుక్, యూట్యూబ్? వంటి సామాజిక మాధ్యమాల్లో ప్రమోట్ చేసుకోవచ్చు.సొంతగా బిజినెస్ స్టార్ట్ చేయాలనుకుంటున్నారా? - వడ్డీ లేకుండా రూ.50 వేల వరకు లోన్నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ లెర్నింగ్‌కు బాగా డిమాండ్ పెరుగుతుంది. సో దాన్ని దృష్టిలో పెట్టుకుని స్కూల్ సబ్జెక్ట్స్, మ్యూజిక్, ఫారిన్ లాంగ్వేజెస్, స్కిల్ బేస్?డ్ కోర్సులు, మోటివేషన్ వంటి టాపిక్స్?తో ఆన్?లైన్?లో ట్యూషన్స్ చెప్పవచ్చు. ఇది కూడా ఇంటి నుంచి డబ్బు సంపాదించే మంచి బిజినెస్ ఐడియా. ఇందుకోసం ఒక కంప్యూటర్, మంచి ఇంటర్నెట్ యాక్సెస్, వెబ్ క్యామ్(వీడియో కెమెరా, టీచింగ్ స్కిల్స్ ఉంటే సరిపోతుంది. వీటికోసం దాదాపు 25వేల రూపాయల వరకు ఖర్చుకావచ్చు. అంతేకాకుండా, మీరు చెప్పే అంశాలను రికార్డ్ చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం ద్వారా అదనంగా డబ్బు పొందవచ్చంటున్నారు నిపుణులు.4. వ్లాగింగ్ అండ్ ఫ్రీలాన్స్ రైటింగ్ :ఇది కూడా మంచి బిజినెస్ ఐడియా. దీనికి రూ.2 వేల నుంచి 8వేల రూపాయల వరకు పెట్టుబడి అవసరం. పేరెంటింగ్ అడ్వైసెస్, ఫుడ్ వ్లాగ్స్, లైఫ్ స్టైల్ ఇలా చాలా వాటిపై కంటెంట్ ఇవ్వొచ్చు. సొంతంగా కూడా ఇంట్లో నుంచే కొత్త కొత్త విశేషాలు, ఇంట్రెస్టింగ్ ఫ్యాక్ట్స్ వంటి అంశాలపై వీడియోలు క్రియేట్ చేయొచ్చు. వాటిని యూట్యూబ్, ఇన్?స్టాగ్రామ్, ఫేస్?బుక్ వంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో పోస్ట్ చేసి కూడా డబ్బులు సంపాదించవచ్చు.ప్రస్తుతం డే కేర్ సెంటర్స్ కూడా మంచి బిజినెస్ మార్గమని చెప్పుకోవచ్చు. దీన్ని పది వేల నుంచి ఇరవై వేల రూపాయలతో స్టార్ట్ చేయొచ్చు. ముఖ్యంగా ఈ మధ్యకాలంలో భార్యాభర్తలిద్దరూ జాబ్ చేసే కల్చర్ నడుస్తోంది. అందుకే, వారి పిల్లలను సురక్షితంగా చూసుకునే డే కేర్ సెంటర్?లో పెడుతుంటారు. ఇందుకోసం మంచి డే కేర్ సెంటర్స్?ను ఎంచుకుంటుంటారు. అయితే, మంచి హోమ్ డే కేర్ సెంటర్?ను మెయిన్?టెన్ చేస్తే ఇది కూడా మంచి బిజినెస్ అవుతుంది. ఇందులో పిల్లలు ఆడుకోవడానికి ఒక ప్లే రూమ్, వాళ్లు సేఫ్?గా ఉంటారని భరోసా ఇస్తే చాలు. ఇంటి నుంచే మంచి ఇన్?కమ్?ను జనరేట్ చేసుకోవచ్చు.ఇవేకాకుండా బ్యూటీ అండ్ లెర్నింగ్ సర్వీసులు, బొటిక్, టైలరింగ్, ఈవెంట్ ప్లానింగ్, ఆన్?లైన్ రీసెల్లింగ్ వంటి వ్యాపారాలను కూడా తక్కువ ఇన్వెస్ట్?మెంట్?తో స్టార్ట్ చేసి ఇంటి నుంచే మంచి ఆదాయాన్ని గడించవచ్చంటున్నారు నిపుణులు. అంతేకాకుండా, ప్రస్తుతం మహిళలు బిజినెస్ స్టార్ట్ చేయడానికి అవసరమైన స్కిల్స్ నేర్పించడం కోసం చాలా స్కీమ్స్ కూడా

# శ్రీలంక స్పిన్నర్ల జోరు.. అర్ధశతకంతో ఇంగ్లండ్‌ను ఆదుకున్న సాల్ట్



పొట్టి ప్రపంచకప్ సూపర్ 8 తొలి పోరులో ఇంగ్లండ్ ఆరంభంలో తడబడినా పోరాడగలిగే స్కోర్ చేసింది. శ్రీలంక స్పిన్నర్లు దునిత్ వెల్లలాగే(3-26), థీక్షణల(2-21)లు అద్భుతంగా కట్టడి చేయడంతో టాపార్డర్, మిడిలార్డర్ తేలిపోయింది. ఓవైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్(62) ఒత్తిడిలోనూ అర్ధ శతకంతో మెరిశాడు. ఆఖర్లో విల్ జాక్స్(13), జేమీ ఓవర్టన్(10 నాటౌట్)లు దూకుడుగా ఆడడంతో ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 150 పరుగులు చేసింది.నాకౌట్ దశలో శ్రీలంక స్పిన్నర్లు చెలరేగిపోయారు. పటిష్టమైన ఇంగ్లండ్ బ్యాటింగ్ లైనప్‌ను కకావికలం చేశారు. దునిత్ వెల్లలాగే(3-26) టాపార్డర్‌ను పడగొట్టి ఆరంభంలోనే దెబ్బ కొట్టాడు. డేంజరస్ జోస్ బట్లర్(7)ను వికెట్ల ముందు అతడు దొరకబుచ్చుకోగా .. కాసేపటికే జాకబ్ బెథెల్(3)ను మహీశ థీక్షణ(2-21) ఔట్ చేయడంతో పవర్ ప్లేలోనే ఇంగ్లండ్ రెండో వికెట్ కోల్పోయింది. ఫామ్‌లో ఉన్న టామ్ బ్యాంటన్(6)ను శనక రనౌట్ చేయగా.. హ్యారీ బ్రూక్(14)ను ఎల్బీగా వెనక్కి పంపిన వెల్లలాగే ఇంగ్లండ్‌ను మరింత కష్టాల్లోకి నెట్టాడు.స్పిన్ వ్యూహాన్ని ఛేదిస్తూఓ వైపు వికెట్లు పడుతున్నా ఓపెనర్ ఫిల్ సాల్ట్() పట్టుదలగా ఆడాడు. లంక స్పిన్ వ్యూహాన్ని ఛేదిస్తూ అర్ధ శతకంతో జట్టును ఆదుకున్నాడు. భారీ స్కోర్ దిశగా సాగుతున్న సాల్ట్‌ను సైతం వెల్లలాగేఔట్ చేసి పరుగుల వేగాన్ని కట్టడి చేశాడు. ఆ తర్వాత ఆల్‌రౌండర్ సామ్ కరన్(11) సైతం విఫలమవ్వగా.. విల్ జాక్స్ (13 ) బాధ్యత తీసుకున్నాడు.మధుశనక ఓవర్లో రెండు ఫోర్లతో స్కోర్ 130 దాటించాడు. కానీ, పెద్ద షాట్‌కు యత్నించి వెల్లలాగే చేతికి చిక్కాడు. ఆ తర్వాతి బంతికే ఆర్చర్ మిడ్ వికెట్‌లో హేమంత డైవింగ్ క్యాచ్‌తో వెనుదిరిగాడు. ఆఖరి ఓవర్లో జేమీ ఓవర్టన్(10 నాటౌట్) సిక్సర్ బాదగా లంకకు ఇంగ్లండ్150 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది.

# ట్వంటీ20 వరల్డ్ కప్: ఆ టాప్ టీమ్స్‌కు నో ఛాన్స్..




భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్ సూపర్ 8 రౌండ్ కు చేరుకుంది. సూపర్ 8 గ్రూప్ ఏ-లో భారత్, జింబాబ్వే, దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు ఉన్నాయి. అలాగే గ్రూప్-బీలో శ్రీలంక, పాకిస్తాన్, న్యూజీలాండ్, ఇంగ్లాండ్ జట్లు ఉన్నాయి. సూపర్ 8 రౌండ్ లో భాగంగా శనివారం (ఫిబ్రవరి21)న పాకిస్తాన్- న్యూజిలాండ్ జట్ల మధ్య జరగాల్సిన కీలక మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. దీంతో ఇరు జట్లకు చెరో పాయింట్ లభించింది. ఇక ఆదివారం (ఫిబ్రవరి 22), ఇంగ్లండ్, శ్రీలంక జట్లు అమీ తుమీ తేల్చుకోనుండగా, మరో మ్యాచ్ లో భారత్, దక్షిణాఫ్రికా జట్లు తలపడనున్నాయి. ఇలా సూపర్ 8 స్టేజ్ లో ఉన్న రెండు గ్రూపుల్లో టాప్ 2గా నిలిచిన నాలుగు జట్లకు సెమీస్ బెర్తులు ఖరారవుతాయి. ఈ క్రమంలో సెమీస్ బెర్తులపై ఒక్కొక్కరు ఒక్కో రకంగా విశ్లేషిస్తున్నారు. ఏయే జట్లు నాకౌట్ స్టేజ్ కు చేరుకుంటాయోనని అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఏఐ గ్రోక్ కూడా తన అంచనాలను చెప్పేసింది.టీ 20 ప్రపంచకప్ లో సెమీస్ కు ఏయే జట్లు చేరతాయన్న దానిపై గ్రోక్ ను ఎక్స్ లో ఓ యూజర్ ప్రశ్నించాడు. దీనిపై స్పందించిన గ్రోక్.. షాకింగ్ రిజల్ట్స్ ఇచ్చింది. సూపర్ 8లో గ్రూప్ ఏ నుంచి భారత్, వెస్టిండీస్ జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయని చెప్పిన గ్రోక్.. గ్రూప్ బీ నుంచి పాకిస్తాన్, ఇంగ్లండ్ జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయట. ఓవరాల్ గా భారత్, విండీస్, పాకిస్తాన్, ఇంగ్లండ్ నాకౌట్ రేసుకు చేరుకుంటాయని గ్రోక్ అంచనా వేసింది. అయితే ఇందులో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పేరు లేకుండడం అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. అదే సమయంలో పాకిస్తాన్ పేరు ఉండటంతో క్రికెట్ ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. అయితే పాకిస్తాన్ ఎందుకు సెమీస్ చేరుతుందో ఏఐ గ్రోక్ ఒక విశ్లేషణ కూడా ఇచ్చింది. పాకిస్తాన్ పేస్ అటాక్ బాగుందని, బ్యాటింగ్ ఆర్డర్ డెప్త్ కూడా సూపర్బ్ గా ఉందని గ్రోక్ అంచనా వేసింది. ఈ సందర్భంగా ఆసీస్ పై తాజాగా పాకిస్తాన్ సాధించిన టీ20 సిరీస్ క్లీన్ స్వీప్ ను కూడా ఏఐ గ్రోక్ గుర్తు చేసింది. మరి ఈ అంచనాలు నిజమవుతాయో? లేదో? చూడాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే.

# సఫారీలతో సమరానికి ముందు సూర్య మాస్టర్ ప్లాన్



టీ20 వరల్డ్ కప్ 2026లో అసలైన వేట మొదలైంది. లీగ్ దశలో ఆడిన అన్ని మ్యాచ్‌ల్లోనూ విజయకేతనం ఎగురవేసిన టీమిండియా, ఇప్పుడు సూపర్-8 రౌండ్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమైంది. ఆదివారం నాడు అహ్మదాబాద్ వేదికగా గత ప్రపంచకప్ రన్నరప్ సౌతాఫ్రికాతో భారత్ తన మొదటి సూపర్-8 మ్యాచ్ ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు అందరి దృష్టి, అందరి చర్చా ఒక్కరి గురించే.. ఆయనే యువ ఓపెనర్ అభిషేక్ శర్మ. లీగ్ దశలో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో డకౌట్ (సున్నా పరుగులు) అయి నిరాశపరిచిన అభిషేక్ ఫామ్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.అభిషేక్ శర్మ వరుసగా విఫలమవుతుండటంతో అభిమానులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కానీ టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాత్రం చాలా కూల్‌గా ఉన్నాడు. మ్యాచ్‌కు ముందు జరిగిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో సూర్య చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "అభిషేక్ ఫామ్ గురించి ఆందోళన పడుతున్న వారిని చూస్తేనే నాకు జాలేస్తోంది. నాకు అభిషేక్ గురించి భయం లేదు, కానీ అతడిని ఎదుర్కోబోయే ప్రత్యర్థి జట్ల గురించి మాత్రం చాలా టెన్షన్ గా ఉంది. గత ఏడాది కాలంగా అభిషేక్ జట్టు కోసం ఎంతో చేశాడు, ఇప్పుడు అతనిపై నమ్మకం ఉంచి ఆ బాకీ తీర్చుకోవాల్సిన బాధ్యత మాపై ఉంది" అని సూర్య గంభీరంగా సమాధానమిచ్చాడు.ఈ వరల్డ్ కప్ ప్రారంభానికి ముందు అభిషేక్ శర్మను భారత బ్యాటింగ్ వెన్నెముకగా భావించారు. కానీ టోర్నీ మొదలైనప్పటి నుంచి అతడిని దురదృష్టం వెంటాడుతోంది. మొదటి మ్యాచ్‌లోనే సున్నాకే వెనుదిరగడమే కాకుండా, ఆ తర్వాత తీవ్ర అనారోగ్యం పాలై రెండు రోజుల పాటు ఆసుపత్రిలో కూడా ఉండాల్సి వచ్చింది. కోలుకుని జట్టులోకి వచ్చినా తర్వాతి రెండు మ్యాచ్‌ల్లోనూ ఖాతా తెరవలేకపోయాడు. ఒకే నెలలో ఆడిన ఎనిమిది టీ20 మ్యాచ్‌ల్లో ఐదు సార్లు సున్నాకే అవుట్ కావడం ఎవరికైనా ఆందోళన కలిగించే విషయమే. కానీ కెప్టెన్ సూర్య మాత్రం అభిషేక్ ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో అన్ని విమర్శలకు చెక్ పెడతాడని నమ్ముతున్నాడు.లీగ్ దశలో పసికూనలపై గెలిచినంత సులభంగా సూపర్-8 ఉండదు. ఇక్కడ సౌతాఫ్రికా వంటి బలమైన జట్టుతో తలపడాల్సి ఉంది. ఒకవేళ సౌతాఫ్రికాతో జరిగే కీలక మ్యాచ్‌లో కూడా అభిషేక్ త్వరగా అవుట్ అయితే మాత్రం టీమిండియా చిక్కుల్లో పడటం ఖాయం. మీడియా ముందు కెప్టెన్ ఎంత ధైర్యంగా మాట్లాడినా, తెర వెనుక మాత్రం ఒత్తిడి ఉందనేది వాస్తవం. అభిషేక్ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో మళ్ళీ ఫామ్‌లోకి వస్తాడా? లేక సూర్య నమ్మకాన్ని వమ్ము చేస్తాడా? అనేది ఆదివారం తేలిపోనుంది.

# పోస్టాఫీసులో కేవలం ఏడాదికి రూ.899తో రూ.15 లక్షల ఇన్సూరెన్స్!



ప్రజలు ఆర్థికంగా సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం అనేక రకాల పథకాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా ప్రభుత్వం పోస్టల్ మెయిల్ ద్వారా అనేక రకాల పొదుపు, పెట్టుబడి పథకాలను అమలు చేస్తోంది . అయితే ప్రభుత్వం అందించే ఈ ఉత్తేజకరమైన పథకాల గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం గమనార్హం. ఈ పరిస్థితిలో ప్రభుత్వం పోస్టల్ మెయిల్ ద్వారా అందించే అద్భుతమైన ప్రమాద బీమా పథకాన్ని గురించి తెలుసుకుందాం.ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ (ఖ్రాదీ) కొత్త వ్యక్తిగత ప్రమాద బీమా పథకాలను అందిస్తోంది. ఇది చాలా తక్కువ ప్రీమియంతో పెద్ద మొత్తంలో రక్షణను అందిస్తుంది. హెల్త్ ప్లస్, ఎక్స్‌ప్రెస్ హెల్త్ ప్లస్ అనే రెండు విభాగాలలో మొత్తం మూడు పథకాలను అందిస్తున్నారు.హెల్త్ ప్లస్ ఆప్షన్ 1: ఈ పథకం రూ. 5 లక్షల బీమా రక్షణను అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే, కుటుంబానికి ఒకేసారి మొత్తం అందిస్తుంది. దీనితో పాటు పిల్లల వివాహ ఖర్చుల కోసం రూ. 50,000 అందిస్తుంది. ఏదైనా ఎముక విరిగిన సందర్భంలో రూ. 25,000 వరకు ప్రయోజనం పొందవచ్చు. ఈ పథకం కోసం వార్షిక ప్రీమియం రూ. 355 వరకు ఉంటుంది.హెల్త్ ప్లస్ ఆప్షన్ 2: ఈ పథకం రూ. 10 లక్షల బీమాను అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే కుటుంబానికి పూర్తి మొత్తం అందిస్తుంది. ఎముక పగుళ్లకు రూ. 25,000, వైద్య ఖర్చుల కోసం రూ. 1 లక్ష వరకు చెల్లిస్తారు. అంతేకాకుండా పాలసీదారుడు కోమాలోకి వెళితే మీరు పెట్టుబడి పెట్టిన మొత్తంలో 1 శాతం వరకు పొందుతారు. దీని ప్రీమియం రూ.565 వరకు ఉంటుంది.హెల్త్ ప్లస్ ఆప్షన్‌ఎ 3: ఈ పథకం రూ. 15 లక్షల వరకు బీమా కవరేజీని అందిస్తుంది. ప్రమాదంలో మరణం లేదా పూర్తి వైకల్యం సంభవిస్తే కుటుంబానికి ఒకేసారి మొత్తం అందిస్తుంది. అదనంగా పిల్లల వివాహ ఖర్చుల కోసం రూ. 50,000 అందిస్తుంది. అదనంగా ఇది ఎముక పగుళ్లు, వైద్య ఖర్చులు, కోమా, ల ఖర్చులను కూడా కవర్ చేస్తుంది. దీని వార్షిక ప్రీమియం రూ.899.

# మీరు ఎస్‌బీఐలో రూ.50 లక్షల హోమ్ లోన్ తీసుకుంటే EMI ఎంత కట్టాలి?




మీరు హోమ్ లోన్ తీసుకోవాలని ప్లాన్ చేస్తుంటే లోన్ తీసుకునే ముందు మీ ఆర్థిక సామర్థ్యాన్ని అంచనా వేయడం చాలా ముఖ్యం. రుణం నుండి ఆదాయ నిష్పత్తికి ప్రత్యేక శ్రద్ధ ఉండాలి. మీకు ఇప్పటికే కొనసాగుతున్న రుణం ఉంటే వీలైనంత వరకు దాన్ని చెల్లించి, ఆపై హోమ్ లోన్ కోసం దరఖాస్తు చేసుకోవడం తెలివైన చర్య.ఈ రోజుల్లో ఉద్యోగం చేసే వారికి ఇల్లు కొనడం అంత సులభం కాదు. చాలా సార్లు, ప్రజలు ఇల్లు కొనడానికి గృహ రుణాలపై ఆధారపడవలసి వస్తుంది. గృహ రుణం పొందడానికి మంచి క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యం. మంచి క్రెడిట్ స్కోరు తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందడానికి మీకు సహాయపడుతుంది. అయితే సిబిల్ స్కోర్ సరిగ్గా లేకుంటే లోన్ పొందడం కష్టం కావచ్చు.
దేశంలో నీటి అడుగున తొలి రోడ్డు, రైలు సొరంగం.. ఇక 6 గంటల ప్రయాణం నిమిషాల్లోనే.బేసిక్ హోమ్ లోన్ వ్యవస్థాపకుడు అతుల్ మోంగా మీడియాతో మాట్లాడుతూ, కస్టమర్ క్రెడిట్ స్కోరు అతనికి గృహ రుణం వస్తుందా లేదా అనేది నిర్ణయిస్తుందని అన్నారు. అతను రుణం పొందినట్లయితే వడ్డీ రేటు కూడా ఎక్కువగా క్రెడిట్ స్కోర్‌పై ఆధారపడి ఉంటుంది. అతని ప్రకారం, ప్రతి వ్యక్తి గృహ రుణం కోసం దరఖాస్తు చేసుకునే ముందు తన క్రెడిట్ నివేదికను తనిఖీ చేయాలి. నివేదికలో ఏదైనా లోపం లేదా వ్యత్యాసం ఉంటే, దానిని సరిదిద్దడం చాలా ముఖ్యం.దేశంలో అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ాదీ×), గృహ రుణాలపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందిస్తుంది. ఎస్‌బీఐ గృహ రుణ వడ్డీ రేట్లు ప్రస్తుతం 7.25% నుండి 8.45% వరకు ఉన్నాయి. గరిష్ఠ గృహ రుణానికి వడ్డీ రేటు 7.50% నుండి 8.70% వరకు ఉంటుంది. ఎస్‌బీఐ టాప్-అప్ లోన్ వడ్డీ రేటు 7.75% నుండి 10.50% వరకు ఉంటుంది. అయితే ఆస్తిపై రుణంపై వడ్డీ రేటు 8.95% నుండి 10.50% వరకు ఉంటుంది.ాచీూ ×అఘ్ హోమ్ టాప్-అప్ లోన్ పై వడ్డీ రేటు దాదాపు 8.10% ఉంటుంది.రూ.50 లక్షల గృహ రుణంపై జువీ× ఎంత అవుతుంది?మీరు ఎస్‌బీఐ నుండి రూ.50 లక్షల గృహ రుణాన్ని 30 సంవత్సరాల పాటు 7.25% వడ్డీ రేటుతో తీసుకుంటే మీ నెలవారీ జువీ× దాదాపు రూ.34,109 అవుతుంది. ఈ కాలంలో మీరు మొత్తం రూ.72,79,173 వడ్డీని చెల్లిస్తారు. మీరు అదే రుణాన్ని 25 సంవత్సరాలు తీసుకుంటే నెలవారీ జువీ× దాదాపు రూ.36,140 ఉంటుంది. మొత్తం వడ్డీ చెల్లింపు రూ.58,42,103 వరకు ఉంటుంది.బంగారం, వెండికి బ్రేకులు.. హైదరాబాద్‌లో తులం గోల్డ్ ఎంతంటే..అదేవిధంగా మీరు లోన్ కాలపరిమితిని 20 సంవత్సరాలకు ఉంచినట్లయితే నెలవారీ జువీ× దాదాపు రూ.39,519 ఉంటుంది. అలాగే చెల్లించాల్సిన మొత్తం వడ్డీ రూ.44,84,512 అవుతుంది. కాలపరిమితిని తక్కువగా ఉంచడం వల్ల ఈఎంఐ పెరుగుతుంది. కానీ మొత్తం వడ్డీలో పెద్ద ఆదా అవుతుంది.బ్యాంకులు సాధారణంగా కస్టమర్ నెలవారీ జీతంలో 50% వరకు జువీ×ని అనుమతిస్తాయి. అయితే మీకు ఇతర ప్రధాన రుణాలు ఏవీ కూడా ఉండకూడదు. ఈ రోజుల్లో చాలా మంది ఒకేసారి బహుళ రుణాలు తీసుకుంటారు. దీని కారణంగా వారి రుణ-ఆదాయ నిష్పత్తి మరింత దిగజారిపోతుంది. అలాగే కొత్త రుణాలు పొందడం కష్టమవుతుంది.(నోట్: ఎస్బీఐ లోన్ వడ్డీరేట్లలో తేడా ఉండవచ్చు. మీ సిబిల్, మీరు తీసుకునే మొత్తాన్ని బట్టి వడ్డీ రేట్లు, ఈఎంఐలలో మార్పులు ఉండవచ్చని గమనించండి.)

# మీ డబ్బును ఒకే బ్యాంక్‌లో పెడుతున్నారా? అయితే ఈ విషయం కచ్చితంగా తెలుసుకోండి!




మీ దగ్గర రూ.5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే దానిని ఒకే బ్యాంకులో ఖీణలు లేదా పొదుపులలో ఉంచే బదులు వివిధ బ్యాంకులలో వ్యాప్తి చేయడం సురక్షితం. ఐ×జ+జ నిబంధనల ప్రకారం.. బ్యాంకు డిఫాల్ట్ అయితే రూ.5 లక్షల వరకు మాత్రమే రక్షించబడుతుంది. చాలా మంది కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితంగా ఉంచుకోవడానికి బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) లేదా సేవింగ్స్ ఖాతా సహాయం తీసుకుంటారు. కానీ ఒక బ్యాంకు దివాలా తీసినట్లు ప్రకటించబడినా లేదా దానిపై ఏవైనా పరిమితులు విధించినా, మీ లక్షల రూపాయలు ప్రమాదంలో పడతాయని మీకు తెలుసా? ఇక్కడ ఐ×జ+జ (డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్) నియమాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.ఈ రూ.5 లక్షల సెక్యూరిటీ రూల్ ఏంటి?=దీ× అనుబంధ సంస్థ ఐ×జ+జ బ్యాంకులో ప్రతి కస్టమర్ డిపాజిట్‌పై బీమాను అందిస్తుంది. ఈ బీమా పరిమితి ఫిబ్రవరి 2020 నుండి రూ.5 లక్షలకు నిర్ణయించబడింది.మీరు బ్యాంకులో ఖీణ లేదా పొదుపు ఖాతాలో రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉంచారా? ఐ×జ+జ నియమాల ప్రకారం, బ్యాంకు దివాలా తీస్తే కేవలం రూ.5 లక్షల వరకు మాత్రమే తిరిగి వస్తుంది. మీ కష్టార్జితాన్ని రక్షించుకోవడానికి, మీ డబ్బును ఒకే బ్యాంకులో కాకుండా పలు బ్యాంకులలో విడగొట్టి పెట్టుబడి పెట్టడం ఉత్తమం. అంటే ఒక బ్యాంకు విఫలమైతే ప్రభుత్వం మీకు గరిష్టంగా రూ.5 లక్షల (అసలు ం వడ్డీతో సహా) హామీ ఇస్తుంది. మీరు అదే బ్యాంకులో రూ.5 లక్షల ఖీణ చేసి, వడ్డీతో ఆ మొత్తం రూ.5.20 లక్షలు అయ్యిందని అనుకుందాం. ఈ పరిస్థితిలో బ్యాంకు విఫలమైతే, మీకు రూ.5 లక్షలు మాత్రమే వస్తాయి, పైన పేర్కొన్న రూ.20 వేలు మునిగిపోవచ్చు.ఈ మొత్తాన్ని రెండు వేర్వేరు బ్యాంకుగా విభజించండి, ఒక్కొక్కటి రూ.2.50 లక్షలు. ఇలా చేయడం ద్వారా, మీరు రెండు బ్యాంకులలో ఒక్కొక్కరికి రూ.5 లక్షల కవర్ పొందుతారు, మీ రూ.10 లక్షల వరకు మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

# నాకు 18 ఏళ్ల వయసులోనే రెండుసార్లు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా.



స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన కేజీఎఫ్ సినిమాతో ఒక్కసారిగా రవి పేరు మారుమ్రోగింది. కన్నడ హీరో యశ్ హీరోగా నటించిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకోవడానికి రవి అందించిన సంగీతం కూడా ఒక కారణం, ముఖ్యంగా ఆయన హీరో ఎలివేషన్స్ లో ఇచ్చిన బీజీఎమ్ సినిమాకే హైలైట్ అని చెప్పాలి. కేజీఎఫ్ 1,2 సినిమాలకు రవి బస్రుర్ సంగీతం అందించారు. ఇక మొన్నామధ్య వచ్చిన సంచలన విజయం సాధించిన ప్రభాస్ సలార్ సినిమాకు కూడా రవి బస్రుర్ నే సంగీతం అందించారు. సలార్ దెబ్బకు రవి కోసం ఆఫర్స్ క్యూ కడుతున్నాయి. చాలా మంది స్టార్ హీరోలు ఆయనతో మ్యూజిక్ చేయించుకోవడం కోసం వెయిట్ చేస్తున్నారు. తాజాగా విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న కల్ట్ అనే సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఆ దర్శకుడి చేతిలో మోసపోయా.. ఏడుసార్లు అబార్షన్ చేయించాడు.. కన్నీళ్లు పెట్టుకున్న హీరోయిన్తాజాగా ఈ సినిమా టీజర్ విడుదల చేశారు. ఈ టీజర్ లాంచ్ ఈవెంట్ లో రవి బస్రూర్ మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రవి బస్రూర్ మాట్లాడుతూ.. విశ్వక్ సేన్ నేచర్‌కు ఫిదా అయిపోయా అని రవి బస్రూర్ అన్నారు. 25 ఏళ్లుగా వర్క్ చేస్తున్నాను.. రవి బస్రూర్‌ను కాదు 25 ఏళ్ల నా జర్నీని గుర్తించారు.. విశ్వక్ కోసం నేనెప్పుడూ ఉంటాను అని అన్నారు రవి బస్రూర్. అలాగే ఆయన మాట్లాడుతూ.. నాకు 18 ఏళ్ళు ఉన్నపుడు రెండుసార్లు ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించాను అని అన్నారు. రెండోసారి ఓ వ్యక్తి నన్ను సేవ్ చేసాడు.. నాకు కీబోర్డ్ కొనివ్వడంతో పాటు 35 వేలు ఇచ్చాడు.. ఆయన పేరు రవి. అందుకే నా పేరు ముందు రవి బస్రూర్ అని మార్చుకున్నాను అని అన్నారు. ఉదయ్ కిరణ్ భార్య ఇప్పుడు ఎలా ఉందో.? ఏం చేస్తుందో తెలుసా.?దీని గురించి గతంలో ఓ ఇంటర్వ్యూలో కూడా రవి బస్రూర్ మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. సినిమాల పై ఉన్న ఆసక్తితో ఇంట్లో నుంచి వచేశారట. అప్పుడు చేతిలో ఒక్క రూపాయి కూడా లేదట. అప్పటికే మూడు రోజుల నుంచి తిండి తినలేదట.. కేవలం నీళ్లు మాత్రమే తాగేవారట. అయితే ఏ గుడిలో ఏ ఈరోజు ప్రసాదం పెడతారో ఓ లిస్ట్ రాసుకొని ఉంచుకున్నారట. ఓ రోజు ఆలస్యంగా వెళ్లడంతో ఆయనకు ప్రసాదం దొరకలేదట. అప్పుడు ఓ పెద్దాయన నన్ను చూసి ఒక వ్యక్తి దగ్గరకు తీసుకువెళ్లి ఇతను బంగారపు పనులు చేస్తుంటాడు. కానీ సంగీతం అంటే పిచ్చి ఏదైనా పని ఇవ్వు అని చెప్పారు. దానితో అతను నన్ను పనిలో పెట్టుకుంటా అన్నాడు. కానీ నేను వద్దు అని అన్నాను. మరి ఏం కావాలి అని అడిగారు కీబోర్డు కొనుకుంటా ..రూ. 35 వేలు కావాలి అని చెప్పాను. ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా డబ్బులు ఇచ్చాడు. పని చేసి డబ్బులు ఇద్దువుగాని అని చెప్పాడు. అసలు పరిచయం కూడా లేని వ్యక్తి నాకు డబ్బులు ఇచ్చి ప్రోత్సహించారు. ఆయన పేరు రవి. అందుకే ఆయన పేరును నా పేరుగా పెట్టుకున్నా. ఆయన పేరు మా ఊరి పేరు కలిసి రవి బస్రుర్ అయ్యింది. నా అసలు పేరు కిరణ్.కానీ రవి బస్రుర్ అని పిలిస్తేనే సంతోషిస్తా అని గతంలో ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు రవి బస్రుర్

### 300పాటలకు డాన్స్ చేశా.. నాకు ఇష్టమైన పాట అదే..!

# రెమ్యునరేషన్ గురించి నాగ దుర్గ?




సినిమా పాటలతో పాటు ఫోక్ సాంగ్స్ కూడా విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంటున్నాయి. నిజం చెప్పాలంటే సినిమా సాంగ్స్ కు మించి ఫోక్ సాంగ్స్ పాపులర్ అవుతున్నాయి. ఇప్పటికే కొన్ని సాంగ్స్ కోట్ల కొద్దీ వ్యూస్ సొంతం చేసుకుంటున్నాయి. కేవలం తెలుగు రాష్ట్రాల్లోనే కాదు విదేశాల్లోనూ ఈ సాంగ్స్ దుమ్మురేపుతున్నాయి. సోషల్ మీడియాలో షేక్ చేస్తున్న సాంగ్స్ ఎన్నో ఉన్నాయి. అలాగే ఫోక్ సాంగ్స్ ద్వారా చాలా మంది పాపులర్ అయ్యారు. సింగర్స్‌తో పాటు డాన్సర్ కూడా మంచి క్రేజ్ సొంతం చేసుకున్నారు. వారిలో నాగ దుర్గ ఒకరు. ఈ చిన్నదానికి సినిమా హీరోయిన్స్ కు మంచి క్రేజ్ ఉంది. ఈ అమ్మడి సాంగ్స్ యూట్యూబ్ లో మిలియన్ వ్యూస్ సొంతం చేసుకుంటూ దూసుకుపోతున్నాయి. డాన్స్ తోనే కాదు చూడచక్కని రూపంతో ఆకట్టుకుంటుంది నాగ దుర్గ. ప్రస్తుతం ఫోక్ సాంగ్స్ తో పాటు పలు ఇంటర్వ్యూల్లోనూ పాల్గొంటుంది ఈ చిన్నది.ఆమె ఇప్పుడు హీరోయినా..! అప్పట్లో కుర్రాళ్లకు నిద్రపట్టకుండా చేసింది.. ఇప్పుడు ఎలా ఉందంటేకాగా గతంలో ఓ ఇంటర్వ్యూలో నాగ దుర్గ ఆసక్తికర కామెంట్స్ చేసింది. ఒక ఇంటర్వ్యూలో నాగ దుర్గ మాట్లాడుతూ.. పాటల ఎంపిక విషయంలో తాను చాలా ప్రత్యేకంగా ఉంటానని తెలిపింది. ఒక పాట చేయమని వచ్చినప్పుడు, ముందుగా దాని సాహిత్యాన్ని, అర్థాన్ని పూర్తిగా అర్థం చేసుకుంటానని.. సాహిత్యం బాగుండి, తప్పుగా ఉండకూడదని నేను అనుకుంటా అని తెలిపింది నాగ దుర్గ. తనకు అసౌకర్యంగా అనిపించే పదాలు, డబుల్ మీనింగ్ వచ్చే వాక్యాలు ఉంటే, వాటిని మార్చమని అడుగుతానని, లేదంటే అలాంటి పాటలను పూర్తిగా తిరస్కరిస్తానని స్పష్టం చెప్పుకొచ్చింది. కొన్నిసార్లు తాను నో పాటలు చాలా పెద్ద హిట్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయని, అయినా కూడా తాను ఎటువంటి బాధ లేకుండా సంతోషిస్తానని తెలిపింది. అలాగే రెమ్యూనరేషన్ గురించి మాట్లాడుతూ.ఆ తెలుగు హీరోకి మాత్రమే లిప్‌లాక్ ఇస్తా.. నాగ దుర్గ అనగానే ఒక ప్రత్యేకమైన కాస్ట్యూమ్, జ్యువెలరీ, మేకప్ అవసరమవుతాయని, అందువల్ల రెమ్యూనరేషన్ కూడా దానికి తగ్గట్టుగా ఉంటుందని చెప్పుకొచ్చింది. అయితే, పాట తనకు చాలా నచ్చితే, కొత్త ఛానెల్స్ విషయంలో రెమ్యూనరేషన్ తగ్గించుకోవడానికి కూడా సిద్ధంగా ఉంటానని తెలిపింది.. పాటపై తనకున్న మక్కువ దీనికి కారణమని ఆమె పేర్కొంది. పాటల విజయానికి తాను కేవలం ఒక యాడ్ ఆన్ మాత్రమేనని, పాటలోని సాహిత్యం, సంగీతమే అసలైన హీరో అని తెలిపింది. కొరియోగ్రాఫర్, ప్రొడక్షన్ యూనిట్, సెట్ వంటివన్నీ పాట విజయానికి అదనపు కలుపుదలలే అని ఆమె నొక్కిచెప్పారు. తాను దాదాపు 300కు పైగా ఫోక్ పాటలకు డాన్స్ చేశానని, ఇది తన కెరీర్ లో ఒక రికార్డు అని దుర్గ తెలిపింది.అలాగే తాను కెరీర్ ప్రారంభించినప్పుడు 5 మిలియన్ వ్యూస్ రావడమే గొప్పగా ఉండేదని, ఇప్పుడు 50 మిలియన్ వ్యూస్ కూడా చాలా సులువు అయిపోయాయని తెలిపింది. తాను చేసిన "శుక్రవారం మహాలక్ష్మి" అనే పాట తనకు చాలా ఇష్టమైనదని, అది ఇంకా ఎక్కువ మందికి చేరితే బాగుండునని ఆశాభావం వ్యక్తం చేసింది నాగదుర్గ.



# పిల్లల పెంపకంలో నటి స్నేహ దంపతుల 'మైండ్‌ఫుల్'

టాలీవుడ్ సీనియర్ నటి మరియు ఆమె నటుడైన భర్త అనుసరిస్తున్న 'మైండ్‌ఫుల్ పేరెంటింగ్' సూత్రాలు ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. ఆ స్టార్ దంపతుల పేరెంటింగ్ సీక్రెట్స్ తెలుసుకుందాం.. ఆమె చిరునవ్వుకు ఫిదా అవ్వని తెలుగు ప్రేక్షకులు లేరు. ఎన్నో సూపర్ హిట్ సినిమాల్లో నటించిన ఆ హోమ్లీ బ్యూటీ, 2012లో తనతో పాటు నటించిన కోలీవుడ్ నటుడిని ప్రేమించి పెళ్లి చేసుకుంది.వీరికి విహాన్ అనే కుమారుడు, ఆధ్యంత అనే కుమార్తె ఉన్నారు. షూటింగ్‌లతో ఎంత బిజీగా ఉన్నా, తమ పిల్లల భవిష్యత్తు కోసం వీరు తీసుకునే నిర్ణయాలు సామాన్య తల్లిదండ్రులకు సైతం పాఠాలు నేర్పుతున్నాయి. ఆ స్టార్ కపుల్ మరెవరో కాదు.. స్నేహ-ప్రసన్న వేంకటేశన్. పిల్లలను సెలబ్రిటీలుగా కాకుండా, బాధ్యతగల పౌరులుగా తీర్చిదిద్దేందుకు వీరు పాటిస్తున్న ఆ 'మైండ్‌ఫుల్' సూత్రాలు వివరంగా చూద్దాం..ఎంత పెద్ద ప్రాజెక్టులో ఉన్నా సరే, తమ పిల్లల కోసం సమయాన్ని కేటాయించడంలో ఈ దంపతులు అస్సలు తగ్గరు. తల్లిదండ్రుల సంరక్షణలోనే ఉన్నాం అనే భరోసా పిల్లలకు కలగాలని వారు కోరుకుంటారు. కలిసి భోజనం చేయడం, వారితో కలిసి ఆడుకోవడం, కథలు చెప్పడం వంటి చిన్న చిన్న పనులు పిల్లలతో బలమైన బంధాన్ని పెంచుతాయని స్నేహ నమ్ముతుంది. ఉద్యోగ రీత్యా ఎంత దూరం వెళ్లినా, మానసిక సాన్నిహిత్యం ఎప్పుడూ తగ్గకూడదని ఈ జంట చెబుతోంది.చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు అన్నింటిలోనూ టాపర్‌గా ఉండాలని కోరుకుంటారు. కానీ స్నేహ దంపతులు మాత్రం ఇందుకు విరుద్ధం. పిల్లల సామర్థ్యాలకు అనుగుణంగా వారిని ప్రోత్సహించాలని వారు సూచిస్తున్నారు. ఏదైనా పనిలో విజయం సాధించలేకపోతే, దానిని అధిగమించడం ఎలాగో నేర్పాలే తప్ప, తిట్టడం లేదా భయపెట్టడం చేయకూడదు. ఆందోళన, ఒత్తిడిని పిల్లలు సొంతంగా ఎలా హ్యాండిల్ చేయాలో నేర్పడం కూడా మైండ్‌ఫుల్ పేరెంటింగ్‌లో భాగమేనని వారు వివరిస్తున్నారు.తల్లిదండ్రులే తమ బెస్ట్ ఫ్రెండ్స్ అని పిల్లలు ఫీల్ అయినప్పుడే వారు ఏ విషయాన్నైనా నిర్భయంగా చెప్పగలరు. ఆ స్వేచ్ఛను పిల్లలకు కచ్చితంగా ఇవ్వాలని ప్రసన్న కోరుకుంటారు. ఇంట్లో భయం కంటే స్నేహపూర్వక వాతావరణం ఉంటేనే పిల్లలు మానసికంగా దృఢంగా పెరుగుతారు. అదే సమయంలో విలువలు నేర్పించాల్సిన బాధ్యత కూడా తల్లిదండ్రులపైనే ఉందని వారు నొక్కి చెబుతున్నారు. స్టార్ హోదా ఉన్నా, సాదాసీదాగా ఉంటూ పిల్లల ఎదుగుదలలో భాగస్వాములవుతున్న స్నేహ-ప్రసన్న దంపతులు నిజంగా గ్రేట్ కదా!

# బీపీ చెక్ చేస్తే 220/190 రానా బ్లడ్ ప్రెజర్ చూసి డాక్టర్లే స్టన్




నటుడు, నిర్మాత రానా.. తెలుగునాట మాత్రమే కాదు దేశమంతటా పాపులర్. భాషాబేధం లేకుండా మంచి రోల్స్ వస్తే చాలు.. ఏ భాషలో అయినా నటిస్తాడు దగ్గుబాటివారబ్బాయి. అయితే రానా రియల్ లైఫ్ ఫైటర్. అతనికి ఒకప్పుడు కుడి కన్ను చూపు పూర్తిగా కనిపించదు. తన కుడి కంటికి చూపు లేదని, దాని ద్వారా తాను చూడలేనని ఆయనే ఓ సందర్భంలో తెలిపారు. ఇది చాలామందికి తెలియదని, తనది డోనర్ కన్ను అని వివరించారు. ఎవరో మరణించిన తర్వాత వారి కంటిని తనకు దానం చేశారని రానా చెప్పుకొచ్చాడు. చిన్నతనంలోనే తనకు ౫ం ప్రసాద్ ఆసుపత్రిలో ఈ ఆపరేషన్ జరిగిందని గుర్తు చేసుకున్నారు.నటుడు రానా దగ్గుబాటి కంటి సమస్య గురించి డా. కాసు ప్రసాద్ రెడ్డి వివరంగా వెల్లడించారు. రానాకు కెరటోకోనస్ అనే అరుదైన కండిషన్ ఉందని, దీనివల్ల కనుగుడ్డులోని నల్లగుడ్డుపై ఉన్న పొర గుండ్రంగా ఉండకుండా శంకువు ఆకారంలోకి (ఎశీఅఱఝశ్రీ) మారుతుందని వివరించారు. ఈ కండిషన్ కొన్ని కుటుంబాలలో పుట్టుకతోనే వస్తుందని, తాను రానాకు చికిత్స చేసి దృష్టిని మెరుగుపరిచానని చెప్పారు. రానా ఈ సమస్య గురించి వేము సైతం కార్యక్రమంలో బహిరంగంగా మాట్లాడటం ఆయన గొప్పతనానికి నిదర్శనమని, అందుకే ఆయన్ను రియల్ టైం హీరో అని ప్రశంసించారు. రానాకు కంటిచూపుకు ఇప్పుడు ఎటువంటి సమస్య లేదని, కాంటాక్ట్ లెన్స్ ధరించడం ద్వారా స్పష్టంగా చూడగలుగుతున్నారని తెలిపారు.రానా దగ్గుబాటి తన జీవితంలో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన ఆరోగ్య సవాలును సామ్ జామ్ టాక్ షోలో పంచుకున్నారు. 2018లో జరిగిన ఈ సంఘటన తనను, తన కుటుంబ సభ్యులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన గుర్తుచేసుకున్నారు. ఒక సాధారణ కంటి సర్జరీ కోసం వెళ్లినప్పుడు, అనూహ్యంగా తన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్న తీరు, దాని పర్యవసానాలు రానా జీవితాన్ని పూర్తిగా మార్చేశాయి. 2018లో ఒక కుటుంబ విహారయాత్ర నుంచి తిరిగి వచ్చిన తర్వాత, రానా ఒక చిన్న కంటి సర్జరీ (లేసిక్) చేయించుకోవడానికి సిద్ధమయ్యారు. సినిమా షూటింగ్ కోసం ప్రత్యేకమైన లెన్స్ ధరించాల్సి రావడం వల్ల ఈ సర్జరీ అవసరమైంది. అయితే, ఆ సర్జరీకి ముందు జరిపిన సాధారణ ఆరోగ్య పరీక్షలలో షాకింగ్ విషయాలు బయటపడ్డాయి. డాక్టర్లు ఆయన రక్తపోటును తనిఖీ చేయగా, అది 220/190గా నమోదైంది. ఇది సాధారణ రక్తపోటు (120/80) కంటే రెండు నుంచి మూడు రెట్లు ఎక్కువ. అప్పటివరకు పూర్తి ఆరోగ్యంగా, చురుకుగా ఉన్నానని భావించిన రానా, థాయ్‌ల్యాండ్ అడవుల్లో దూకుతూ, చెట్లపై తిరుగుతూ వచ్చిన అనుభవాన్ని చెబుతూ, తన రక్తపోటు ఇంత ఎక్కువగా ఉండటం పట్ల ఆశ్చర్యం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని వైద్యులు ఆ రోజంతా అనేక పరీక్షలు నిర్వహించినప్పటికీ, రానాకు ఉన్న అసలు సమస్యను గుర్తించలేకపోయారు. ఆయన ఆరోగ్యంగా ఉన్నట్లు కనిపించడం, రక్తపోటు ఇంత అధికంగా ఉండటం అనే ఈ రెండు విరుద్ధమైన విషయాలను డాక్టర్లు అర్థం చేసుకోలేకపోయారు. ఈ పరిస్థితిలో రానా, తన తండ్రితో కలిసి మరింత నిపుణులైన వైద్య సలహా కోసం అమెరికాకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలో ఎక్కడ కూడా సమాధానాలు దొరకనప్పుడు, మేయో క్లినిక్‌కి వెళ్తారని, అక్కడ సమస్యకు పరిష్కారం లభిస్తుందని విని, వారు మేయో క్లినిక్‌కు బయలుదేరారు. అమెరికాలోని మేయో క్లినిక్‌లో మూడు రోజుల పాటు విస్తృతమైన పరీక్షలు జరిగాయి. అక్కడ డా. శాంతి స్వరూప్ వేగే అనే డాక్టర్ రానా ఆరోగ్య పరిస్థితిని స్పష్టంగా వివరించారు. రానాకు పుట్టుకతోనే అధిక రక్తపోటు (దీశీతీఅ ఎఎజూవతీవఅంఱజవ) ఉందని, అయితే ఇది ఎప్పుడూ గుర్తించబడలేదని తెలిపారు. ఈ దీర్ఘకాలిక సమస్య వల్ల ఆయన గుండె చుట్టూ కాల్షియం పేరుకుపోయిందని, మూత్రపిండాలు దెబ్బతిన్నాయని వైద్యులు నిర్ధారించారు.ఇంకా ఆందోళన కలిగించే విషయం ఏమిటంటే, సరైన సమయంలో ఈ సమస్యను గుర్తించి చికిత్స చేయకపోతే, ఆరు నెలల నుంచి ఒక సంవత్సరంలోపు స్ట్రోక్ లేదా హెమరేజ్ వచ్చే అవకాశం 70% ఉందని, లేదా మరణించే అవకాశం 30% ఉందని ఆయనకు తెలియజేశారు. ఈ తీవ్రమైన నిజాన్ని విన్న రానా, తన జీవిత దిశను మార్చుకోవాల్సిన అవసరాన్ని గ్రహించారు. అప్పటివరకు తాను అనుభవించిన విలాసవంతమైన జీవనశైలిని తక్షణమే విడిచిపెట్టాలని డాక్టర్లు సూచించారు. మద్యపానం, ధూమపానం పూర్తిగా మానేయాలని, ఉప్పు, మాంసం తినకూడదని, ఆహారాన్ని చాలా తక్కువ పరిమాణంలో తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆహార ప్రియుడైన రానాకు ఇది ఎంతో కష్టమైనప్పటికీ, ఒక్క రాత్రిలో తన అలవాట్లను పూర్తిగా మార్చుకున్నారు. త్వరగా నిద్రపోవడం, త్వరగా లేవడం, యోగా చేయడం వంటివి దినచర్యలో భాగం చేసుకున్నారు. తన చుట్టూ ఉన్న కుటుంబ సభ్యులు, స్నేహితులు ఆందోళన చెందుతున్నప్పటికీ, రానా మాత్రం ధైర్యంగా "నేను బాగానే ఉన్నాను" అంటూ అందరికీ ధైర్యం చెప్పారు. ఈ కష్టకాలంలో ఆయన ప్రదర్శించిన దృఢ సంకల్పం, జీవితం పట్ల ఆయనకున్న నిబద్ధత అందరికీ ఆదర్శప్రాయం.



# వరుసగా ఫ్లాప్స్.. అయినా తగ్గని క్రేజ్..! ఇప్పుడు స్టార్ హీరో సినిమాలో ఛాన్స్..

సినిమా ఇండస్ట్రీలో రాణించడం అంత ఈజీ కాదు. ఎంతో మంది స్టార్ డమ్ కోసం కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. ముఖ్యంగా హీరోయిన్స్.. అందాల భామలు చాలా మంది స్టార్ డమ్ కోసం బిగ్ ఆఫర్స్ కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నారు. చాలా మంది హీరోయిన్స్ వరుస ఫ్లాప్స్ కారణంగా ఇప్పుడు కనిపించకుండా మాయమైన హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ స్టార్ హీరోయిన్ ఒకరు. అందానికి ఆధార్ కార్డులా ఉండే ఈ చిన్నది.. అలాగే ఆఫర్స్ కూడా ఫుల్.. కానీ అదృష్టం లేదు.. చేసిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. అయినా కూడా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌లు అందుకుంటుంది. ఇప్పుడు ఈ అమ్మడికి మరో గోల్డెన్ ఛాన్స్ అందుకుంది.. ఇంతకూ ఆమె ఎవరో తెలుసా.? టాలీవుడ్ లో తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్ గా మారిన ముద్దుగుమ్మల్లో పూజాహెగ్డే ఒకరు. బుట్టబొమ్మ పూజా హెగ్డే.. పాపం ఈ ముద్దుగుమ్మకు అదృష్టం కలిసి రావడం లేదు. ఏ సినిమా చేసిన అది ఫ్లాప్ అవుతుంది. స్పెషల్ సాంగ్ చేసినా కూడా ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది. రీసెంట్ డేస్‌లో ఈ అమ్మడు నటించిన సినిమాలన్నీ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొడుతున్నాయి. ఏ భాషలో నటించినా ఆ సినిమాలు హిట్ అవడం లేదు.. గత కొద్దిరోజులుగా పూజా హెగ్డే నటించిన సినిమాలన్నీ నిరాశపరిచాయి.అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, మహేష్ బాబు, ప్రభాస్, రామ్ చరణ్, పవన్ కళ్యాణ్ తదితర తెలుగు స్టార్ నటులందరితోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. అయితే వరుస హిట్లే కాదు.. ఆ తర్వాత వచ్చిన ఫ్లాపులు అమ్మాడి కెరీర్ ను అయోమయంలో పడింది. తెలుగు, తమిళంలో అవకాశాలు తగ్గిపోవడంతో బాలీవుడ్ షిఫ్ట్ అయ్యింది. కానీ అక్కడ కూడా సక్సెస్ కాలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడికి బంపర్ వచ్చిందని తెలుస్తుంది. ప్రస్తుతం పూజ దళపతి విజయ్ తో జన నయగన్ అనే సినిమాలో నటిస్తుంది. అలాగే సూపర్ స్టార్ రజినీకాంత్ సినిమాలో ఛాన్స్ కొట్టేసిందని తెలుస్తుంది. రజనీకాంత్ తాజాగా ఆయన 173వ చిత్రంలో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ సినిమాకు సిబి చక్రవర్తి దర్శకత్వం వహిస్తున్నారు. హెగ్డే ఛాన్స్ అందుకుందని తెలుస్తుంది. పూజాతో పాటు ప్రియాంక మోహన్ కూడా నటించబోతున్నట్లు టాక్ వినిపిస్తుంది.

# కూతురిని పరిచయం చేసిన బిగ్ బాస్ అర్జున్ అంబటి.



అర్జున్ అంబటి.. బుల్లితెర ఆడియెన్స్ కు ఈ నటుడి గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. పలు సూపర్ హిట్ సీరియల్స్ లో నటించిన ఈ యాక్టర్ సినిమాల్లోనూ తళుక్కుమంటున్నాడు. అర్ధనారి, అశ్వమేధం, పరమసోపానం, సుందరి వంటి సినిమాల్లో కీలక పాత్రలు పోషించాడు అర్జున్. ఇక బిగ్ బాస్ సీజన్ 7 కంటెస్టెంట్ గా కూడా పార్టిసిపేట్ చేశాడీ ట్యాలెంటెడ్ యాక్టర్. ప్రస్తుతం పలు టీవీ షోల్లో పార్టిసిపేట్ చేస్తూ బుల్లితెర ఆడియెన్స్ కు బోలెడంత ఎంటర్ టైన్మెంట్ అందిస్తున్నాడు అర్జున్. సినిమాలు, టీవీ షోస్ సంగతి పక్కన పెడితే.. ఈ నటుడు సురేఖ అనే అమ్మాయిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఒక కుమార్తె కూడా ఉంది. ఈ చిన్నారికి అర్క అని నామకరణం కూడా చేశారు. అయితే కూతురు పుట్టిందన్న విషయాన్ని చెప్పినప్పటికీ ఇప్పటివరకు తన కుమార్తె ఫేస్ ను ఇప్పటివరకు చూపించలేదు అర్జున్ దంపతులు. తాజాగా అర్జున్ భార్య సురేఖ తన కూతురితో కలిసి దిగిన ఫొటోలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. దీంతో ప్రస్తుతం ఈ ఫొటోలు కాస్త వైరల్ అవుతున్నాయి.అర్జున్ అంబటి- సురేఖ దంపతులు ఇటీవలే ఏడవ వివాహ వార్షికోత్సవం జరుపుకొన్నారు. ఈ శుభదినం సందర్భంగా తమ కుమార్తెను అభిమానులకు పరిచయం చేశారీ లవ్లీ కపుల్. ఇదే క్రమంలో ఒక ఎమోషనల్ నోట్ కూడా షేర్ చేశారు..'నిర్ణయం తీసుకున్నాం. కష్టసుఖాలలో ఒకరికి ఒకరు తోడుగా నిలిచి ముందుకు నడిచాం.

Edited,Printed,Published and Owend by CHITLA DIVYA ,Printed at POTHUGANTI RACHANA , G2, TSRINIVAS, ROAD NO : 4 , RANGAREDDY , Hyderabad- 500035 . Published at H.NO : 177/P , PLOT NO : 402 ANJAMMA RESIDENCY , MANIKONDA , Hyderabad - 500089, Telangana. Editor : CHITLA VIJAYKUMAR REDDY , RNI : TGTEL/26/A0153 e-mail : bhavishyatprajapalana@gmail.com , Cell : 81061 86888

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
సోమవారం, ఫిబ్రవరి 23, 2026 పేజీలు : 08

**మంచిమాట**

కుళ్ళిన పండ్ల మధ్య మంచి పండును ఉంచితే అది కూడా చెడిపోతుంది. చుట్టూ చెడ్డ మనుషులు ఉంటే మనిషి పరిస్థితి కూడా అంతే.

# గోదావరి జలాలపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ


## దేవదుల ప్రాజెక్టు పనులపై సీఎం సమీక్ష

### తెలంగాణ నీటి హక్కులు కాపాడుతామని స్పష్టం

### రెండేళ్లలో ప్రాజెక్టు పూర్తి చేయడమే లక్ష్యం




**హైదరాబాద్,ఫిబ్రవరి 23,**
రేవంత్ రెడ్డి గోదావరి నది జలాల వినియోగం, వాటిపై తలెత్తిన వివాదాలు, సాగు ప్రాజెక్టుల నిర్మాణంపై శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఒకరోజు సమగ్ర చర్చ నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి గోదావరి నది మరియు కృష్ణా నది జలాల్లో ఉన్న హక్కులను కాపాడుతామని, ఆ విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలు అవసరం లేదని పునరుద్ఘాటించారు.ములుగు జిల్లాలోని కన్నాయిగూడెం మండలం పరిధిలో ఉన్న జే.చుక్కరావు దేవదుల ఎత్తిపోతల పథకం పంప్ హౌస్‌ను ఆదివారం ముఖ్యమంత్రి పరిశీలించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దనసరి అనసూయ (సీతక్క), పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. ఇంటెక్ పాయింట్ వద్ద మోటార్లను పరిశీలించిన అనంతరం ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.
అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర నీటి హక్కులను కాపాడే విషయంలో ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నికర జలాలు, మిగులు జలాలు, వరద జలాలపై తెలంగాణకు ఉన్న హక్కులను సమర్థంగా వినియోగించుకుంటామని పేర్కొన్నారు. గత పదేళ్లలో ప్రాజెక్టులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి ఉంటే 967 టీఎంసీల నీటిని వినియోగంలోకి తెచ్చుకునే అవకాశం ఉండేదన్నారు. 2001లో ప్రారంభమైన దేవదుల ప్రాజెక్టు ఇంకా పూర్తికాకపోవడం బాధాకరమని, సమీక్షించి వచ్చే రెండేళ్లలో పూర్తి చేయాలని ప్రభుత్వం సంకల్పించిందన్నారు.
ప్రాజెక్టు పనులకు అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. పనులు ఆలస్యం కావడంతో అంచనాలు పెరుగుతున్నాయని అధికారులు చెప్పారని, ఈ విధానానికి ముగింపు పలకాలని సూచించారు. సవరించిన అంచనాలను మంత్రివర్గం ఆమోదంతో వెంటనే అమలు చేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.
తుమ్మిడిహెట్టి నుంచి భద్రాచలం వరకు ఉన్న ప్రాజెక్టులన్నింటిపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించి వాటిని దశలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నుంచి ఒక్క చుక్క నీటిని ఎత్తిపోకుండానే రాష్ట్రంలో అధిక దిగుబడి సాధించామని వ్యాఖ్యానించారు. గోదావరి జలాల అంశంపై శాసనసభలో చర్చించి ప్రతిపక్ష సూచనలను స్వీకరిస్తామని తెలిపారు.
కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన మేడిగడ్డ బ్యారేజ్, అన్నారం బ్యారేజ్, సుందిళ్ల బ్యారేజ్లు తెలంగాణ ప్రజల ఆస్తులని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా ప్రజలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.



# కుమ్మెర మల్లన్న జాతరలో విషాదం


**- కుల వివక్ష దాడిలో పసిబిడ్డ మృతి - రజక కుటుంబంపై దాడి ఘటన - ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజాసంఘాలు**

**హైదరాబాద్ ఫిబ్రవరి 22 :**నాగర్‌కర్నూల్ జిల్లాలో జాతర సందర్భంగా చోటుచేసుకున్న పసిబిడ్డ మృతి ఘటనపై తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ ఘటనపై కల్వకుంట్ల కవిత స్పందిస్తూ బాధిత కుటుంబానికి న్యాయం జరగాలని కోరారు.తెలంగాణ జాగృతి అధ్యక్షురాలైన కవిత, నాగర్‌కర్నూల్ జిల్లాలోని కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్ష కారణంగా రజక కుటుంబంపై జరిగిన దాడి అమానుషమని పేర్కొన్నట్లు సమాచారం. జాతరకు వెళ్లిన గణేశ్, మౌనిక దంపతులు, వారి రెండు నెలల పసిబిడ్డతో పాటు కుటుంబ సభ్యులపై దాడి జరిగినట్లు బాధితులు వెల్లడించినట్టు తెలుస్తోంది. ఈ ఘటనలో పసిబిడ్డ ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదకరమని ఆమె అభిప్రాయపడ్డారని సమాచారం.బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ ద్వారా మాట్లాడిన కవిత వారికి ధైర్యం చెప్పినట్లు తెలుస్తోంది. నిందితులపై సరైన చర్యలు తీసుకోవాలనే అంశంపై బాధితులు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం.అనంతరం జిల్లా పోలీసు అధికారులతో మాట్లాడిన కవిత, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిసింది. బాధితులకు న్యాయం చేస్తామని పోలీసులు హామీ ఇచ్చినట్లు సమాచారం.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



## రంగారెడ్డి



## 'మేం అంత్యక్రియలు చెయ్యం - మా సోదరి తిరిగి బతుకుతుంది' : మరణించిన అక్క మృతదేహంతో ప్రార్థనలు

**హైదరాబాద్ :** ఉన్నత చదవులు చదివారు. ఉన్నత స్థితిలోనే జీవిస్తున్నారు. మెట్రో నగరం నడిబొడ్డున నివాసం. సాంకేతికకు చిరునామాగా ఉండే ఐటీ సెక్టార్‌కు అతి సమీపంలోనే ఉంటున్నారు. నైట్ పార్టీలు, పబ్‌కల్చర్ పక్కనే బతుకుతున్నా, ఇప్పటికీ మూఢనమ్మకాలను మాత్రం వీడలేదు. చుట్టూ ఉన్న సమాజానికి అతీతంగా ఉన్న వారి ప్రవర్తన చూసి ఇరుగుపొరుగు వారే ఆశ్చర్యపోయారు. ఇదేంటని ప్రశ్నిస్తే మా ఇల్లు మా ఇష్టమంటూ దబాయించారు. ఇంతకీ వారు చేసిన పనేంటి? వారి వల్ల ఇరుగుపొరుగు వారికి వచ్చిన ఇబ్బందేంటి? ఇంతకీ వాళ్లు ఇంట్లో ఏం చేశారు?ఆ ఇంట్లో ఇద్దరు అక్కలతో కలిసి ఓ తమ్ముడు నివాసముంటున్నాడు. ముగ్గురు ఎప్పుడూ ఎవరితోనూ మాట్లాడరు. అందరికీ 4 పదులపైనే వయస్సు. ఎవరికీ పెళ్లిళ్లు కాలేదు. తమ పనేదో తాము చేసుకుంటూ ఉంటారు. ఎవరింటికి వెళ్లరు. ఎవరినీ వాళ్ల ఇంట్లోకి రానివ్వరు. చుట్టుపక్కల వారంతా వాళ్లు అదో టైప్ అని ఇన్నాళ్లూ సరిపెట్టుకున్నారు. కానీ ఇప్పుడు వాళ్లు చేస్తున్న పనిని మాత్రం చూస్తూ ఊరుకోలేకపోయారు. ఇది తప్పని చెప్పి చూశారు. ఇలా చేయకూడదని చెప్పారు. వింటే కదా! మీరెవరు మాకు చెప్పేదని ఎదురుతిరిగారు. దీంతో చేసేది లేక స్థానికులు పోలీసులను ఆశ్రయించారు. వాళ్లు వచ్చి నచ్చజెప్పాలని చూసినా ససేమిరా అన్నారు. ఇలా అయితే మాస్టైయిల్‌లో చెప్పాల్సి ఉంటుందని హెచ్చరించడంతో దారికొచ్చారు. మరి పోలీసులకే కోపం తెప్పించేలా ఆ అక్కా, తమ్ముడు చేసిన పనేంటి? ఇన్నాళ్లు వాళ్లు ఏం చేసినా నోరుమెదపని చుట్టుపక్కల వాళ్లు, ఇప్పుడెందుకు అభ్యంతరం చెప్పారు?సోదరి తిరిగి బతికి వస్తుందని : మూఢనమ్మకాలు మనుషులను మరింత మూఢత్వంలోకి నెట్టేస్తున్నాయి. చనిపోయిన వారు దేవుడి అనుగ్రహంతో తిరిగి బతికేస్తారని నమ్మి ఓ కుటుంబం మృతదేహంతో మూడు రోజుల పాటు ఇంట్లోనే శాంతి పూజలు చేస్తూ ఉండిపోయింది. ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో ఇరుగు పొరుగు వారు అంత్యక్రియలు ఎప్పుడు చేస్తారని ప్రశ్నించగా, తాము అలాంటివి చేయమని, మా సోదరి తిరిగి బతికి వస్తుందని చెప్పడం చూసి వారంతా అవాక్కయ్యారు. వారి వ్యవహార శైలి మొదటి నుంచి చూస్తున్న స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి తమదైన శైలిలో హెచ్చరించడంతో చివరికి చేసేది లేక మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించిన ఘటన హైదరాబాద్ కూకట్‌పల్లిలో జరిగింది.ఏపీలోని కైకలూరుకు చెందిన ఏసురత్నం కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. కూకట్‌పల్లి వివేకానందనగర్‌లోని శ్రీసాయి భరద్వాజ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తోంది. ఏసురత్నంతో పాట ఎప్పుడూ దేవుడ్ని పూజిస్తూ ఇంట్లోనే ప్రార్థనలు చేసేవారు. ఎవరితోనూ ఆయన భార్య చనిపోవడంతో ఆయన పిల్లలు 50 ఏళ్ల సునీత, 45 ఏళ్ల శైలజ, 40 ఏళ్ల అభిరామ్ మాత్రమే ఆ ఇంట్లో ఉంటున్నారు. వీరి ముగ్గురికి వివాహాలు కాలేదు.

ఇంట్లోనే ప్రార్థనలు చేస్తూ : ఎప్పుడూ దేవుడ్ని పూజిస్తూ ఇంట్లోనే ప్రార్థనలు చేసేవారు. ఎవరితోనూ పెద్దగా కలిసేవారు కాదు. అయితే కొన్నిరోజుల క్రితం శైలజ అనారోగ్యంతో ఆస్పత్రిలో కన్నుమూసింది. అక్క మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చిన అభిరామ్ నాలుగు రోజుల పాటు ఇంట్లోనే పెద్దక్కతో కలిసి శాంతి ప్రార్థనలు చేస్తున్నాడు. అంత్యక్రియలు చేయకపోవడంతో అనుమానం వచ్చి స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి తలుపుతట్టినా వారు పట్టించుకోలేదు.మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతోనే : మృతదేహాన్ని ఇక్కడే ఉంచుతామని మొండికేశారు. మీరు అంత్యక్రియలు చేయకపోతే మృతదేహాన్ని మున్సిపాలిటీ వాళ్లకు అప్పగిస్తామని పోలీసులు హెచ్చరించడంతో అక్క, సోదరుడు కలిసి శైలజ మృతదేహాన్ని కైకలూరు

# నిందితులకు కఠిన శిక్ష విధించాలి

**పీవైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, సిద్దూ**



**నారాయణపేట న్యూ టౌన్, ఫిబ్రవరి 22 :** నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో జరిగిన కుల అహంకార చర్యలకు పాల్పడిన నిందితులను వెంటనే శిక్షించాలని పీ వైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ప్రతాప్, సి ద్ధు డిమాండ్ చేశారు. స్థానిక పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడారు. టికెట్ లేకుండా గుడిలోకి ప్ర వేశించిన కారణంగా చాకలి కులస్థులైన గణేష్, చంద్రకళ, మౌనికలపై అదే సర్పంచ్ తుకారాం రెడ్డి, సతీష్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మధురెడ్డి వర్గం అంతా దుర్భాషలాడి, వారిపై కిరాతంగా దాడి చేసి, మూడు నెలల పసిబిడ్డను చంపడం ఘో రమన్నారు. రెడ్డీల దురహంకార ఘటనలు త మ శాఖ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ఘటన జరిగిన నాలుగు రోజులైనా నిందితులను అరె స్టు చేయకపోవడం, బాధిత కుటుంబీకులపైనే కేసులు పెట్టి, అగ్రవర్ణాలకు కొమ్ముకాస్తున్న పో లీసు వ్యవస్థ దుర్మార్గమైనదన్నారు. బాధ్యతా రహితంగా వ్యవహరించిన స్థానిక పోలీసులను వెంటనే విధుల నుంచి తొలగించాలని డి మాండ్ చేశారు.

పసిబిడ్డ ప్రాణాలు తీసిన వారిని కఠినంగా శిక్షించాలిధన్వాడ,: బహుజనుల ప్రాణాలకు రక్షణ లేదని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు బొదిగెల శ్రీని వాస్ ఆదివారం ఒక ప్రకటనలో విమర్శించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర గ్రామంలో మూ డు నెలల బీసీ చాకలి బిడ్డ ప్రాణాలు బలిగొన్న ఆధిపత్యవర్గాల వారిని కఠినంగా శిక్షించాలని, పాలన చేతకాకుంటే ముఖ్యమంత్రి రాజీనమా చేయాలని డిమాండ్ చేశారు.

రాస్తారోకోస్థానికంగా రజక సంఘం ఆధ్వర్యంలో ఆది వారం ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహిం చారు. కుమ్మెర మల్లన్న జాతరలో కుల వివక్షతో దంపతులపై అకారణంగా దాడిచేసి, చిన్నారి మృతికి కారకులైన వారిని వెంటనే శిక్షించాలని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, బాలయ్య, భాస్కర్, బాల్‌రాజ్, కృష్ణయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


# అధికారుల నిర్లక్ష్యం..అన్నదాతలకు నష్టం



**జైనూర్/సిర్పూర్(యు) ఫిబ్రవరి 22 :** కష్టపడి పండించిన పంటనే విక్రయించేందుకు రైతులు అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది. ఈ క్రాప్‌లో నమోదై ఉంటేనే మద్దతు ధరతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించుకోవచ్చు. కానీ వ్యవసాయ వ్యవసాయ అధికారులు నిర్లక్ష్యం కారణంగా సాగవుతున్న పంటలకు, నమోదవుతున్న విస్తీర్ణానికి భారీ వ్యత్యాసాలు ఉంటున్నాయి. వానాకాలానికి సంబంధించి ఈ క్రాప్‌లో పంట వివరాలు సరిగా లేక రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద ఆవస్థలు పడ్డారు. చాల మంది పేర్లు లేక వ్యాపారులకు తక్కువ ధరకే అమ్ముకొని నష్ట పోయారు. జిల్లాలోని ఏజెన్సీ గ్రామాల్లో ఈ సమస్య ఎవక్కువగా ఉంటుంది. పంటలు సాగు చేస్తున్న సమయంలో అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి ఏ పంట ఎంత విస్తీర్ణంలో వేశారనే వివరాలను ఈ క్రాప్‌లో నమోదు చేయాలి. కానీ వారు క్షేత్ర స్థాయికి వెళ్ల లేక కార్యాలయం నుంచే వివరాలు నమోదు చేసుకుంటున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొంత మంది ఏఈవోలు గ్రామాల్లో తమకు తెలిసిన వారికి పనులు అప్పగించి వారానికి రెండు, మూడు రోజులు కార్యాలయాలకు రాక పోకలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. వానాకాలం సీజనులో చాల మంది రైతుల పేర్ల మీదుగా పంట ఒకటైతే మరొ కటి నమోదైన సందర్భాలు ఉన్నాయి. జిల్లాలో రైతులు మొక్కజొన్న దాదాపు 80 వేల ఎకరాల్లో సాగు చేశారు. ఈ క్రాప్‌లో మాత్రం తక్కువగా(50 వేల కంటే తక్కువ) కనిపించింది. దీంతో సాగుదారులు పంటను కొనుగోలు కేంద్రాల్లో విక్రయించేందుకు అవస్థలు ఎదుర్కొన్నారు. మరి కొందరికి తమ పేరు మీదుగా మొక్కజొన్నకు బదులుగా పత్తి నమోదైంది. జిల్లాలో ప్రస్తుతం సాగవవుతున్న యాసంగి పంటల విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పంటల వివరాలు, విస్తీర్ణం కచ్చితంగా నమోదు చేయాలని రైతులు కోరుతున్నారు.జాగ్రత్తలు తీసుకుంటాం..ఆనంద్‌రావ్, ఏవో, సిర్పూర్(యు)పంటల నమోదులో పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటా. వానాకాలం ఈ క్రాప్ నమోదులో అక్కడక్కడ కొన్ని పొరపాట్లు జరిగి ఉండొచ్చు. అలా కాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటాం. గ్రామాల్లో తిరిగి పంటల నమోదు ప్రక్రియ చేపట్టాలని ఇది వరకే ఏఈవోలకు స్పష్టంగా ఆదేశాలిచ్చాం. రైతులకు న్యాయం జరిగేలా చూస్తాం. పంటల నమోదులో తప్పులు దొర్లితే కఠిన చర్యలు తీసుకుంటాం

# రంగారెడ్డి జిల్లాలో విషాదం.. సంపులో పడి బాలిక మృతి

**హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లాలో(విషాదం చోటు చేసుకుంది. నీటి సంపులో పడి బాలిక మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన మంచాల మండలం తాళ్లపల్లిగూడలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన మిల్కీ అనే (9) బాలిక ఆడుకుంటూ వెళ్లి ఇంటి పక్కనే ఉన్న నీటి సంపులో పడి మృతి చెందింది.అప్పటి వరకు కండ్ల ముందే ఆడుతూ పాడుతూ



తిరిగిన బిడ్డ విగతజీవిగా సంపులో తేలియాడటంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

## హైదరాబాద్



# సీఎం రేవంత్ రెడ్డికి అరుదైన ఆహ్వానం.. ఇండియా నుంచి ఆయన ఒక్కరే



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మక హార్వర్డ్ యూనివర్సిటీ నుంచి అరుదైన ఆహ్వానం అందుకున్నారు. ఆ వర్సిటీ కెన్నెడీ స్కూల్ తొలిసారిగా ఏఐ పాలసీ సింపోజియం నిర్వహిస్తుండగా.. ఇందులో ప్రసంగించాలని సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం పంపింది. మార్చి 27న ఈ కార్యక్రమం జరుగనుంది. ఇండియా నుంచి ఈ ఆహ్వానం అందుకున్నది రేవంత్ రెడ్డి ఒక్కరే కావడం విశేషం. ఈ సింపోజియంలో “మౌలిక సదుపాయాలు, కంప్యూట్ శక్తిగా ఏఐ.. జీవన సామర్థ్యం, శ్రామిక శక్తిపై ప్రభావం అనే అంశంపై ప్రసంగించాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.డేటా సెంటర్లు, ఎనర్జీ సిస్టమ్స్, కంప్యూట్ కారిడార్ల ప్రభావంపై ఈ సింపోజియంలో ప్రధానంగా చర్చ జరగనుంది. ఇదిలా ఉండగా, ఏఐ ఎకోసిస్టమ్, ఏఐ సిటీ అభివృద్ధి లక్ష్యంతో తెలంగాణ సర్కారు అనుసరిస్తున్న విధానాలు.. భూ, విద్యుత్, నైపుణ్యాలు, నియంత్రణ, పెట్టుబడుల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రసంగించాలని కోరారు. ఇటీవల రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా హార్వర్డ్ వర్సిటీ అధికారు.. ప్రత్యేకంగా సీఎంను కలిసి సింపోజియంపై చర్చించారు.ప్రభుత్వ, పారిశ్రామిక, విద్య రంగాల ప్రముఖులను ఒకే వేదికపైకి తీసుకొచ్చి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాలన, భౌగోళిక రాజకీయం, నాలెడ్జ్ ఎకానమీ,, మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై చర్చించేందుకు ఈ సింపోజియం నిర్వహిస్తున్నట్లు వివరించారు. హార్వర్డ్ తనను ఆహ్వానిస్తూ పంపిన లేఖను సీఎం రేవంత్ రెడ్డి ఎక్స్ (ట్విట్టర్)లో పంచుకున్నారు.కాగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు ఇటీవల పూర్తిచేశారు. జనవరి 25-30 మధ్య, కెన్నెడీ స్కూల్‌లో 21వ శతాబ్దపు నాయకత్వం' అనే ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లో పాల్గొన్నారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ ఈ కోర్సును అత్యంత అనుభవజ్ఞులైన నాయకుల కోసం రూపొందించింది. కేవలం సిద్ధాంతాలకే పరిమితం కాకుండా.. జీవితంలో ఎదురయ్యే క్లిష్టమైన సవాళ్లు, సమస్యల పరిష్కారంపై ఈ కోర్సు దృష్టి సారిస్తుంది.ఈ సందర్భంగా హార్వర్డ్ బిజినెస్ స్కూల్ (ఎడీూ)లోని భారతీయ విద్యార్థులతో రేవంత్ రెడ్డి ముచ్చటించారు. ఈ సందర్భంగా 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్ గురించి విద్యార్థులకు సీఎం వివరించారు. రాష్ట్రాభివృద్ధిలో మీరంతా భాగస్వాములు కావాలని రేవంత్ రెడ్డి కోరారు.

# హైదరాబాద్‌లో అత్యంత ఎత్తైన భవనం.. కోకాపేటను తలదన్నేలా, 72 అంతస్తులతో..

**హైదరాబాద్ :** తెలంగాణ రాజధాని హైదరాబాద్ విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోంది. అంతర్జాతీయ స్థాయిలో పేరు, ప్రఖ్యాతులు గడిస్తోంది. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ గడ్డపై ఇప్పటికే కొలువుదీరాయి. మరికొన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నాయి. దీంతో హైదరాబాద్ నగరం వేగంగా విస్తరిస్తోంది. నగరం అవసరాల మేరకు రియల్ ఎస్టేట్ నిర్మాణాలు కూడా జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే నింగినంటే ఎన్నో ఆకాశ హర్మ్యాలు హైదరాబాద్‌లో నిర్మించారు. నిర్మిస్తున్నారు కూడా.. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ శివారు ప్రాంతమైన ఘట్కేసర్‌లో ఓ భారీ భవనం ఏర్పాటు కానుంది. 72 అంతస్తుల ఎత్తైన భవనాన్ని ఘట్కేసర్ ప్రాంతంలో నిర్మించనున్నారు. హైదరాబాద్‌లోనే అత్యంత ఎత్తైన, ఆకర్షణీయమైన భవనంగా ఇది నిలవనుంది. ఘట్కేసర్‌లోని ఓ ఇంజనీరింగ్ కళాశాల పక్కన దీనిని నిర్మిస్తున్నట్లు సమాచారం.మరోవైపు అగ్నిమాపకశాఖ అధికారులు కూడా ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించారు. హైదరాబాద్‌లోనే అత్యంత ఎత్తైన భవనం ప్రస్తుతం కోకాపేటలో ఉంది. ఇది 60 అంతస్తుల భవనం. దీనిని తలదన్నేలా ఘట్కేసర్‌లో 72 అంతస్తుల భవనం నిర్మించనున్నారు. ఈ భవనం నిర్మాణం కోసం ప్రొవిజనల్ ఎన్వోసీ కోసం ఇప్పటికే దరఖాస్తు చేసుకోగా.. రెండు నెలల కింద అనుమతులు కూడా జారీ అయ్యాయి. అగ్నిమాపకశాఖ డైరెక్టర్ జనరల్ విక్రమ్‌సింగ్‌మాన్ ఈ విషయాన్ని ఇటీవల ఓ సందర్భంలో వెల్లడించారు. ఇలాంటి భవనాలలో మంటలను నియంత్రించడానికి కావాల్సిన




అధునాతన పరికరాలు సైతం కొనుగోలు చేయనున్నట్లు విక్రమ్ సింగ్ మాన్ తెలిపారు.మరోవైపు డ్యాన్సింగ్ డాఫోడిల్స్ అనే పేరుతో ఈ 72 అంతస్తుల రెసిడెన్షియల్ టవర్ నిర్మిస్తున్నట్లు తెలిసింది. దీని నిర్మాణానికి కావాల్సిన ప్రాథమిక అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సమాచారం. ఘట్కేసర్ ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలో దీనిని నిర్మిస్తున్నారు. ఈ భవనం ఎత్తు సుమారుగా 244.6 మీటర్ల వరకూ ఉండొచ్చని తెలిసింది. డ్యాన్సింగ్ డాఫోడిల్స్ అంటే బాగా ఎత్తుండి.. గాలిలో మెలికలు తిరుగుతూ, ఒంపులుగా ఉండే నిర్మాణ శైలి. ఈ ప్రతిపాదిత ప్రాజెక్టులో 3 పడక గదులు ఉండే 692 అపార్టుమెంట్లు, 4 పడక గదులు ఉండే 274 అపార్టుమెంట్లను నిర్మించనున్నట్లు తెలిసింది.

## కోలాహలంగా 'అక్షింతలు' ఆవిష్కరణ.. ఆనాటి రోజుల్ని తలచుకున్న కార్టూనిస్టులు..!

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 :**



సీనియర్ కార్టూనిస్టులు సురేంద్ర, గజ్జెల మల్లారెడ్డి సంయుక్తంగా అందించిన 'అక్షింతలు' కార్టూన్ సంకలన పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఉదయం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా జరిగింది. రాజకీయ--సామాజిక వ్యాఖ్యానంతో కూడిన ఈ గ్రంథం ఆవిష్కరణ కార్యక్రమం సాహిత్య, పత్రికారంగ, కార్టూన్ రంగ ప్రముఖుల సమక్షంలో ఆత్మీయంగా సాగింది.అక్షింతలు ఆవిష్కరణ సభకు సభకు మందలపర్తి కిషోర్ అధ్యక్షత వహించారు. గజ్జెల మల్లారెడ్డి కుమారుడు గజ్జెల అశోక్ తమ నాన్నగారు రచించిన కవితలను గుర్తుచేసుకుంటూ, ఆ సాహిత్య వారసత్వాన్ని సభికులతో ఆత్మీయంగా పంచుకున్నారు. ప్రముఖ కవయిత్రి, జర్నలిస్టు కొండేపూడి నిర్మల మాట్లాడుతూ.. “సురేంద్ర మా కుటుంబ సభ్యుడే. కుటుంబంలో ఆయన మెలిగే క్రమశిక్షణ, నిష్ఠ ఆయన కార్టూన్లలో కూడా స్పష్టంగా కనిపిస్తాయి” అని పేర్కొన్నారు. వ్యక్తిత్వం--సృజన మధ్య ఉన్న అనుబంధాన్ని ఆమె హృదయపూర్వకంగా వివరించారు.సీనియర్ జర్నలిస్టు తల్లావజ్ఝల శివాజీ పాత 'ఉదయం' రోజులలో సురేంద్ర, గజ్జెల మల్లారెడ్డితో తమ అనుబంధాన్ని స్మరించుకున్నారు. వీరు ఆ రోజుల్లో పత్రికారంగంలోని వాతావరణం, సృజనాత్మక చర్చలు, కార్టూన్లపై జరిగిన వాదోపవాదాలను గుర్తుచేసి సభను ఆత్మీయంగా మార్చారు. ముఖ్య అతిథిగా హాజరైన పాశం యాదగిరి భావోద్వేగంగా మాట్లాడారు. “మల్లారెడ్డి--సురేంద్ర కలయికతో వచ్చిన ఈ పుస్తకం ఎంతో బాగుంది. శరీరాన్ని శుద్ధి చేసుకోవడానికి నీళ్లు అవసరం; ఆత్మను శుద్ధి చేసుకోవడానికి జ్ఞాపకాలు. ఆ జ్ఞాపకాల వల్ల కారే కన్నీళ్లు అవసరం” అని ఆయన వ్యాఖ్యానించారు. 'అక్షింతలు' అలాంటి జ్ఞాపకాల పుటల సమాహారమని యాదగిరి అభివర్ణించారు.బొమ్మలతో నవ్వించడం నవ్వులాట కాదు అప్పటి రాజకీయ పరిస్థితులపై సురేంద్ర ఎంతో ధైర్యంగా కార్టూన్లు గీశారని కార్టూనిస్టు మృత్యుంజయ తెలిపారు. “ఇప్పుడు అలా గీస్తే సోషల్ మీడియాలో ట్రోల్ చేసి, కేసులు వేయించే పరిస్థితి ఉంది” అని ఆయన వ్యాఖ్యానించారు. ఇంత పదునైన కార్టూన్లు గీసినందుకు సురేంద్ర సతీమణి శారదను ప్రత్యేకంగా అభినందించారు. “ఇంట్లో ప్రశాంతత ఉంటేనే ఇలాంటి కార్టూన్లు సాధ్యం. బొమ్మలతో నవ్వించడం నవ్వులాట కాదు” అని మృత్యుంజయ అన్నారు. 'అక్షింతలు' పుస్తకం మల్లారెడ్డి గజ్జెలకు సురేంద్ర సవ్వడిగా నిలిచిందని ఆయన వ్యాఖ్యానించారు. రచయిత తాడి ప్రకాశ్ మాట్లాడుతూ.. గజ్జెల మల్లారెడ్డి కేవలం కవే గీసిన కొన్ని పదునైన కార్టూన్లను గుర్తు చేస్తూ సభికులను నవ్వుల్లో ముంచెత్తారాయన. కార్టూన్‌లోని వ్యంగ్య రసాన్ని విశ్లేషిస్తూ, అది సమాజానికి అద్దమని ప్రకాశ్ వ్యాఖ్యానించారు. ప్రముఖ కార్టూనిస్టు నర్సింగారు సురేంద్రతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ.. కార్టూన్ రంగంలో ఆయన సాధించిన ప్రత్యేక స్థానం గురించి ప్రస్తావించారు. సురేంద్ర రేఖలోని ధైర్యం, భావవ్యక్తీకరణలోని స్పష్టత ఆయన ప్రత్యేకత అని అభిప్రాయపడ్డారు.ఇతర ప్రసంగకర్తలు కూడా 'అక్షింతలు'లోని కార్టూన్లు సమకాలీన రాజకీయాలపై, సామాజిక పరిణామాలపై ఘాటైన వ్యాఖ్యానాలు చేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఒకే చిత్రంలో పది సంపాదకీయాల బలం దాగి ఉంటుందని అభిప్రాయపడ్డారు. 'అక్షింతలు' కార్టూన్ సంకలనం మాత్రమే కాదు; అది సమాజానికి అందించిన ఆలోచనా అక్షింతలని సభలో పలువురు వ్యాఖ్యానించారు. ఆత్మీయ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమంలో పత్రికా రంగ ప్రతినిధులు, కార్టూన్ అభిమానులు, సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భవిష్యత్
ప్రజాపాలన
తెలుగు దినపత్రిక



మేడ్చల్
మల్కాజ్ గిరి



# సన్నబియ్యం నాణ్యత లేక.. బ్లాక్ మార్కెట్‌కు..

**వికారాబాద్,:** జిల్లాలో పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్నది. ప్రతిరోజూ ఏదో ఒక చోట టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీల్లో పట్టుపడుతున్నది. బ్లాక్ మార్కెట్‌కు తరకుండా చర్యలు తీసుకున్నా మూన్నాళ్ల ముచ్చటగా మారిందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నది.రేషన్ దుకాణాల ద్వారా తీసుకున్న సన్న బియ్యాన్ని మొదట ఒకట్రెండు నెలలు తిన్న పేదలు ఆ తర్వాత నాణ్యత లేకపోవడంతో బ్లాక్ మార్కెట్‌లో దాదాపుగా 70% వరకు విక్రయిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. రేషన్ బియ్యం నాణ్య త లేకపోవడంతో బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, సీఎంఆర్ రైస్ అందజేయాల్సిన రైస్ మిల్లర్లు ఆ బియ్యాన్ని తక్కువ ధరకు కొని ప్రభుత్వానికి అందజేస్తూ రీసైకిల్‌కు పాల్పడుతున్నట్లు సమాచారం. జిల్లాలో గతేడాదిలో 582 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం అధికారులు చేసుకున్నారు. అత్యధికంగా కొడంగల్ నియోజకవర్గంలో 428 మెట్రిక్ టన్నులు, పరిగి సెగ్మెంట్‌లో 86, వికారాబాద్ సెగ్మెంట్‌లో 68 మెట్రిక్ టన్నుల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశారు.ప్రతిరోజూ ఏదో ఒక చోట టాస్క్‌ఫోర్స్ అధికారుల తనిఖీల్లో పీడీఎస్ బియ్యం పట్టుపడుతుండడంతో జిల్లాలో ఏ స్థాయిలో పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతుందో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసి తీసుకొచ్చిన సన్నబియ్యం పక్కదారి పట్టకుండా ఉండాలంటే రేషన్ దుకాణాల ద్వారా నాణ్యతతో కూడిన సన్నబియ్యాన్ని పంపిణీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.మిల్లర్ల మాయాజాలంప్రభుత్వం రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి.. మిల్లర్లకు అప్పజెప్పితే వారు సీఎంఆర్ కింద బియ్యం రూపంలో తిరిగి పౌరసరఫరాల శాఖకు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే సీఎంఆర్ బియ్యం అందజేయడంలోనే మిల్లర్లు మాయజాలం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మిల్లర్లు ఇచ్చే మామూళ్లు తీసుకుంటూ పౌరసరఫరాల శాఖ అధికారులు రెండు, మూడు సీజన్ల సీఎంఆర్ బియ్యం ఇవ్వకపోయినా పట్టించుకోకపోవడం.. ఏమాత్రం నాణ్యతలేని బియ్యాన్ని సీఎంఆర్ కింద మిల్లర్లు తిరిగి ఇస్తున్నా.. పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.రేషన్ దుకాణాల్లో ప్రస్తుతం పంపిణీ చేసే సన్నబియ్యానికి సంబంధించి జిల్లాలో పండించే సన్నబియ్యం ఒక నెలలో రేషన్ షాపుల ద్వారా పం పిణీ చేసేందుకు కూడా సరిపోకపోవడంతో ఇతర జిల్లాల నుంచి దిగుమతి చేసుకొని రేషన్ షాపుల ద్వారా పేదలకు అందిస్తున్నారు. జిల్లాకు మెదక్, కామారెడ్డి, నిజామాబాద్, వనపర్తి, నారాయణపేట, మహబూబ్‌నగర్, గద్వాల జిల్లాల నుంచి సన్నబియ్యం దిగుమతి అవుతున్నది. కాగా, దిగుమతి చేసుకునే ఆ సన్నబియ్యాన్ని జిల్లా పౌరసరఫరాల అధికారులు పరిశీలించిన తర్వాతే సరఫరాకు అనుమతిస్తారు. అయితే గత కొన్ని నెలలుగా రేషన్ దుకాణాల్లో పంపిణీ చేస్తున్న సన్నబియ్యం నాణ్యతను చూస్తే జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.జిల్లాలోని మెజార్టీ రేషన్ దుకాణాల్లోని సన్నబియ్యం క్వాలిటీ లేకపోవడంతో ప్రజలు తినకుండా బయట విక్రయిస్తున్నారు. జిల్లాలోని రేషన్ షాపుల ద్వారా ప్రతినెలా 5,780 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. కాగా, జిల్లాలో రేషన్‌కార్డులు 2,48,475 ఉండగా లబ్ధిదారులు 8,87,912 మంది ఉన్నారు. ఇందులో అంత్యోదయ కార్డులు 26,621 ఉండగా లబ్ధిదారులు 79,524 మంది.. అన్నపూర్ణ కార్డుదారులు 41 మంది, ఆహార భద్రతాకార్డులు 2,21,818 ఉండగా లబ్ధిదారులు 8,08,347 మంది ఉన్నారు.

# విశ్వ భారతి లా కాలేజీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

## - న్యాయవాదులు సేవాభావంతో పనిచేయాలి: ఓయూ లా డీన్ ప్రొఫెసర్ వెంకటేశ్వరులు

శేరిలింగంపల్లి ఫిబ్రవరి 22

:నేటి ఆధునిక కాలంలో ఎదురవుతున్న సవాళ్లను, ముఖ్యంగా కృత్రిమ మేధ (ఏ ఐ) వంటి సాంకేతిక మార్పులను తట్టుకుని నిలబడేలా విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఓయూ లా కాలేజ్ డీన్, హెచ్ఓడీ ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరులు పిలుపునిచ్చారు. పటాన్‌చెరు మండలం ముత్తంగిలోని విశ్వ భారతి కాలేజ్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 గ్రాడ్యుయేషన్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ వెంకటేశ్వరులు మాట్లాడుతూ.. న్యాయవాదులు క్లయింట్ల పట్ల గౌరవంతో మెలగాలని, వారి సమస్యలను ఓపికగా వినాలని సూచించారు. న్యాయ వృత్తిలో రాణించాలంటే నిరంతర అధ్యయనం అవసరమని, రోజుకు 18 గంటల పాటు కష్టపడేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. వృత్తిని కేవలం ధనార్జన కోసం కాకుండా, సామాజిక బాధ్యతగా భావించి సేవ చేయాలని ఆయన హితవు పలికారు.2022--2025 విద్యా సంవత్సరంలో న్యాయవిద్య పూర్తి చేసిన 150 మంది విద్యార్థులకు ఈ కార్యక్రమంలో పట్టాలను అందజేశారు. ముఖ్య అతిథి ప్రొఫెసర్ డా. విజయలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులు తమ కెరీర్‌ను అభివృద్ధి చేసుకుంటూనే సమాజానికి సేవ చేయాలని, తద్వారా విద్యాసంస్థల గౌరవాన్ని పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "అనంత రాజమ్మ స్మారక




అవార్డులను" అందజేశారు.?శృతి మండా: గోల్డ్ మెడల్ ?శైలజ కొండాపురం: సిల్వర్ మెడల్ ?కళాశాల కరస్పాండెంట్ రవి అనంత, ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని సమక్షంలో విజేతలకు మెడల్స్ అందజేశారు. ఈ వేడుకలో అధ్యాపకులు , తేజస్రీ, కీర్తి, రమ్యశ్రీతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పట్టాలు అందుకున్న విద్యార్థులు తమ స్నేహితులు, కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగుతూ ఉత్సాహంగా గడిపారు.

# రూ.5 లక్షల సుపారీ ఇచ్చి శ్రీనివాస్ హత్య.. స్నేహితుడే ఏ1.

రచయిత బొగ్గుల శ్రీనివాస్ అనుమానాస్పద మృతిపై నెలకొన్న మిస్టరీ వీడింది. నమ్మకద్రోహానికి పాల్పడిన స్నేహితుడు మేకల వేణుమాధవ్ రెడ్డి మరో ముగ్గురితో కలిసి శ్రీనివాస్‌ను అంతమొందించాడు. జీఎస్టీ లైసెన్స్(విషయమై ఇద్దరి మధ్య గొడవల నేపథ్యంలోనే హత్యకు ప్రణాళిక రచించారని కూసుమంచి పోలీసులు దర్యాప్తులో తేల్చారు. పాలేరు రిజార్వాయర్‌లో కారు దూసుకెళ్లిన ఘటనలో శ్రీనివాస్ మృతిచెందాడని నమ్మించే ప్రయత్నం చేసిన నిందితులు.. విచారణలో తామే చంపినట్టు అంగీకరించారు.పవన్ కల్యాణ్ హఠావో.. పాలిటిక్స్ బచావో పుస్తకంతో పాపులరైన బొగ్గుల శ్రీనివాస్ ఫిబ్రవరి 14న పాలేరు రిజర్వాయర్‌లో విగత జీవిగా కనిపించారు. కారు రిజర్వాయర్‌కి దూసుకెళ్లిన ఘటనలో ఆయన మరణించినట్టు మొదట్లో వార్తలు వచ్చినా.. తల, ముఖంపై గాయాలు ఉండడంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు కూసుమంచి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసులు.. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు గొల్ల ఏ బొగ్గుల శ్రీనివాస్ హైదరాబాద్‌లో నివసించేవారు.జీఎస్టీ లైసెన్స్‌పై కన్నేసియూట్యూబ్, ఇంస్టాగ్రామ్‌లలో వీడియోలు చేసే ఆయన ప్రధాన నిందితుడు (ఊా1) మేకల వేణుమాధవ్ రెడ్డి సిల్వర్ జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. ఒకసారి కాలేజీ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి వెళ్ళినప్పుడు ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్‌కు దీూ++ఖూూ దీదీూ పేరుతో +ూ లైసెన్స్ ఉంది. మేకల వేణుమాధవ్ రెడ్డి సొంతంగా "మేకా ప్రాజెక్ట్స్" అనే కంపనీ పెట్టి సబ్ కాంట్రాక్టర్‌గా పనిచేస్తున్నాడు. దీూ++ఖూూ దీదీూ పేరు మీద ఫేక్ ఇన్ వాయిస్ అండ్ సేల్స్ ఫైల్ చేసి మంచి లాభాలు సంపాదించ వచ్చని వేణుమాధవ్ రెడ్డి చెప్పగా, శ్రీనివాస్ సరేనన్నారు. తన జీఎస్టీ లైసెన్స్‌ఉపయోగించుకున్నదుకు 50% ప్రాఫిట్ ఇవ్వాలని శ్రీనివాస్ షరతు పెట్టారు. అందుకు అంగీకరించిన మేకల వేణుమాధవ్ రెడ్డి 2022-25 వరకు జీఎస్టీ ఫైలింగ్స్‌తో దాదాపు రూ. 90 లక్షలు సంపాదించాడురూ. 30 లక్షలు అడిగినందుకు ఒప్పందం ప్రకారం అందులో శ్రీనివాస్ వాటా రూ. 45 లక్షలు కాగా.. వేణుమాధవ్ రెడ్డి రూ. 15 లక్షలే ఇచ్చాడు. తాను ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నందున మిగతా రూ.30 లక్షలు తరువాత ఇస్తానని శ్రీనివాసుకు చెప్పాడు. అంతలోనే జీఎస్టీ మోసానికి సంబంధించి మేకల వేణుమాధవ్ రెడ్డి, శ్రీనివాస్‌కు జీఎస్టీ డిపార్ట్‌మెంట్ నుండి నోటిసులు వచ్చాయి. శ్రీనివాస్ పేరిట ఉన్న లైసెన్స్‌ను జీఎస్టీ విభాగం క్లోజ్ చేసింది. దీంతో శ్రీనివాస్ తనకు చెల్లించాల్సిన రూ.30 లక్షలు, క్లోజ్ అయిన +ూ లైసెన్స్‌ను యాక్టివ్ చేయాలని కోరారు. అట్టి లైసెన్సు పునరుద్ధరించాలంటే దాదాపు కోటి రూపాయలకు పైనే జరిమానా కట్టవలసి ఉంటుంది. ఇట్టి విషయంలో శ్రీనివాస్, వేణుమాధవ్ రెడ్డి మధ్య వివాదాలు తలెత్తాయి.ఆర్థిక ఒత్తిడి, లైసెన్సు యాక్టి వేషన్‌కు కోటి రూపాయలు ఖర్చు చేయాల్సి రావడంతో ూా1. మేకల వేణుమాధవ్ రెడ్డి, ూా2 పోకల కోటేశ్వర రావు



(అశ్వారావుపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా), ూా3 షేక్ అబ్దుల్ హఫీజ్ మరియు ూా4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్‌లతో కలిసి శ్రీనివాస్‌ను హత్య చేయాలని కుట్ర పన్నినట్లు దర్యాప్తులో తేలింది. అందుకుగాను ూా3 షేక్ అబ్దుల్ హఫీజ్ మరియు ూా4 ఎమ్.డి. అజ్మత్ అలీ ఖాన్‌లకు వేణుమాధవ్ రెడ్డి రూ.5 లక్షల సూఫారీ ఇచ్చాడు. తమ పథకం ప్రకారం ఫిబ్రవరి 13వ తేదీన రాత్రి శ్రీనివాస్‌ను ఫోన్ చేసి.. పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లిస్తామని నమ్మబలికాడు వేణుమాధవ్ రెడ్డి. విజయవాడకు వెళ్దామని చెప్పి ఆయనను వాహనంలో తీసుకువెళ్లారు. ఫిబ్రవరి 14న తెల్లవారుజామున నకిరేకల్ నుండి జనగాం వైపు వెళ్ళే దారిలో.. జనసంచారం లేని ప్రదేశంలో కారులో నిందితులు కత్తులు, ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై దాడి చేసి హత్య చేసినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది.శ్రీనివాస్ హత్య అనంతరం రోడ్డు ప్రమాదంగా చూపించేందుకు మృతదేహంతో పాటు వాహనాన్ని పాలేరు రిజర్వాయర్‌లో పడవేసినట్లు సమాచారం. సాంకేతిక ఆధారాలు, ఇతర సాక్ష్యాల ఆధారంగా నలుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిసింది. హత్యలో ఉపయోగించిన ఆయుధాలు, ఇతర భౌతిక సాక్ష్యాలను స్వాధీనం చేసుకునే ప్రక్రియ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు అధికారి టీ. సంజీవ్, కూసుమంచి సీఐ దర్యాప్తు కొనసాగిస్తున్నారు.శ్రీనివాస్‌ది అనుమానాస్పద మృతిగా కేసు నమోదైన వెంటేనే ఖమ్మం రూరల్ ఏసీపీ చాకచక్యంగా వ్యవహరించి కూసుమంచి సంజీవ్ ఆధ్వర్యంలో కూసుమంచి ూ× జీ.నాగరాజు, నేలకొండపల్లి . సంతోష్, తిరుమలాయపాలెం ూ× ు.జగదీష్, ూ× దివ్యలతో.. నాలుగు బృందాలుగా ఏర్పాటు చేసి కేసు త్వరితగతిన నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసులో సహకారం అందించిన నేలకొండపల్లి, తిరుమలయపాలెం, కూసుమంచి ూ× లకు, సాంకేతిక సహకారం అందించిన శ్రీకాంత్, సతీశ్, వినయ్, ఉదయ్ మరియు సిబ్బంది పూర్ణ చందర్ రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోభన్, సీతారాములు, హోమ్ గార్డ్ రాంబాబును అభినందించారు.

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

# వచ్చే రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేస్తాం : సీఎం రేవంత్ రెడ్డి



**ములుగు జిల్లా:** గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే ఇప్పుడు వివాదమే ఉండేది కాదని అభిప్రాయపడ్డారు. ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద దేవాదుల ప్రాజెక్టును పరిశీలించిన అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్‌పై ఆయన పలు వచ్చే రెండు మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు చేయడం వల్ల మిగతా వాటికి, భూ సేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఉందని తెలిపారు. రూ.6వేల కోట్ల అంచనాతో మొదలుపెట్టిన దేవాదుల ప్రాజెక్టు ఇవాళ రూ.18 వేలకోట్ల నిధులు అవసరమైన స్థితికి చేరుకుందన్నారు. అన్ని ప్రాజెక్టులపై సమీక్ష చేసి పూర్తి చేయాలని నిర్ణయించామని తెలిపారు. ప్రాజెక్టులు పూర్తి చేసుకుని రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలన్నారు.నీళ్ల విషయంలో రాజకీయాలొద్దు : మేడిగడ్డ కుంగిన తర్వాత అక్కడి నుంచి నీరు ఎత్తిపోయలేదని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం నిరుపయోగమైనా అత్యధికంగా వరి దిగుబడి వస్తోందని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో చర్చించామని చెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారని, తీర్పు ఇచ్చారని రేవంత్ రెడ్డి వివరించారు. పదేళ్లు వాళ్లేం చేశారో ఈ ప్రభుత్వం ఏ చేసిందో సభలో చర్చిస్తామన్నారు. ప్రతిపక్షం వారు సూచనలు చేస్తే మేం స్వీకరిస్తామన్న రేవంత్ రెడ్డి జలాల విషయంలో ఏపీకి సహకరిస్తున్నామనేది పూర్తిగా అసంబద్ధమని తెలిపారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు చేద్దామని ప్రజలు, నీళ్ల విషయంలో కాదని ఆయన హితవు పలికారు. పలు ఎన్నికల్లో తీర్పు చూసిన తర్వాతైనా బీఆర్ఎస్ నేతలు మారకపోవటం విచారకరమన్నారు. ఆ పార్టీని మళ్లీ గెలిపించకపోవడం ప్రజల తప్పనట్లుగా వారు వ్యవహరిస్తున్నారన్నారు. ఓటు వేసిన ప్రజలను బహిష్కరించినట్లు చేయటం సరికాదని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రజలను తప్పుపట్టడం మానేసి విజ్ఞతగా వ్యవహరించాలని హితవు పలికారు."గోదావరి నదీ జలాలలకు సంబంధించిన ప్రాజెక్టులను మనం ఈ పదేళ్లలో పూర్తి చేసుకుని 967 టీఎంసీలను వినియోగం లోకి తెచ్చుకుని ఉంటే ఈనాడు వరద జాలల విషయంలో కూడా వాటాలు అడిగే పరిస్థితి ఉండేది. కాళేశ్వరం ప్రాజెక్టుకే అధిక నిధులు కేటాయించడం వల్ల మిగిలిన వాటికి నిధులు ఇవ్వడానికి వెతుక్కునే పరిస్థితి వచ్చింది. రాబోవు రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేయాలని చిత్తశుద్ధితో ఇక్కడకు వచ్చాం. అన్ని ప్రాజెక్టులపై పూర్తిస్థాయిలో సమీక్ష చేసి పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తాం"– రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రిఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకుంటాం : సీఎం కుర్చీ అనేది ప్రతిసారి వారసత్వంగా దక్కదని రేవంత్ రెడ్డి అన్నారు. టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు వరుసగా రెండుసార్లు చొప్పున ప్రజలు అవకాశం ఇచ్చారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా ప్రజలు మరో అవకాశం ఇస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను గాలికి వదిలేయమని పేర్కొన్నారు. ప్రజల సొమ్ముతో కట్టిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిపుణుల సూచన ప్రకారం మరమ్మతులు చేసి వినియోగంలోకి తెస్తామని వెల్లడించారు. విపక్షం అసెంబ్లీకి వచ్చి గోదావరి జలాలపై సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు. ఏపీతో సమస్యను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నామని వెల్లడించారు.

# వరంగల్ పాలిటెక్నిక్ ప్లాటినం జూబ్లీ వేడుకలకు గ్రాండ్ ప్లాన్




**హనుమకొండ చౌరస్తా, ఫిబ్రవరి 22:** మార్చి 29న (ఆదివారం) వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీ కళాశాల ప్లాటినం జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వవిద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఈవీ శ్రీనివాస్ రావు తెలిపారు.ఆదివారం కాలేజీలో జరిగిన పూర్వవిద్యార్థుల సమావేశంలో ఈవీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. 70 ఏళ్ల పాలిటెక్నిక్ పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రతి పూర్వవిద్యార్థి తప్పనిసరిగా పాల్గొని, కాలేజీలో చదివిన రోజులు, మధురస్మృతులను స్మరించుకునే ఈ అరుదైన కార్యక్రమాన్ని విజయవంతం పాల్గొనే పూర్వవిద్యార్థులు వెంటనే రూ.1,000 నమోదు రుసుం జమచేసి తమ పూర్తి వివరాలను తెలియజేయాలని కోరారు. (బ్యాంకు వివరాలు: ఖాతా నెంబర్: 62052476227, ఖాతా పేరు: పూర్వ విద్యార్థుల సంఘం, వరంగల్ ప్రభుత్వ పాలిటెక్నిక్, బ్యాంకు పేరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, శాఖ: ఎంజీఎం వరంగల్). ఈ సందర్భంగా కాలేజీ అభివృద్ధి కోసం రూ.10 వేలు విరాళం అందించిన 1965 బ్యాచ్ పూర్వవిద్యార్థి ఎం.మల్లారెడ్డిని సమావేశంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థుల సంఘం పెద్దలు టీవీన్ స్వామి, ప్రకాష్, ఉదయభాస్కర్, శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్‌కుమార్‌తో పాటు సీనియర్ నాయకులు బొద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, ఇమ్మడి శ్రీనివాస్రావు, శ్యామ్, ఉమేందర్, వసంత్‌కుమార్, శశి, కుమార్, ఉషాకిరణ్, కార్తీక్, కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## జనగాం




# మార్కెట్‌కు టమాట తెచ్చి ధర లేదని ఫ్రీగా పంచిన రైతు.

జనం, టమాట రేట్లు దారుణంగా పడిపోవడంతో.. ఓ రైతు కీలక నిర్ణయం తీసుకున్నాడు. టమాటా పంటను మార్కెట్‌కు తీసుకురాగా.. అక్కడ గిట్టుబాటు ధర లేకపోవడంతో.. అక్కడికి వచ్చిన ప్రజలకు ఉచితంగా తన టమాట పంటను మొత్తం పంచిపెట్టాడు. ఫ్రీగా టమాటలు ఇస్తున్నారనే విషయం తెలియడంతో స్థానికులు ఒక్కసారిగా ఎగబడ్డారు. పండించిన పంటకు ధర లేకపోవడం పట్ల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మరికొందరు రైతులు టమాటలను కోయకుండా పొలాల్లోనే వదిలేస్తున్నారు.మార్కెట్‌కు టమాట తెచ్చి.. ధర లేదని ఫ్రీగా పంచిన రైతు.. భారీగా ఎగబడ్డ ప్రస్తుతం టమాటకు ధర లేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. భారీగా పెట్టుబడి పెట్టి టమాట పంటను పండించి.. కోసి మార్కెట్‌కు తీసుకువస్తే.. కనీసం రవాణా ఖర్చులు కూడా రావడం లేదని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు.. వినియోగదారులకు మాత్రం టమాట అంత తక్కువ ధరకు దొరకడం లేదు. మధ్యలో ఉన్న దళారులే టమాటపై భారీగా లాభాలు పొందుతున్నారు. అటు రైతులు, ఇటు వినియోగదారులకు లాభాలు లేకుండా.. దళారులే కొట్టేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆరుగాలం కష్టపడి పంట పండించిన రైతులు.. టమాటను మార్కెట్‌కు తీసుకువచ్చి ధర లేక పారబోయడం, కనీసం మార్కెట్ ఖర్చులు కూడా రాకుండా బాధపడటం చూస్తూనే ఉన్నాం.

ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ రైతు.. తాను పండించిన టమాట పంటను తీసుకుని మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మార్కెట్‌కు వచ్చాడు. అయితే కిలో టమాటకు దళారులు కేవలం రూ.5 మాత్రమే చెల్లిస్తుండడంతో తీవ్ర అసహనానికి గురయ్యాడు. కొత్తగూడలో ఫిబ్రవరి 20వ తేదీన (శుక్రవారం) సంత కావడంతో గూడూరు మండలం భూపతిపేట గ్రామానికి చెందిన ఒక రైతు ఆటోలో టమాటాలను తీసుకొచ్చాడు. అయితే టమాట పంటను కొనుగోలు చేసేందుకు అక్కడ వ్యాపారులు ఎవరూ ముందుకు రాలేదు.దీంతో తమ గ్రామం నుంచి అంతదూరం ఆటోలో టమాట పంటను తీసుకొచ్చిన ఆ రైతు.. మళ్లీ తిరిగి ఇంటికి తీసుకెళ్లలేక అక్కడే ఉచితంగా పంచిపెట్టాడు. తాను తీసుకొచ్చిన ఆటోలో టమాటాలను ఓపెన్ చేసి.. అక్కడికి వచ్చిన వారికి ఫ్రీగా ఇచ్చేశాడు. దీంతో ఫ్రీగా టమాటాలు వస్తుండటంతో స్థానికులు భారీగా ఎగబడ్డారు.ప్రస్తుతం మార్కెట్‌లో టమాటలకు ధర లేకపోవడంతో టమాట పండించిన రైతులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పెట్టిన పెట్టుబడి పక్కన పెడితే.. కనీసం వాటిని తెంచడానికి అయిన కూలీల ఖర్చు, మార్కెట్‌కు తీసుకొచ్చిన ఖర్చులు కూడా రావడం లేదని.. తమ చేతి నుంచే ఎదురు ఖర్చులు చేయాల్సి వస్తోందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో టమాటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని రైతులు వేడుకుంటున్నారు.మరికొందరు రైతులు టమాట పంట పండినా.. ధర లేకపోవడంతో.. వాటిని తెంపితే కూలీల ఖర్చు అవుతుందని.. వాటిని అమ్మినా ఆ ఖర్చులు కూడా రావని భావించి.. పొలాల్లోనే అలాగే వదిలేస్తున్నారు. మరికొందరు రైతులు పశువులకు మేతగా టమాటలను వేస్తున్నారు. ఇంకొందరు రైతులు.. తమ పొలాల్లోకి వచ్చి ఎవరైనా ఫ్రీగా కోసుకుని వెళ్లొచ్చని ఆఫర్లు ఇస్తున్నారు. వేలకు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి టమాట పంటను సాగుచేస్తే.. పంట చేతికి వచ్చిన తర్వాత రేటు దారుణంగా పడిపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లుతోందని వాపోతున్నారు. బయట కూరగాయల మార్కెట్లో మాత్రం వినియోగదారులకు కిలో టమాటా రూ.20 కి తక్కువకు దొరకకపోవడం గమనార్హం

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక







# మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా

**-ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన**

**మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**చింతపల్లి దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**

మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా అని 16వ వార్డు కౌన్సిలర్ రూప్లానాయక్ అన్నారు.ఆదివారం చింతపల్లి మండలం పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ వారీతో కలిసి ప్రత్యేక పార్థనలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని మరియు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్ రూప్లా నాయక్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కి ఘన సన్మానం



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**

పట్టణంలోని ఎల్ఐసీ కాలనీ 7వ వార్డు మున్సిపల్ కార్పొరేటర్ శ్రీ హనుమంతు సాయి చంద్ర గౌడ్ గారిని గువ్వలగుట్ట గ్రామ సర్పంచ్ హనుమా నాయక్ గారు, మారుపాకుల సురేష్ మాజీ జడ్పీటీసీ, హనుమంతు వెంకటేష్ గౌడ్ మూడవత్ రవి నాయక్ ,బెజవాడ వెంకటయ్య గారు, బ్రహ్మానంద రెడ్డి గారు రమావత్ పాండు గారుమరియు కాలనీ నివాసితులు పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా 7వ వార్డు అభివృద్ధి కార్యక్రమాలపై ముఖ్యంగా రహదారుల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, శుభ్రత మరియు మౌలిక సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. వార్డు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కలిసి పనిచేయాలని అందరూ సంకల్పం వ్యక్తం చేశారు.

# పాపం పసివాడు నాన్న.కళ్ళముందే ప్రాణం విడిచాడు

**- అల్లారుముద్దుగా పెంచుకున్న ఒకేఒక్క కొడుకు**

**- రోజు నాన్నతో పాటే వాకింగ్ కి వెళు_న్నాడు నాన్నే ఆ బాలుడికి లోకం ఆ బాబే..నాన్నకి లోకం**

**- స్థానికి కృష్ణవేణీ టాలెంట్ స్కూల్ లో చదువుతున్న బాలుడు**



**దేవరకొండ భవిష్యత్ ప్రజాపాలన**

కళ్ళ ముందు తిరిగే బాబు ఇక కనిపియడని తండ్రి రోదిస్తున్న తీరు అందరికీ కన్నీళ్లు తడిపాయి బాబు ఇక రాడు అనే ఆలోచన ఆ తల్లిని ఒంటరిని చేసింది

బాబు ఇంకా మనలో లేడు అనే ఆలోచనలో సొమ్మసిల్లి హాస్పిటల్ లో చేరిన ఆ తల్లి

దేవరకొండ బావిలో పడి బాలుడు మృతి దేవరకొండ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ (ముదిగొండ రోడ్డు) లో వాళ్ళ నాన్నతో పాటు సాయంత్రం వాకింగ్ కి వెళ్ళి ఆడుకుంటూ బావిలో జారిపడి మృతిచెందిన బాలుడు.ఇరిగి అనుముల్ 11 సంవత్సరాలు ఐదవ తరగతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చదువుతున్నా బాలుడు వాళ్ళ నాన్న మైనంపల్లి జిపిఓ ఇరిగి శంకర్ తో కలిసి సాయంత్రం వాకింగ్ కి వెళ్ళిన సమయంలో జరిగింది

# ఇరుకు గదులు..అద్దె భవనాలు

**అంగన్‌వాడీల్లో వసతులు కరువు**

**ఇబ్బందులు పడుతున్న చిన్నారులు**

**కనీస వసతుల్లేక గర్భిణులు, బాలింతల అవస్థలు**



**కొండమల్లేపల్లి,** : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు విద్యబోధనతో పాటు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించేందుకు ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతులు కరువయ్యాయి. దేవరకొండ, కొండమల్లేపల్లి సెక్టార్ల పరిధిలో దాదాపు సగానికి పైగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో అద్దె ఇండ్లలోనే ఏర్పాటు చేశారు. మరి కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇరుకు గదులు కేటాయించినా మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం గమనార్హం. పౌష్టికాహారం అందించే ఈ కేంద్రాల్లో సరైన వసతులు లేకపోవడంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే గర్భిణులు, బాలింతలకు మంచినీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్లు ఉన్నా అవి శిథిలావస్థకు చేరాయి. ఎక్కువ శాతం అంగన్‌వాడీలు అద్దె ప్రాతిపదికన రేకుల ఇండ్లలోనే కొనసాగుతున్నాయి. విద్యుత్తు సదుపాయం లేక, ఫ్యాన్లు పని చేయకపోవడంతో వేసవిలో ఇక్కడ ఉండే చిన్నారులకు చెట్ల కిందే పాఠాలు బోధిస్తూ..ఆటలు ఆడిస్తూ భోజనాలు పెడుతున్నారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అయా గ్రామాల ప్రజలు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నివించినా పట్టించుకోవడంలేదు.కొండమల్లేపల్లి సెక్టర్‌లో.కొండమల్లేపల్లి సెక్టార్‌లోని కొండమల్లేపల్లి పెద్దఅడిశర్లపల్లి, గుర్రంపోడు మండలాల పరిధిలో మొత్తం 179 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 55 అంగన్‌వాడీలకు సొంత భవనాలు ఉండగా 59 అంగన్‌వాడీ గ్రామ పంచాయతీ, సామాజిక కమ్యూనిటీ కార్యాలయాల్లో (అద్దె లేకుండా), 65 అంగన్ వాడీలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి 65 అంగన్‌వాడీలకు నెలకు రూ.70 వేల అద్దె చెల్లిస్తున్నారు. కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలో 4190 మంది చిన్నారులు ఉండగా, 575 మంది గర్భిణులు, 505 మంది బాలింతలు ఉన్నారు. దేవరకొండ సెక్టార్‌లోని దేవరకొండ, నేరేడుగొమ్ము, చందంపేట, డిండి (గుండ్లపల్లి) మండలాల పరిధిలో 284 అంగన్ వాడీ కేంద్రాలు ఉన్నాయి వీటిలో 91 అంగన్ వాడీలకు సొంత భవనాలు, 113 అంగన్ వాడీలు ప్రభుత్వ కార్యాలయాల్లో(అద్దె లేకుండా), 81 కేంద్రాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. 81 అంగన్ వాడీలఅకు నెలకు రూ. 76 వేల అద్దె చెల్లిస్తున్నారు. దేవరకొండ సెక్టార్ పరిధిలో 6169 మంది చిన్నారులకు విద్యబోధిస్తున్నారు. దీంతో దేవరకొండ, కొండమల్లేపల్లి సెక్టార్ల పరిధిలో 146 అంగన్‌వాడీలకు నెలకు రూ. 1.46 లక్షల అద్దె చెల్లిస్తున్నా సరైన వసతులు లేవు. దీంతో చి న్నారులు, గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు, స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.సొంత భవనం ఏర్పాటు చేయాలికొండమల్లేపల్లిలో ఆరు అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఆరు అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు సెక్టర్‌లో.కొండమల్లేపల్లి సెక్టార్‌లోని కొండమల్లేపల్లి పెద్దఅడిశర్లపల్లి, గుర్రంపోడు మండలాల పరిధిలో మొత్తం 179 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో 55 అంగన్‌వాడీలకు సొంత భవనాలు ఉండగా 59 అంగన్‌వాడీ గ్రామ పంచాయతీ, సామాజిక కమ్యూనిటీ కార్యాలయాల్లో (అద్దె లేకుండా), 65 అంగన్ వాడీలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి 65 అంగన్‌వాడీలకు నెలకు రూ.70 వేల అద్దె చెల్లిస్తున్నారు. కొండమల్లేపల్లి సెక్టార్ పరిధిలో 4190 మంది లేకపోవడంతో అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. అంగన్‌వాడీ కేంద్రంలో సరైన వసతుల లేక గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ భవనాలు నిర్మించి సమస్యలు పరిష్కరించాలి.

–సిరందాసు మౌనిక, బాలింతరాలు, కొండమల్లేపల్లి

మరుగుదొడ్లు లేవు..అంగన్‌వాడీ కేంద్రానికి సొంత భవనం లేదు. అద్దె భవనాల్లో వసతులు తీవ్ర లేక ఇబ్బందులు పడుతున్నాం. అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు మరుగుదొడ్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు.-- కొట్ల శోభ, అంగన్‌వాడీ టీచర్సమస్యల పరిష్కారాని కృషిఅంగన్‌వాడీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను నివేదిక ద్వారా ప్రభుత్వానికి అందజేస్తాం. నిధులు మంజూరైన వెంటనే చర్యలు తీసుకుంటాం. సొంత భవనాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసేందుకు ఇప్పటికే నివేదిక తయారు చేసి ఉన్నతధికారులకు అందజేశాం. మౌలిక వసతులు లేని అంగన్‌వాడీ కేంద్రాలకు అన్ని వసతులు కల్పించేలా చర్యలు తీసుకుంటాం.


భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక

## వరంగల్



# గోదావరి జల వివాదంపై సీఎం రేవంత్

**ములుగు జిల్లా:** తుపాకులగూడెం వద్ద ఉన్న దేవాదుల ఎత్తిపోత ప్రాజెక్ట్‌ను ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గోదావరి జల వివాదం రాజకీయరంగు పులుముకుందని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే వివాదమే ఉండేది కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణలో 960 టీఎంసీల జలాలకు సరిపడా ప్రాజెక్టులు నిర్మించి ఉంటే ఈ సమస్య ఎదురయ్యేది కాదని అన్నారు. ఇకనైనా ప్రాజెక్టులను పూర్తి చేసి.. రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు కోసమే రూ.లక్ష కోట్లకుపైగా ఖర్చు చేశారని, మిగతా వాటిని పట్టించుకోలేదని, ప్రస్తుతం మిగతా ప్రాజెక్టుల నిర్మాణం, భూ సమీకరణకు నిధుల కొరత తీవ్రంగా ఉందని అన్నారు మేడిగడ్డ బ్యారేజీ కుంగి తర్వాత కాళేశ్వరం నుంచి చుక్క నీరు ఎత్తిపోయక పోయినా. అత్యధికంగా వరి దిగుబడి వచ్చిందని తెలిపారు. కేసీఆర్, హరీశ్‌రావు తప్పులు చేశారని గ్రహించిన ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని రేవంత్ వ్యాఖ్యానించారు. వాళ్లు పదేళ్లలో ఏం చేశారో, తమ ప్రభుత్వం ఏం చేసిందో సభలో చర్చిద్దామని, అనుభవంతో వారు సూచనలు చేస్తే స్వీకరిస్తామని చెప్పారు.ఇదే సమయంలో జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నట్టు చేస్తున్న ఆరోపణలు పూర్తి అసంబద్ధమని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలని, ప్రజలు, నీళ్ల విషయంలో కాదన్నారు. అనేక ఎన్నికల్లో ప్రజల తిరస్కరించినా బీఆర్ఎస్‌కు బుద్ధి రాలేదని, మళ్లీ వాళ్లను గెలిపించకపోవడం ప్రజల తప్పన్నట్లు వ్యవహరిస్తున్నారని రేవంత్ రెడ్డి దుయ్యబట్టారు. ప్రజలను తప్పుపట్టడం మాని, ఆ పార్టీ నాయకులు విజ్ఞతగా వ్యవహరించాలని సూచించారు. ముఖ్యమంత్రి పీఠం ప్రతీసారి వారసత్వంగా దక్కదని ఎద్దేవా చేశారు.టీడీపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు



వరుసగా రెండుసార్లు చొప్పున ప్రజలు అవకాశమిచ్చారని, ప్రస్తుత తమ ప్రభుత్వానికి కూడా ఇంకో అవకాశం ఇస్తారని రేవంత్ రెడ్డి . జోస్యం చెప్పారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను అలాగే వదిలేయమని, ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను వృథాగా వదిలేసేది లేదని తేల్చిచెప్పారు. నిపుణుల సూచనల ప్రకారం మరమ్మతులు చేసి.. వినియోగంలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష శాసనసభకు వచ్చి గోదావరి జలాలపై సూచనలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తామని సీఎం పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్‌లో జల వివాదాలను సామరస్యంగా పరిష్కరించుకునే దిశలో ఉన్నామని రేవంత్‌రెడ్డి అన్నారు.ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై దేవాదుల ప్రాజెక్టు నిర్మాణం జరుగుతోంది . ఈ పనుల పురోగతిని పరిశీలించేందుకు వెళ్లిన సీఎం.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారు.

# ఏం ఒరగబెట్టారని మళ్లొస్తున్నరు..

**దేవాదుల ప్రాజెక్టుకు ఒక్క రూపాయి విహారయాత్రలా సీఎం రేవంత్, మంత్రుల పర్యటన**

**దేవాదుల ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కేటాయించలే**

**బీఆర్ఎస్ రాష్ట్ర నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది ఫైర్**

**హనుమకొండ చౌరస్తా, :** దేవాదుల ప్రాజెక్టుకు ఒక్క రూపాయి కేటాయించని సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ వరంగల్‌కు ఎందుకు వస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండిపడ్డారు. రైతులకు మేలు చేయని సీఎం, మంత్రులు జిల్లాకు వచ్చే అర్హత లేదన్నారు. ఈ మేరకు శనివారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. 'రెండేళ్లుగా దేవాదుల ప్రాజెక్టులో తట్టెడు మట్టి తీయలే.. చుక నీరు ఇవ్వలే.. రెండేళ్లలో దేవాదుల పనులు పూర్తి చేస్తామని అసెంబ్లీ ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి రైతులను మోసం చేశారు..' అని పెద్ది ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల వైఫల్యం దేవాదుల ఆయకట్టు రైతులకు శాపంగా మారిందని పేర్కొన్నారు. రెండేళ్లలో ఒక్క పంపుహౌస్‌ను సరిగా నడుపలేదని విమర్శించారు. సర్కారు నిర్లక్ష్యంతో ఉమ్మడి వరంగల్ జిల్లా రైతులకు దేవాదుల నీళ్లు సరిగా అందడం లేదన్నారు. మాజీ మంత్రి హరీశ్‌రావు పర్యటనతో కాంగ్రెస్ ప్రభుత్వం నిద్ర లేచిందన్నారు. గోదావరి నదిలో నీళ్లున్నా సర్కారు నిర్లక్ష్యంతో రైతులకు సాగునీరు అందలేదన్నారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టుల్లో 90 శాతం పనులను కేసీఆర్ ప్రభుత్వం పూర్తి చేస్తే రెండున్నరేళ్లలో కాంగ్రెస్ సర్కారు ఒక శాతం కూడా చేయలేదన్నారు. పంట కాల్వలకు భూసేకరణలో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఉద్యమ నేత కేసీఆర్‌పై మొరగడానికే ముఖ్యమంత్రి, మంత్రులకు రెండేళ్లు సరిపోయిందని పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. వచ్చే మండల పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి రైతులు గుణపాఠం చెబుతారని స్పష్టం



చేశారు. ఓటమి భయంతో రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుల పేరుతో వరంగల్ జిల్లా పర్యటనకు వస్తున్నారని ఎద్దేవా చేశారు.కేటాయించని సీఎం రేవంత్‌రెడ్డి మళ్లీ వరంగల్‌కు ఎందుకు వస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండిపడ్డారు. రైతులకు మేలు చేయని సీఎం, మంత్రులు జిల్లాకు వచ్చే అర్హత లేదన్నారు. ఈ మేరకు శనివారం ఆయనొక ప్రకటన విడుదల చేశారు. '

## అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ : ఒకప్పుడు డిగ్రీలకే పరిమితం - ఇప్పుడేమో కార్పొరేట్? ఉద్యోగాల మార్గదర్శి

ఉద్యోగం చేస్తూనే నచ్చిన కోర్సుల్లో డిగ్రీ చేసే అవకాశం. వ్యాపారవేత్తగా ఎదగాలనే కలలను సాకారం చేసుకునేందుకు కావాల్సిన సహకారం. కార్పొరేట్ సంస్థల్లో కొలువులు. ఇవన్నీ ఎక్కడ దొరుకుతాయి అనుకుంటున్నారా? అదే అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ. ఒక్కప్పుడు కేవలం డిగ్రీలు ఇచ్చేందుకే పరిమితమైన వర్సిటీ, ఇప్పుడు ఏకంగా విద్యార్థులను ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగాల వైపు అడుగులు వేసేలా ప్రోత్సహిస్తోంది. అందరికీ అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ఇటీవల టీసీఎస్? అయాన్‌తో కలిసి జాబ్ అచీవర్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థుల్లో నైపుణ్యాల్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్న వర్సిటీ ప్రయత్నాలపై వీసీ ఘంటా చక్రపాణి మాటల్లోనే విందాం.తొలిసారిగా స్కిల్ ?డెవలప్?మెంట్? విభాగం : ఓపెన్? యూనివర్సిటీలో చేరిన విద్యార్థులకు సాధారణ డిగ్రీతో సమానమైన గుర్తింపు ఉందని డా.బీఆర్? అంబేద్కర్?ఓపెన్ ?యూనివర్సిటీ వీసీ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. గతంలో పేరు పక్కన డిగ్రీ కోసమే డిస్టెన్స్ ఎడ్యుకేషన్? అనే వారని, ఇప్పుడు దీనిపై పూర్తిగా అభిప్రాయం మారిందన్నారు. ముఖ్యంగా ఎంప్లాయ్?మెంట్?, స్కిల్? డెవలప్?మెంట్? అనే అంశాలను అందిపుచ్చుకుని ?అంబేద్కర్ ?వర్సిటీ దేశంలో మొట్టమొదటిసారిగా ఎంప్లాయబిలిటీ ఓరియం?టేషన్?తో, స్కిల్ ?డెవలప్?మెంట్? విభాగాన్ని నెలకొల్పిందని వెల్లడించారు.విద్యా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉద్యోగాలకు కావాల్సిన నైపుణ్యాలను నేర్పించాలనే ఉద్దేశంతో కొన్ని ప్రోగ్రామ్స్?ను తయారు చేశామని పేర్కొన్నారు. ఇండస్ట్రీకి ఎలాంటి నైపుణ్యాలు కావాలో అలాంటి వాటిపైనా శిక్షణ ఇస్తున్నామన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని టీసీఎస్ ?అయాన్?, రిటైలర్? అసోషియేషన్? ఆఫ్? ఇండియా, స్వామి రామానంద తీర్థ, వీ హబ్?, విమెన్? ఎంటర్?ప్రిన్యూర్? హబ్? అనే సంస్థలతో ఒప్పందం చేసుకున్నామని వెల్లడించారు. వీటిలో స్వయంగా మహిళలే సొంత వ్యాపారాలు నెలకొల్పేలా పారిశ్రామికవేత్తలుగా ఎలా ఎదగాలి అనే అంశాలను నేర్పుతామని, ఎంటర్?ప్రిన్యూర్? శిక్షణ ఇస్తామని వెల్లడించారు.వర్సిటీపై మంచి అభిప్రాయం : ఈ నాలుగు సంస్థలతో ఒప్పందాలు చేసుకుని పాఠ్య ప్రణాళికలో ఈ స్కిల్స్?ను అంతర్భాగంగా చేసి ఇక్కడ చేరిన ప్రతి విద్యార్థికి సేల్స్?లో, మార్కెటింగ్?లో, ఎంట్రపిన్యూర్?షిప్?లో, ఒకేషనల్?లో ఇలా ఏదో ఒక విధంగా ఉపాధి పొందే విధంగా శిక్షణ ఇస్తామని వెల్లడించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల ఈ యూనివర్సిటీలో చేరితే సులభంగా ఉద్యోగ అవకాశాలు పొందొచ్చు అనే విధంగా ప్రజల్లోనూ అభిప్రాయం వస్తోందని అన్నారు.వీహబ్?? 'వీ ఎనేబిల్'? అనే ప్రోగ్రామ్?ను ఏర్పాటు? చేస్తోంది. యూనివర్సిటీలో 30 వేల మంది వరకు మహిళా అభ్యర్థులు చేరతారు. వారిలో వెయ్యి మందిని సెలెక్ట్? చేస్తామన్నారు. వీరికి మార్కెట్, ఇండస్ట్రీ, బిజినెస్?, ఎంట్రప్రిన్యూర్?షిప్?లోని మెలకువలను ఇండస్ట్రియల్? ఎక్స్?పర్ట్స్ ద్వారా వారికున్న అనుభవంతో 6 నెలల పాటు శిక్షణ ఇప్పిస్తామన్నారు. మొత్తం ఏడాది కాలంలో ప్రాజెక్ట్? రిపోర్ట్స్?, ట్రైనింగ్? ఇస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు బ్యాంకులతో పరిచయాలు చేస్తారు, వారికి లోన్లు ఇప్పిస్తారు. వీరు చేసే ఉత్పత్తులకు మార్కెట్? సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకొస్తారని తెలిపారు.మహిళా అభ్యర్థులు నేరుగా ఎన్?రోల్ : తమ లక్ష్యం ప్రకారం ఓ 100 మంది విద్యార్థులు పూర్తి స్థాయి పారిశ్రామిక వేత్తలుగా మారితే అదొక గొప్ప కాంట్రిబ్యూషన్? అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇది ముఖ్యంగా గ్రామీణ యువకులకు ఉపయోగపడే విధంగా శిక్షణ కార్యక్రమాన్ని చేపడుతున్నాం." – ఘంటా చక్రపాణి, వీసీ, డా.బీఆర్?

భవిష్యత్ ప్రజాపాలన
తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్





# మానవ సేవే మాధవ సేవ



**వనపర్తి, గద్వాల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అవినాష్:** ఆదివారం వనపర్తి లోని చేయూత అనాధాశ్రమం లో ఉంటున్న పిల్లలకు భవిష్యత్ ప్రజాపాలన విలేఖరి అవినాష్ మంచి మనసుతో పిల్లలకు పౌష్టికాహారం అందాలనే ఉద్దేశంతో తన మిత్రబృందంతో కలిసి వెళ్లి పల్లీలు బెల్లం ముద్దలు పంచడం జరిగింది. పిల్లలు ఎంతో ఆనందంగా ఇష్టంగా పల్లీల ముద్దలు తినడం జరిగింది పల్లీలు బెల్లం కలిపిన ముద్దలు తింటే మంచిగా రక్త శుద్ధి జరగడం తో పాటు శరీరానికి ఆరోగ్యం మరియు ఎన్నో రకాల విటమిన్లు అందుతాయి అని అవినాష్ అనడం జరిగింది. కార్యక్రమంలో పిల్లలకు మిత్రబృందం ద్వారా మంచి సందేశాన్ని అందించడం జరిగింది పిల్లలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని మంచి స్థాయికి ఎదగాలని మనసారా కోరుకుంటున్నామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి వనపర్తి జిల్లా లోక్ సత్తా రాజ్ కుమార్, సమాజిక కార్యకర్త గుంటి విష్ణు, జై భీమ్ బహుజన కులాల అనగారిన కులాల పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ కొమ్ము రాములు మాదిగ, అంతర్జాతీయ మానవ హక్కుల రాష్ట్ర సెక్రటరీ జిటి శ్యామ్, చేయూత అనాధాశ్రమం వారు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అచ్చంపేట కేర్ హాస్పిటల్‌లో వైద్య విజయం: డాక్టర్ అఫ్రీన్ నేతృత్వంలో క్లిష్టమైన ఫోర్సెప్స్ ప్రసవం

(Normal Forecep Delivery)




**అచ్చంపేట :** అచ్చంపేట కేర్ హాస్పిటల్ సీఈఓ మరియు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ అఫ్రీన్ (ఙతీ. ాూఎతీవవఅ) మరో అరుదైన మైలురాయిని సాధించారు. ఫిబ్రవరి 22న అచ్చంపేట పాత బజార్‌కు చెందిన సోనీ (24) అనే యువతి తన తొలి ప్రసవం కోసం ఆసుపత్రిలో చేరగా, కేసు క్లిష్టతను గమనించిన డాక్టర్ అఫ్రీన్ సమయస్ఫూర్తితో వ్యవహరించారు.?సాధారణంగా సిజేరియన్ చేయాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ, ఆమె అనుభవజ్ఞురైన వైద్యురాలిగా 'ఫోర్సెప్స్' (Forceps) పద్ధతిని ఎంచుకుని విజయవంతంగా సాధారణ ప్రసవం జరిపారు. దీని ఫలితంగా 3.5 కిలోల బరువున్న ఆరోగ్యకరమైన మగ శిశువు జన్మించాడు. అనవసర శస్త్రచికిత్సలను నివారించి, తల్లీ-బిడ్డల ప్రాణాలను సురక్షితంగా కాపాడిన డాక్టర్ అఫ్రీన్‌పై అచ్చంపేట ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం అత్యున్నత స్థాయి ప్రసూతి సేవలను అందిస్తూ అచ్చంపేట కేర్ హాస్పిటల్ ఆదర్శంగా నిలుస్తోంది.ముఖ్య అంశాలు:వైద్యురాలు: డాక్టర్ అఫ్రీన్ (CEO & Senior Gynecologist).ఆసుపత్రి: అచ్చంపేట కేర్ హాస్పిటల్.?ప్రత్యేకత: 3.5 బరువున్న బాబుకు ఫోర్సెప్స్ ద్వారా సురక్షిత ప్రసవం.ప్రయోజనం: సిజేరియన్ అవసరం లేకుండా సాధారణ ప్రసవం పూర్తి చేయడం

# పరీక్ష హాల్లో పిల్లలు...... బయట ఆందోళనలో తల్లితండ్రులు






**అచ్చంపేట: భవిష్యత్ ప్రజాపాలన న్యూస్ జలగం సురేందర్.** లింగాల మండలంలో బాయ్స్ గురుకుల రెసిడెన్షియల్ ఎంట్రెన్స్ పరీక్షలో జరిగిన ఆలస్యం కారణంగా ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఉదయం 11 గంటలకు ప్రారంభం కావాల్సిన పరీక్ష పేపర్ మధ్యాహ్నం సుమారు 1:30 గంటలకు చేరుకోవడంతో, పిల్లల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉదయం టిఫిన్ చేసి వచ్చిన తమ పిల్లలు అప్పటివరకు పరీక్ష హాల్లోనే ఉండిపోయారని, బయటికి అనుమతించలేదని వారు ఆరోపిస్తున్నారు. ఇంతసేపు పిల్లలకు తినడానికి ఏమైనా ఇచ్చారా? వారు లోపల ఎలా ఉన్నారు? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల గేటు ముందుకు చేరుకుని తల్లిదండ్రులు నిరసన చేపట్టారు. అధికారుల నిర్లక్ష్యమే ఈ పరిస్థితికి కారణమని వారు ఆరోపిస్తున్నారు. ఘటనపై సంబంధిత అధికారులు స్పందించి, వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

# టిప్పర్ కారు ఢీ...ఒకరికి గాయాలు నాగర్ కర్నూల్ ఏరియా హాస్పిటల్ కి తరలింపు





**తెలకపల్లి భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్ :** టిప్పర్ కారు ఢీకొన్న సంఘటన మండలంలోని కమ్మారెడ్డిపల్లి దగ్గర చోటు చేసుకుంది. స్థానిక ఎస్సై బి నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన బాలకృష్ణ తన భార్య కుమారుడు, లింగాల మండల కేంద్రానికి చెందిన తన బావమరిది మణికంఠతో కలిసి ఆదివారం కారు నెంబర్ టీజీ 31- బి-0301 కార్ లో నాగర్ కర్నూల్ నుండి లింగాలకు వెళ్తుండగా మండల పరిధిలోని కమ్మరెడ్డిపల్లి గేటు దగ్గర వారు ప్రయాణిస్తున్న కారును లింగాల నుండి తెలకపల్లి వైపు అతివేగంగా వస్తున్న మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలానికి చెందిన టిప్పర్ కారును ఢీకొట్టడంతో కారులో ఉన్న డ్రైవర్ మణికంఠకు ఎడమ చేయికి తీవ్రగాయాలు కాగా వెంటనే 108 అత్యవసర వాహనంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న బాలకృష్ణ అతని భార్య కుమారునికి స్వల్ప గాయాలైనట్లు ఎస్ఐ తెలిపారు. బాలకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు టిప్పర్ డ్రైవర్ కొండాపూర్ గ్రామానికి చెందిన దొరమోని లింగం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి నరేష్ తెలిపారు

# రెండు నెలల చిన్నారి మృతి కేసుపై న్యాయం ఎక్కడ.....?

**పోలీసులను నిలదీసిన మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి**



**నాగర్ కర్నూలు జిల్లా భవిష్యత్ ప్రజాపాలన జర్నలిస్ట్ రఘు సాగర్:** ఈ నెల 18 న కుమ్మెర మల్లన్న స్వామి జాతరలో చాకలి చంద్రకళను,ఆమె కుటుంబాన్నికాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌తో పాటు అధికార వర్గాల నిర్వాహకులు దాడి చేయడం చాలా బాధాకరం ఆ దాడి ఫలితం రెండు నెలల పసిపాప మరణించడం చాలా ఘోరం ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో మాజీ శాసన సభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న ,పలు ప్రజా సంఘాల ప్రతినిధులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ,బాధితులకు వెంటనే న్యాయం చేయాలని పోలీస్ అధికారులను కోరారు, పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ఆందోళన చేశారు,ఈ సందర్భంగా మర్రి జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ..ఇంత ఘోరమైన ఘటన జరిగినా ఫిర్యాదు తీసుకోకపోవడం,కేసు నమోదు చేయకపోవడం చాలా దుర్మార్గం ఇది నిర్లక్ష్యం కాదు. ఇది పాలనా నేరం.అధికార పార్టీ నాయకుల మాటే చట్టమై,బలహీన వర్గాల ప్రజల ప్రాణాలు పోయినా కనీసం లెక్కచేయకపోవడంప్రజాపాలన ఇదేనా?ఇదేనా రాజ్యాంగం హామీ ఇచ్చిన సమాన న్యాయం?దాడి చేసిన 8 మంది పై మర్డర్ కేసు నమోదు చేసి రిమాండ్ చెయ్యాలని తక్షణమే చట్టం ముందు నిలబెట్టాలి. ప్రభుత్వ మౌనం,ప్రజా ఆగ్రహాన్ని తప్పనిసరిగా చవిచూస్తుంది.

ప్రజల సహనానికి హద్దు ఉంటుంది.ప్రభుత్వం గుర్తుంచుకోవాలి---

న్యాయం ఎవరి దయ కాదు.పోలీస్ వ్యవస్థ ఏకపక్షంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు,బాధిత కుటుంబం పిటిషన్ ఇస్తే దాన్ని ఎఫ్ ఐ ఆర్ చెయ్యకుండా కోర్టుకు పంపి దాడి చేసిన వారు వచ్చి బాధితులపై పిటిషన్ ఇస్తే బాధితులపై కేసులు నమోదు చెయ్యడం చాలా బాధాకరం,బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా 1 లక్ష రూపాయలు,గృహ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని మాజీ ఎమ్మెల్యే ప్రకటించారు,నాగర్ కర్నూల్ నుంచి సంఘటన జరిగిన కుమ్మెర గ్రామానికి పాదయాత్రగా బయలుదేరిన మర్రి జనార్దన్ రెడ్డి మరియు పలువురు బీఆర్ఎస్ నాయకులు. కుమ్మెర గ్రామంలో పసిపాప సమాధిని సందర్శించి నివాళులు అర్పించారు మౌనం పాటించారు,గ్రామంలో దాడి జరిగిన తీరును గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో బీ ఆర్ఎస్ పార్టీ తరుపున పోరాటం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో దీ=హా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు